అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 20-6-2023

సంపుటి : 9 | సంచిక : 170 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

మణిపూర్ హింసపై ప్రధాని మౌనం వీడాలి

- తక్షణమే శాంతి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి
- సీపీఐ(ఎం) నేతలతో మణిపూర్ ప్రతిపక్షాల బృందం భేటీ



వివరాలు 5లో..

నో డౌట్...

మళ్లీ మన ప్రభుత్వమే.. సాగునీరు ఇచ్చే బాధ్యత నాదే..



- కొన్ని దుష్టశక్తులతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల జాప్యం
- పిల్లలను పెంచినట్టు చెట్లను పెంచాలి
- మహేశ్వరానికి మెడికల్ కాలేజీ మంజూరు
- కందుకూరు వరకు మెట్రోరైలు : హరిత దినోత్సవం బహిరంగ సభలో సీఎం కేసీఆర్
- రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు ఫారెస్టులో మొక్కలు నాటిన సీఎం

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రైతులు అధైర్యపడొద్దు.. మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది.. అందేలో డౌటే లేదు.. ఈ ప్రాంతానికి సాగు నీరు తెచ్చే బాధ్యత నాదే.. కాళేశ్వరం ప్రాజెక్టుతో పూర్తి కావాల్సిన పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై కొన్ని దష్టశక్తులు సుప్రీం కోర్టుకు వెళ్లి అడ్డుపడ్డాయి. ఎంత మంది అడ్డువచ్చినా ఈ భూముల్లోకి నీళ్ల తెచ్చుడు ...2లో

26 నుంచి రైతుబంధు

- పోడు రైతులకూ అందేలా చర్యలు తీసుకోండి : అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశం

వివరాలు 5లో..



కేంద్రం ఒక్కరికీ ఇల్లివ్వలే...

- రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి స్థలం ఇవ్వాలి
- పోలీసులతో దాడి చేయడాన్ని మానండి : కొత్తగూడెం సభలో వీరయ్య, సుదర్శన్, లక్ష్మి


నవతెలంగాణ - కొత్తగూడెం

"భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇంటి స్థలం పట్టాలు, ఇండ్లు మంజూరు చేయాలి.. పేదలపై పెట్టిన కేసులు ఎత్తేయాలి" అని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్ల సాధనకై ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో ప్రారంభించిన బస్‌యాత్ర సోమవారం కొత్తగూడెం చేరుకుంది. కొత్తగూడెం రైల్వేస్టేషన్ వద్ద ఎజె.రమేష్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఒక్క పేదవాడికి కూడా ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం పేదలను మాత్రం మోసం చేస్తున్నదన్నారు. రాష్ట్ర ...5లో

గోరంత ఇస్తూ... కొండంత దోచేస్తూ..

అన్నదాతలపై మోడీ ప్రభుత్వ కపట ప్రేమ

- ఎంఎస్‌పీలపై ఇచ్చిన హామీ ఏమైంది?
- స్వామినాథన్ నివేదిక బుట్టదాఖలు
- పరోక్షంగా బడా వ్యాపారులకే ప్రయోజనం



అన్నదాతలకు తామేదో గొప్ప మేలు చేస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతున్న మోడీ ప్రభుత్వం ఇటీవల వారి కోసం రెండు ప్రకటనలు చేసింది. ఒకటి ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పీ) ప్రకటన. రెండోది పీఎం కిసాన్ పథకం కింద 11 కోట్ల మంది రైతులకు రూ.2.42 లక్షల కోట్లు ఖాతాలలో జమ చేశామన్న ప్రకటన. మామూలుగా చూస్తే ఈ రెండు ప్రకటనలు రైతన్నల ఆదాయాన్ని పెంచేందుకు ఉద్దేశించినవిగా కన్పిస్తాయి. లోతుగా పరిశీలిస్తే మాత్రం ఇవి రైతులకు ఒక చేత్తో ఎంతో కొంత విదిలిస్తూ మరో చేత్తో పెద్ద మొత్తంలో లాగేసుకుంటున్నారన్న వాస్తవాన్ని, వారిపై చూపుతున్న కపట ప్రేమను బయటపెడతాయి.

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం నిర్ధారించిన కనీస మద్దతు ధరలు(ఎంఎస్పీ) 2014లో హామీ ఇచ్చిన దాని కంటే చాలా తక్కువగా ఉన్నాయి. ఎంఎస్‌పీలను తక్కువగా ఇవ్వడమంటే రైతులకు కోట్లాది రూపాయల ఆర్థిక ప్రయోజనాన్ని నిరాకరించడం అన్న మాట. అదే సమయంలో పీఎం కిసాన్ పథకం పేరిట ప్రభుత్వం రైతులకు కేవలం ఆరు వేల రూపాయలు మాత్రమే విదిలిస్తోంది. సంవత్సరాల తరబడి రైతులు చవిచూస్తున్న పంట నష్టాన్ని ఈ చిన్న మొత్తం ఏ మాత్రం పూడ్చలేకపోతోంది. 2015-16 నుండి 2022-23 మధ్యకాలంలో రైతులు ధాన్యానికి సరైన కనీస మద్దతు ధర లభించక మొత్తంగా రూ.2,95,887 కోట్లు నష్టపోయారు. సుమారు మూడు లక్షల కోట్లు కోల్పోయారన్న మాట. ఇవి కేవలం రెండు పంటలకు సంబంధించిన వివరాలు మాత్రమే. మరో 12 ...5లో

వ్యాపారుల దోపిడీ



డబ్బులు వెంటనే కావాల్సిన రైతులు విధిలేని పరిస్థితులలో బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులకు ఉత్పత్తులను అమ్ముకుంటున్నారు. దీంతో వారికి అధిక ధరల కోసం బేరమాడే శక్తి ఉండడం లేదు. వీరి అవసరాన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు తక్కువ ధరకే కొనుగోళ్లు చేస్తూ అన్నదాతలను దోచుకుంటున్నారు. ప్రభుత్వం ఎంఎస్‌పీని పెంచితే ఆ మేరకు రైతులకు బహిరంగ మార్కెట్‌లో సైతం ఎంతో కొంత ఎక్కువ ధర లభించే అవకాశం ఉంటుంది. పైగా బహిరంగ ...5లో

ఐలూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సత్యనారాయణ, పార్థసారథి 2లో..

అత్తింటి వేధింపులే కారణమంటూ...
- హైదరాబాద్‌లో ఇద్దరు పిల్లలతో కలిసి భవనం పైనుంచి దూకి తల్లి ఆత్మహత్య

వివరాలు 2లో..

ఎమ్మెల్యేకాదు... కామపిశాచి...
- బెల్లంపల్లి ఎమ్మెల్యే లైంగికంగా వేధించారు.. ఢిల్లీ తెలంగాణ భవన్‌లో బాధితురాలి దీక్ష

వివరాలు 5లో..

ముస్లింల చరిత్రను చెరిపేయడమే
- పాఠ్య పుస్తకాలలో మార్పులపై మాజీ ప్రొఫెసర్,హిస్టోరియన్ తనికా సర్కార్

వివరాలు 5లో..

నో డౌట్ ...

(మొదటిపేజీ తరువాయి)

భాయం.. తప్పకుండా ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు నీరు అందించి తీరుతా..' అని సీఎం కేసీఆర్ అన్నారు. ఒకనాడు ఎండిన చెట్లు.. బీడుబారిన భూములతో దర్శనమిచ్చిన తెలంగాణను హరిత రాష్ట్రంగా మార్చుకోవడంలో విజయం సాధించామని చెప్పారు. తుమ్మలూరు ఫారెస్టులో పచ్చదనాన్ని చూసిన తరువాత హరితహార కార్యక్రమం చేపట్టినందుకు సంతృప్తి కలిగిందని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరులో సోమవారం హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలూరు ఫారెస్టులో మంత్రులు, సీఎస్, అధికారులతో కలిసి సీఎం కేసీఆర్ మొక్కలు నాటారు. అనంతరం బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు.. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తరుణంలో తెలంగాణలో ఎక్కడా చూసినా ఎండిన చెట్లు.. భూగర్భ జలాలు అడుగంటి ఎడారిగా దర్శనం ఇచ్చిందన్నారు. వందల ఫీట్ల లోతులోకి బోర్లు వేసినా చుక్కనీరు వచ్చేది కాదని, అప్పుడు స్వయంగా తాను 'వానలు వాపసు రావాలి.. కోతులు అడవులకు పోవాలి' అని పాట కూడా రాశానని సీఎం గుర్తు చేశారు.

పట్టుపట్టి.. జట్టుకట్టు దేశానికి రోల్ మోడల్ చేయడంలో అందరి కృషి ఫలించిందన్నారు. భవిష్యత్‌లో విరివిగా అడవులు పెంచేందుకు, పండ్ల చెట్లను ఉచితంగా పంచేందుకు బడ్జెట్‌లో రూ. వంద కోట్లు కేటాయిస్తామని తెలిపారు. ఇంట్లో పిల్లలను పెంచిన మాదిరిగా చెట్లను కూడా పెంచాలని సూచించారు. గ్రామాల్లో హరితహారం మొక్కల బాధ్యత సర్పంచ్‌లకు అప్పగించినప్పుడు కొంత వ్యతిరేకత చూపినప్పటికీ.. చెట్లను కాపాడటంలో విజయం సాధించారని, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. చైనాలో కొంత భూభాగం ఎడారిగా మారుతున్న సమయంలో 500 కోట్ల మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచారన్నారు. తెలంగాణలో కూడా ఇప్పటి వరకు రూ.276 కోట్ల మొక్కలు నాటి 7.7 శాతం అడవులు పెంచామన్నారు. రాష్ట్రం ఏర్పాటు తరువాత దేశంలో ధాన్యం ఉత్పత్తిలో 15, 16 స్థానంలో ఉన్న తెలంగాణ ప్రస్తుతం మొదటి స్థానంలో నిలువడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యుత్ సరఫరా, సంక్షేమం, విద్య, వైద్యం ఏ రంగంలో చూసినా మొదటి స్థానంలో ఉందన్నారు.

సాగునీరు ఇచ్చి తీరుతా..

కాళేశ్వరం ప్రాజెక్టుతో పూర్తి కావాల్సిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. సుప్రీం కోర్టుకు వెళ్లి ప్రాజెక్టు పనులు నిలిపివేశారన్నారు. కృష్ణా నీళ్లలో వివాదాలు ఉన్నప్పటికీ.. గోదావరిలో ఏ లొల్లీ లేదన్నారు. గోదావరి నీళ్లు హిమాయత్‌సాగర్, గండిపేటకు వస్తున్నాయని, అక్కడి నుంచి లిఫ్టుతోనైనా ఈ ప్రాంతానికి అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు.

కందుకూరు వరకు మెట్రోరైలు

పారిశ్రామికవాడగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం, కందుకూరు ప్రాంతాలకు మెట్రో రైలు సేవలను విస్తరించేందుకు ప్రయత్నం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఆయా రాష్ట్రాల్లో ప్రతి ఎయిర్‌పోర్టుకూ మెట్రో రైలు కనెక్టివిటీ ఉటుంది కానీ గత ప్రభుత్వాలు అనాలోచిత నిర్ణయాలతో మన ఎయిర్‌పోర్టుకు మెట్రో లైన్ వేయలేదని అన్నారు. ఇటీవల ప్రభుత్వం దుర్గం చెరువు నుంచి శంషాబాద్‌కు మెట్రో రైలును విస్తరించిందని తెలిపారు. శంషాబాద్ నుంచి మెట్రో రైలును మహేశ్వరానికి తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి అభ్యర్థన మేరకు మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ కూడా మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి రూ.160 కోట్లు ప్రకటించారు. మహేశ్వరం మండల తుమ్మలూరు గ్రామ పంచాయతీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేశారు. దీనికి దశాబ్ది కమ్యూనిటీ హాల్‌గా నామకరణం చేయాలని సీఎం సూచించారు.

అటవీశాఖ అధికారి శ్రీనివాస్‌రావు భార్యకు డిప్యూటీ తహసీల్దార్‌గా పోస్టింగ్

విధి నిర్వహణలో ప్రాణం కోల్పోయిన అటవీశాఖ అధికారి శ్రీనివాస్‌రావు భార్య భాగ్యలక్ష్మికి ఉద్యోగ నియమాక పత్రాన్ని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతోపాటు 500 గజాలు ఇంటి స్థలం కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఈ సమావేశంలో మంత్రులు అల్లోల ఇంద్రాకరణ్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, అటవీ కార్పొరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, అంజయ్యయాదవ్, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎగ్గే మల్లేష్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులే కారణమంటూ...

- హైదరాబాద్‌లో పిల్లలతో కలిసి భవనం పైనుంచి దూకి తల్లి ఆత్మహత్య
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



నవతెలంగాణ- అడిక్‌మెట్ / బేగంపేట

భర్త, అత్తింటి వేధింపులు తాళలేక ఓ మహిళ తన ఇద్దరు కవల పిల్లలతో కలిసి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బన్సిలాల్ పేటలో సోమవారం జరిగింది. సీఐ మోహన్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం..

బన్సీలాల్‌పేట జీవైఆర్ బస్తీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో 8వ అంతస్తులో నివసించే దుర్గమ్మ కూతురు సౌందర్య(26)కు బోడుప్పల్‌కు చెందిన గణేష్‌తో మూడున్నరేండ్ల కిందట వివాహం జరిగింది. దంపతులకు బాబు, పాప కవల పిల్లలు(ఏడాదిన్నర) సంతానం. ఇదిలా ఉండగా సౌందర్యను భర్త గణేష్, అత్త కొన్ని రోజులుగా అదనపు కట్నం కోసం వేధిస్తున్నారు. వారి తాళలేక సౌందర్య పిల్లలను తీసుకుని తల్లిగారింటికి వచ్చింది. ఈ క్రమంలో సోమవారం సౌందర్య ఇద్దరు పిల్లలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల భవనం 8వ అంతస్తు పై నుంచి కిందకు వేసి.. అనంతరం తానూ దూకి ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్య విషయం తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. గాంధీనగర్ సీఐ మోహన్ రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి తల్లి దండ్రులు దుర్గ, వేమనను మంత్రి పరామర్శించారు. భర్త వేధింపులు భరించలేకనే తన బిడ్డ ఆత్మహత్య చేసుకుందని వారు మంత్రి ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. సౌందర్య భర్త గణేష్‌కు కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

రాకేశ్ మాస్టర్ మృతికి సీఐటీయూ సంతాపం

- అంత్యక్రియల్లో పాల్గొన్న చుక్కరాములు, పాలడుగు, కె. ఈశ్వర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాకేశ్ మాస్టర్ అంత్యక్రియల్లో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శులు పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు పాల్గొన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాకేశ్ మాస్టర్ ఇంటి వద్ద నుంచి బోరబండ సైడ్ త్రీ శ్మశాన వాటిక వరకు అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..'ఆయన కేవలం నృత్య కళాకారుడే కాదు. సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి. రాకేశ్ మాస్టర్ అకాల మరణం సినీ పరిశ్రమకు, ప్రజానీకానికి తీరని నష్టం. సినీ రంగంలో అనేక సినిమాలకు కొరియోగ్రాఫర్ చేసి అనేకమంది డ్యాన్స్ మాస్టర్లను తయారు చేశారు. వినూత్న రీతిలో డ్యాన్స్ చేయడంలో ఆయన దిట్ట. అలాంటి వ్యక్తి కోల్పోవడం చాలా బాధాకరం. ఆయన మృతి సామాజిక ఉద్యమాలకు తీరని లోటు' అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జూబ్లీహిల్స్ నాయకులు రాపర్తి అశోక్, ఐద్వా నాయకురాలు శశికళ కూడా పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కార్యకర్తలు సామాజిక సేవా కార్యక్రమాలు, పాలాభిషేకాలు, పాలు, పండ్లు పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, పెన్నుల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టారు. కేకులు కోసి సంబురాలు జరుపుకున్నారు. హైదరాబాద్ గాంధీభవన్, ఇందిరాభవన్‌లో ఎన్‌ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. సీనియర్ నాయకులు వీహెచ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఐలూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సత్యనారాయణ, పార్థసారథి



పార్థ సారథి   సత్యనారాయణ

నవతెలంగాణ - భువనగిరి

ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలో 47 మందితో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నట్టు ఆల్ ఇండియా కార్యదర్శి సురేంద్రనాథ్ ప్రకటించారు. భువనగిరిలో ఈ నెల 17, 18న రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవాధ్యక్షు లుగా విద్యాసాగర్, అధ్యక్షులుగా కొల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కె.పార్థసారథి, కోశాధికారిగా ఈ.వేణు గోపాల్ రావు ఎన్నికయ్యారు. ఉపాధ్య క్షులుగా చంద్రశేఖర్ ఆజాద్ (రంగా రెడ్డి), వనగంటి నాగేశ్వరరావు (వన పర్తి), సిహెచ్.శైల (పెద్దపల్లి), శ్రీని వాసరావు (ఖమ్మం), సహాయ కార్య దర్శిగా పి.రామ చంద్రా రెడ్డి(హైదరా బాద్), ఎం.శ్రీనివాసరావు (ఖమ్మం), పి.కిషన్ (భద్రాద్రి కొత్తగూడెం), ఎండి.ఇస్మైల్ అహ్మద్ (భువనగిరి), మోత్కూరు వనజను ఎన్నుకున్నారు. భువనగిరి నుంచి ప్రత్యేక ఆహ్వానితు లుగా నాగారం అంజయ్యను ఎన్నుకు న్నారు.

ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఇక్కడా చట్టాలను సాధించు కునే దిశగా తమ కార్యాచరణ ఉండా లని, ఆ విధంగా కొత్త కమిటీ పని చేయాలని సూచించారు. మహాసభలో చేసిన తీర్మానాల అమలు కోసం కమిటీ కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లాలన్నారు.

తీర్మానాలు

- రాష్ట్రంలో అడ్వకేట్ రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి
- జూనియర్ న్యాయవాదులకు 10,000 స్టైఫండ్ ఇవ్వాలి
- డెత్ బెనిఫిట్ నాలుగు లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలి
- 41 ఏసీఆర్‌పీసీ దుర్వినియోగాన్ని అరికట్టాలి
- నూతనంగా ఏర్పడిన జిల్లా కోర్టుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- లా అకాడమీ ఏర్పాటు చేయాలి.

ఎంపీ సంచలన వ్యాఖ్యలు

- నిధులను కొడుకు పెండ్లికి, ఇల్లుకు వాడుకున్న..
- వైరల్ అవుతున్న వీడియో

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఎంపీల కోసం ప్రత్యేకంగా కేటాయించే ఎంపీ ల్యాడ్స్ నిధులను సొంత ఖర్చుల కోసం వాడుకున్నట్టు స్వయంగా ఎంపీనే వ్యాఖ్యానించారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో జరిగిన బీజేపీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేయగా.. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్ అవుతోంది. ఈ సంవత్సరం విడుదలైన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి తన సొంత ఇంటి నిర్మాణం చేయడమే కాకుండా.. కుమారుని వివాహానికి సైతం వాడుకున్నట్టు ఎంపీ సోయం బహిరంగంగా ప్రకటించారు. అయితే, గతంలో ఎంపీలుగా పనిచేసిన నాయకులు దోచుకున్నట్టుగా నిధులను దుర్వినియోగం చేయలేదని, తన సొంత ఖర్చులకు కొద్ది మొత్తం మాత్రమే ఖర్చు చేశానని స్పష్టం చేశారు. ఆ నిధులను సైతం తిరిగి చెల్లిస్తానన్నారు. ఒక ఎంపీ స్థాయిలో ఉన్న వ్యక్తికి ఇల్లు ఉండాలనే ఉద్దేశంతోనే తాను నిధుల్లో నుంచి ఖర్చు చేసినట్టు ఆయన చెప్పినట్టు వీడియో వైరల్ అవుతోంది.

హరితహారంలో 70 శాతం దోపిడీ

- మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హరితహారం కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 70 శాతం దోపిడీకి పాల్పడుతున్నదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లా డారు. సచివాలయం, అమరవీరుల స్మారక చిహ్నం నిర్మాణంతో పాటు అన్నింటిలోనూ అధికార పార్టీ నేతలు దోపిడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి మొక్కకు లెక్క తీస్తామని హెచ్చరించారు.

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్, 2016లోని సెక్షన్ 102లోని సబ్-సెక్షన్ (1) ప్రకారం)

శ్రీ వాసురెడ్డి రమేష్ యొక్క క్రెడిటార్ల శ్రద్ధ వహించడం కోసం

సంబంధిత వివరాలు

1	వ్యక్తి/ వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ వాసురెడ్డి రమేష్
2	తండ్రి పేరు	శ్రీ తెలియదు
3	వ్యక్తి/ వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	ఫ్లాట్ నెం.507, గ్రీష్ మెడోస్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500074.
4	ఐబీసిలోని సెక్షన్ 95 ప్రకారం ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ అప్లికేషన్ దాఖలు చేసిన తేది	21/11/2022
5	వ్యక్తిగత హామీదారుకు ఎదురుగా ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ యొక్క ఆర్డర్ ప్రారంభానికి సంబంధించిన వివరాలు	CP(IB) No. 371/95/HDB/2022 తేది:14-06-2023 (ఆర్‌పీకి కాపీ అందుబాటులోకి వచ్చిన తేది:16-06-2023)
6	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు చిరునామా	శ్రీ మురళీ మోహన్ చెవుటూరి IBBI/IPA-003/00307/2020-2021/13464
7	బోర్డు ద్వారా రిజిస్టర్ అయిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.201, డ్రీమ్ హోమ్ వశిష్ఠ, ప్లాట్ నెం.9, బరఫ్‌బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్డు, హైదరాబాద్-500029. mohan.chevuturi@gmail.com
8	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌ను సంప్రదించేందుకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.201, డ్రీమ్ హోమ్ వశిష్ఠ, ప్లాట్ నెం.9, బరఫ్‌బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్డు, హైదరాబాద్-500029. mohan.chevuturi@gmail.com
9	క్లెయిమ్‌ల సమర్పణ కోసం చివరి తేది	11/07/2023
10	ఎ) సంబంధిత క్లెయిమ్ యొక్క ఫామ్స్ అందుబాటులో ఉండే వెబ్‌లింక్ బి) అధీకృత ప్రతినిధి యొక్క వివరాలు అందుబాటులో ఉండే వెబ్‌లింక్:	a) Web Link: https://www.ibbi.gov.in/home/downloads బి) వర్తించదు

ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) హైదరాబాద్ బెంచ్-1 వారి ఆదేశాల మేరకు శ్రీ వాసురెడ్డి రమేష్ యొక్క వ్యక్తిగత ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ 14-06-2023 నుంచి ప్రారంభమైంది. శ్రీ వాసురెడ్డి రమేష్ యొక్క క్రెడిటార్లందరికీ తెలియజేయునది ఏమనగా వారంతా వారి యొక్క క్లెయిమ్స్‌ను రుజువులతో పాటుగా తేది:11-07-2023 లేదా అంతకంటే ముందుగా రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు పైన పేర్కొన్న పట్టికలోని క్రమ సంఖ్య 8 వద్ద పొందుపర్చబడిన చిరునామా వద్ద సమర్పించాల్సి ఉంటుంది. క్రెడిటార్లంతా వారి యొక్క క్లెయిమ్స్‌ను రుజువుతో పాటుగా వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా సమర్పించవచ్చును.

సం/- శ్రీ మురళి మోహన్ చెవుటూరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-003/00307/2020-2021/13464

తేది:20-06-2023
ప్రదేశం: హైదరాబాద్

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్, 2016లోని సెక్షన్ 102లోని సబ్-సెక్షన్ (1) ప్రకారం)

శ్రీ పి.శ్రీనివాస్ యొక్క క్రెడిటార్ల శ్రద్ధ వహించడం కోసం

సంబంధిత వివరాలు

1	వ్యక్తి/ వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ పి.శ్రీనివాస్
2	తండ్రి పేరు	శ్రీ తెలియదు
3	వ్యక్తి/ వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	ఫ్లాట్ నెం.4,లాహోర్ గ్రామం, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045.
4	ఐబిసిలోని సెక్షన్ 95 ప్రకారం ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ అప్లికేషన్ దాఖలు చేసిన తేది	21/11/2022
5	వ్యక్తిగత హామీదారుకు ఎదురుగా ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ యొక్క ఆర్డర్ ప్రారంభానికి సంబంధించిన వివరాలు	CP(IB) No. 369/95/HDB/2022 తేది:14-06-2023 (ఆర్‌పీకి కాపీ అందుబాటులోకి వచ్చిన తేది:16-06-2023)
6	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు చిరునామా	శ్రీ మురళీ మోహన్ చెవుటూరి IBBI/IPA-003/00307/2020-2021/13464
7	బోర్డు ద్వారా రిజిస్టర్ అయిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.201, డ్రీమ్ హోమ్ వశిష్ఠ, ప్లాట్ నెం.9, బరఫ్‌బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్డు, హైదరాబాద్-500029. mohan.chevuturi@gmail.com
8	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌ను సంప్రదించేందుకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.201, డ్రీమ్ హోమ్ వశిష్ఠ, ప్లాట్ నెం.9, బరఫ్‌బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్డు, హైదరాబాద్-500029. mohan.chevuturi@gmail.com
9	క్లెయిమ్‌ల సమర్పణ కోసం చివరి తేది	11/07/2023
10	ఎ) సంబంధిత క్లెయిమ్ యొక్క ఫామ్స్ అందుబాటులో ఉండే వెబ్‌లింక్ బి) అధీకృత ప్రతినిధి యొక్క వివరాలు అందుబాటులో ఉండే వెబ్‌లింక్:	a) Web Link: https://www.ibbi.gov.in/home/downloads బి) వర్తించదు

ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) హైదరాబాద్ బెంచ్-1 వారి ఆదేశాల మేరకు శ్రీ పి.శ్రీనివాస్ యొక్క వ్యక్తిగత ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ 14-06-2023 నుంచి ప్రారంభమైంది. శ్రీ పి.శ్రీనివాస్ యొక్క క్రెడిటార్లందరికీ తెలియజేయునది ఏమనగా వారంతా వారి యొక్క క్లెయిమ్స్‌ను రుజువులతో పాటుగా తేది:11-07-2023 లేదా అంతకంటే ముందుగా రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు పైన పేర్కొన్న పట్టికలోని క్రమ సంఖ్య 8 వద్ద పొందుపర్చబడిన చిరునామా వద్ద సమర్పించాల్సి ఉంటుంది. క్రెడిటార్లంతా వారి యొక్క క్లెయిమ్స్‌ను రుజువుతో పాటుగా వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా సమర్పించవచ్చును.

సం/- శ్రీ మురళి మోహన్ చెవుటూరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-003/00307/2020-2021/13464

తేది:20-06-2023
ప్రదేశం: హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ.. పెన్షనర్లకు డీఆర్ విడుదల

- జీవో జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్‌ను విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని బేసిక్ పే/ పెన్షన్‌పై 2.73 శాతం విడుదల చేయనున్నారు. పెరిగిన డీఏ, డీఆర్ 2023 జూన్ నుంచి అమల్లోకి వస్తుంది. జులై 2023 వేతనంతో కలిపి దీన్ని చెల్లిస్తారు. ఈ నిర్ణయంతో రూ.1,380 కోట్ల డీఏ బకాయిల చెల్లింపుతోపాటు ప్రభుత్వ ఖజానాపై నెలకు రూ.81.18 కోట్లు, ఏడాదికి రూ.974.16 కోట్ల అదనపు భారం పడనుంది. ఉద్యోగులు, పెన్షనర్లు కలిపి మొత్తం 7.28 లక్షల మంది ప్రయోజనం పొందనున్నారు.

ఫామ్ నెం. సిఏఏ 2

(కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 230(3) అండ్ కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్స్) రూల్స్,2016లోని రూల్ 6 అండ్ 7కు అనుగుణంగా)
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఎదుట
కంపెనీ అప్లికేషన్ సిఏ(సిఏఏ) 41/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013 విషయంలో
మరియు
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 వరకు మరియు దీనితో పాటుగా వర్తింపదగిన నిబంధనలు మరియు రూపొందించబడిన ఇతర నిబంధనల విషయంలో
మరియు
కాంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ విషయంలో
వీటి మధ్య

ట్రాన్స్‌సెల్ బయోలైఫ్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500 084, పాన్: ఏఏజెసిటి3717జె
అప్లికెంట్ నెం.1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1
మరియు
ట్రాన్స్‌సెల్ ఆంకొలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500 084, పాన్: ఏఏజెసిటి37048
అప్లికెంట్ నెం.2/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2
మరియు
ట్రాన్స్‌సెల్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం, 1956లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500 084, పాన్: ఏఏడిసిటి3118ఎల్
అప్లికెంట్ నెం.3/ అమాల్గమేటెడ్ కంపెనీ
మరియు
ట్రాన్-సెల్ బయోసైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500 084, పాన్: ఏఏజెసిటి3784జి
అప్లికెంట్ నెం.4/ ట్రాన్స్‌ఫరీ కంపెనీ
(ఇప్పటి నుంచి అప్లికెంట్ నెం.1, అప్లికెంట్ నెం.2, అప్లికెంట్ నెం.3 మరియు అప్లికెంట్ నెం.4 వీటన్నింటిని కలుపుకొని 'అప్లికెంట్ కంపెనీలుగా' రిఫర్ చేసుకోవాలి)

ట్రాన్స్‌సెల్ ఆంకొలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ (అప్లికెంట్ నెం.2/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2) యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశానికి సంబంధించి ప్రకటన రూపంలో నోటీసు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) హైదరాబాద్ బెంచ్ వారు 6, జూన్, 2023 తేదీన జారీ చేసిన ఆదేశాల ప్రకారం ట్రాన్స్‌సెల్ ఆంకొలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ (అప్లికెంట్ నెం.2/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2) యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశం దిగువ పేర్కొన్న సంస్థల యొక్క కాంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ కోసం సమావేశంలో పరిగణనలోకి తీసుకోవడం, ఒకవేళ ఫిట్‌గా ఉన్నట్లయితే ఎలాంటి మాడిఫికేషన్స్ లేకుండా ఆమోదించడం లేదా సవరణలు చేపట్టడం నిర్వహించాల్సి ఉంటుంది. ఈక్రమంలో కాంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ ట్రాన్స్‌సెల్ బయోలైఫ్ ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీ1"), ట్రాన్స్‌సెల్ ఆంకొలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీ2"), ట్రాన్-సెల్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ ("అమాల్గమేటెడ్ కంపెనీ") మరియు ట్రాన్స్‌సెల్ బయోసైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ") మరియు వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్ల మధ్య నిర్వహించాలి (" ద స్కీమ్").

పైన పేర్కొన్న ఆదేశాలకు సమ్మతిగా మరియు నిర్దేశాల మేరకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా అప్లికెంట్ నెం.2/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2 యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశం బుధవారం, 19,జులై,2023, ఉ.గం.11-00 (ఐఎస్‌టి) సమయంలో ఫ్లాట్ నెం.బి1,బి2, ప్లాట్ నెం.03&34, ప్రశాంత ఎన్‌క్లేవ్, వాసవి లేఅవుట్, ప్రగతి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500090, తెలంగాణ, ఇండియా వద్ద స్కీమ్ యొక్క ఆమోదం పొందేందుకు నిర్వహించబడును. పైన పేర్కొన్న ప్రదేశం మరియు సమయం వద్ద ఈక్విటీ వాటాదారులు సమావేశానికి హాజరు కావాలని కోరడమైనది.

సదరు యాక్ట్‌లోని సెక్షన్ 230(3)తోపాటుగా చదవదగిన కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ మరియు అమాల్గమేషన్స్) రూల్స్,2016 మరియు నోటీసుతో పాటుగా డాక్యుమెంట్స్‌ను ఇ-మెయిల్ ద్వారా అప్లికెంట్ నెం.2/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులకు ఇ-మెయిల్ ద్వారా పంపించడం జరిగింది. ఈనోటీసులో సమావేశం యొక్క వివరాలు, పైన పేర్కొన్న విధంగా సమావేశం తేదీ మరియు సమయం, దీనితో పాటుగా వివరణాత్మక స్టేట్‌మెంట్ ("నోటీసు")తో పాటుగా స్కీమ్ యొక్క కాపీ, దీనిలో అన్ని రకాల మెటీరియల్ ఫ్యాక్ట్స్‌తో కూడి ఉన్నవి పంపడం జరిగింది. పైన పేర్కొన్న డాక్యుమెంట్లను అప్లికెంట్ కంపెనీ నెం.2/ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2 యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం నుంచి సోమవారం నుంచి శుక్రవారం వరకు సమావేశం తేదీతో పాటుగా కలుపుకొని పనివేళల్లో అనగా (ఉ.గం.9-30 నుంచి సా.గం.6-00 వరకు) ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా పొందవచ్చును. ఎవరైనా ఈక్విటీ వాటాదారులు భౌతికంగా కాపీని పొందాలని కోరుకున్నట్లయితే వారి యొక్క అభ్యర్థనను స్వీకరించిన తర్వాత నోటీసు & ఇతర డాక్యుమెంట్లను పంపించబడును.

సమావేశానికి హాజరై ఓటు సమోదు చేయాలని భావించే వ్యక్తులంతా, స్వయంగా ఓటు సమోదు చేయవచ్చును లేదా అధీకృత ప్రతినిధి ద్వారా లేదా ప్రాక్సీ ద్వారా వారి యొక్క ఓటును నిర్దేశిత ప్రాక్సీల ద్వారా సంతకం చేయబడిన అనంతరం అర్హులైన ఓటు సమోదు చేసే వారి ద్వారా సమావేశానికి హాజరై ఓటును సమోదు చేయవచ్చును. అధీకృత ప్రతినిధి ద్వారా రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద అప్లికెంట్ నెం.2/ట్రాన్స్‌ఫరర్ కంపెనీ2 వారు డిపాజిట్ చేయవచ్చును, ఈప్రక్రియను ఓటింగ్ సమోదు కంటే 48 గంటల ముందుగా పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్లికెంట్ నెం.2/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ2 యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద నుంచి ప్రాక్సీ ఫామ్స్‌ను పొందవచ్చును.

అప్లికెంట్ నెం.2/ట్రాన్స్‌ఫరర్ కంపెనీ2 యొక్క సమావేశానికి సంబంధించి సమావేశం యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క ఓటింగ్ ప్రక్రియ సమావేశం వద్ద బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించబడును. ఈమేరకు ఏర్పాట్లు అప్లికెంట్ నెం.2/ట్రాన్స్‌ఫరర్ కంపెనీ వద్ద నిర్వహించబడును.

అప్లికెంట్ నెం.2/ట్రాన్స్‌ఫరర్ కంపెనీ2 యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశం నిర్వహణ నిమిత్తం గౌరవ ఎన్‌సిఎల్‌టి ఆదేశాల మేరకు శ్రీ ఎస్.కుమారస్వామి గారిని, అడ్వొకేట్ మరియు శ్రీ ఇ.సతీష్ కుమార్, అడ్వొకేట్ గారిని, చైర్‌పర్సన్ మరియు స్క్రూటినైజర్ గారిని నియమించడం జరిగింది.

ఒకవేళ పైన పేర్కొన్న కాంపొజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్‌కు సంబంధించి సమావేశంలో ఆమోదం లభించినట్లయితే, దీని తదనంతరం గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి నుంచి మరియు ఇతర అనుమతులతో పాటు ఆమోదాలు, రెగ్యులేటరీ యొక్క మంజూరులు, అనుమతులు లేదా ఒకవేళ అవసరమైనట్లయితే అధికారుల నుంచి అనుమతులు కూడా లభిస్తాయని తెలియజేయనైనది.

సం/-
శ్రీ ఎస్.కుమార స్వామి
అడ్వొకేట్
ట్రాన్స్‌ఫరర్ కంపెనీ2 యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశం నిమిత్తం నియమితులైన చైర్‌పర్సన్

తేది: 19 జూన్, 2023

డికాన్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్

కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: U45209TG2018PTC155677
రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.7, సర్వే నెం.196, బిందు సదన్, 401, సాయి చంద్ర రెసిడెన్సీ, మణికొండ, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089, ఇండియా.
ఇమెయిల్: dikoninfra@gmail.com
నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి సమక్షంలో
(కంపెనీ దరఖాస్తు నెం.సిఏ(సిఏఏ) నెం.42/230/హెచ్‌డిబి/2023

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230-232 క్రింద మరియు దానిలో పేర్కొన్న రూల్స్‌తో చదవగల నేషనల్ ఎనర్జీ ట్రేడింగ్ మరియు సర్వీసెస్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలతో డికాన్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు 4 ఇతరులు ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీస్") యొక్క స్కీమ్ ఆఫ్ అమల్గమేషన్ విషయంలో

డికాన్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం, 2013 యొక్క నియమాల క్రింద 13.08.2018న ఇన్‌కార్పొరేట్ అయిన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: U45209TG2018 PTC155677 కలిగి దీని రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.7, సర్వే నెం.196, బిందు సదన్, 401, సాయి చంద్ర రెసిడెన్సీ, మణికొండ, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089, ఇండియా వద్ద కలదు. దరఖాస్తుదారు కంపెనీ 2/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ/ డికాన్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వాటాదారులు మరియు రుణదాతల సమావేశపు నోటీసు యొక్క కంపెనీ ప్రకటన

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా తేది.08 జూన్, 2023నాటి, గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ("ట్రిబ్యునల్" లేదా "ఎన్‌సిఎల్‌టి") వారు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుండి 232లోని నియమాలు మరియు అందులో పేర్కొన్న వర్తించు రూల్స్ మరియు ఇతర వర్తించు నియమాల క్రింద నేషనల్ ఎనర్జీ ట్రేడింగ్ మరియు సర్వీసెస్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలతో డికాన్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు 4 ఇతరులు ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీస్") యొక్క స్కీమ్ అమల్గమేషన్ ("స్కీమ్")కు సంబంధించి ఆలోచన సరిపోతే మరియు పరిగణించుట నిమిత్తం కంపెనీ యొక్క వాటాదారులు మరియు రుణదాతల వేరువేరుగా సమావేశం నిర్వహించుటకు ఆదేశిస్తున్నారు.

పై పేర్కొన్న ఉత్తర్వును అనుసరించి మరియు అందులో ఆదేశిస్తున్నట్లుగా సమయానుసారంగా సవరించిన కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని వర్తించు నియమాలు మరియు అందులో జారీచేసిన సర్క్యులర్స్‌ను అనుసరించి, తదుపరిగా నోటీసు ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారుల సమావేశం సమ్మిట్ డోర్ నెం.1-98/6/జె/25/1/ఎస్ఆర్, ప్లాట్ నెం.25, జూబ్లీ ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, మదాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, షేక్‌పేట్-500081, తెలంగాణ, ఇండియా వద్ద నిర్వహించబడును, దిగువ షెడ్యూల్ ప్రకారం కంపెనీ యొక్క సదరు వాటాదారులు మరియు రుణదాతలు సదరు రోజు& సమయానికి హాజరవ్వగలరని అభ్యర్థిస్తున్నాం.

క్ర.సం.	సమావేశం తరగతి	సమయం (ఐఎస్టీ)	సమావేశపు తేది
1	ఈక్విటీ వాటాదారులు	02:30 PM	21st July, 2023
2	రుణదాతలు	02:45 PM	21st July, 2023

పై పేర్కొన్న సమావేశపు వాటికి జతచేస్తున్న పత్రాలతోసహా నోటీసు దిగువ పేర్కొన్నట్లు పంపబడినది.
ఎ) సభ్యులు మరియు క్రెడిటర్స్ రిజిస్టర్‌లో పేర్లు కనిపిస్తున్న వాటాదారులు మరియు రుణదాతలకు 19 జూన్, 2023న పంపబడినవి.

కంపెనీస్ (కాంప్రమైజెస్, అరెంజ్‌మెంట్స్ మరియు అమల్గామేషన్స్) రూల్స్, 2016లోని రూల్ 6 మరియు చట్టంలోని సెక్షన్ 102 మరియు ఇతర వర్తించు నియమాలతో చదవగల సెక్షన్ 230& 232 క్రింద ఎక్స్‌ప్లెనెటరీ స్టేట్‌మెంట్‌తోపాటుగా స్కీమ్ కాపీ, సమావేశపు నోటీసులను కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ నుండి సమావేశాల తేది వరకు ఉ.10.00గం.ల నుండి సా.4.00గం.ల మధ్య లేదా సదరు దరఖాస్తుదారు కంపెనీ 2కు dikoninfra@gmail.com వద్ద ఇమెయిల్ చేయుట ద్వారా ఉచితంగా పొందవచ్చును. సదరు సమావేశాలకు సభ్యులు పాల్గొనుటను గుర్తించుట నిమిత్తం సోమవారం, 19 జూన్, 2023గా కటాఫ్ తేది ఉంది.

పై కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క ఖాతా పుస్తకాల్లో మరియు సభ్యుల రిజిస్టర్‌లో పేరు రికార్డుకాబడిన వాటాదారులు& రుణదాతలు మాత్రమే వాటాదారులు మరియు రుణదాతలు సమావేశాల్లో హాజరు అగుటకు వసతిని పొందుకు అర్హులు. వాటాదారుల ఓటింగ్ హక్కులు అనునవి కటాఫ్ తేదినాటికి కంపెనీ యొక్క చెల్లించిన వాటా మూలధనంలోని వారి హోల్డింగ్ నిష్పత్తిలో ఉంటాయి.

నోటీసు డిస్పాచ్ తరువాత కానీ కటాఫ్ తేది సోమవారం, 19 జూన్, 2023న లేదా ముందుగా కంపెనీ యొక్క వాటాదారుగా మారినా వ్యక్తి విషయంలో, సదరు సభ్యుడు dikoninfra@gmail.com వద్ద వాటిని ఇమెయిల్ చేయాలి.

తదుపరి ఏదేని వాయిదాల(ల)తోకలిపి సమావేశానికి స్క్రూటినైజర్‌గా శ్రీ.బొకరో లోకేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ మరియు చైర్‌పర్సన్‌గా శ్రీ.శరత్ చంద్ర, అడ్వకేట్ వారిని గౌరవ ట్రిబ్యునల్ నియమించింది.

స్క్రూటినైజర్‌తో సంప్రదించి సమావేశం ముగిసిన తరువాత సమావేశాల చైర్‌పర్సన్ సమావేశాల ఫలితాలను ప్రకటిస్తారు.

శరత్ చంద్ర
అడ్వకేట్
వాటాదారులు& రుణదాతల సమావేశానికి నియమించబడిన చైర్‌పర్సన్

తేది: 19-06-2023

THE ORIENTAL INSURANCE CO. LTD.
Regional Office, Hyderabad.

INSTALLATION OF CENTRALIZED AIR CONDITIONER

Installation of Centralized Air Conditioner at 2nd & 3rd Floors of The Oriental Insurance Co. Ltd., Regional Office, Snehalatha Complex, 6-3-871, Greenlands, Begumpet, Hyderabad. Site to be inspected physically on any working day Mon-Fri between 10 AM to 5.45 PM. For Complete details of the Tender, Parties may visit our Website: www.orientalinsurance.org.in under Tender Section in Home page.

Sd/- Regional Manager, RO, Hyderabad.
Ph: 9963902483, 9502458096, 9866105270.

బెలిండా ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్

కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: U45200TG2008PTCO57339
రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.7, బిందు సదన్, 401, సాయి చంద్ర రెసిడెన్సీ, గ్రీన్ స్పేస్ తులసి ఎదురుగా, పుప్పాలగూడ, మణికొండ, హైదరాబాద్, రంగారెడ్డి-5000089, తెలంగాణ, ఇండియా.
ఇమెయిల్: dikoninfra@gmail.com
నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి సమక్షంలో
(కంపెనీ దరఖాస్తు నెం.సిఏ(సిఏఏ) నెం.42/230/హెచ్‌డిబి/2023

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230-232 క్రింద మరియు దానిలో పేర్కొన్న రూల్స్‌తో చదవగల నేషనల్ ఎనర్జీ ట్రేడింగ్ మరియు సర్వీసెస్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలతో బెలిండా ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు 4 ఇతరులు ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీస్") యొక్క స్కీమ్ ఆఫ్ అమల్గమేషన్ విషయంలో

బెలిండా ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాల క్రింద 28.01.2008న ఇన్‌కార్పొరేట్ అయిన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: U45200TG2 008PTCO57339 కలిగి దీని రిజిస్టర్డ్ ఆఫీస్:ఫ్లాట్ నెం.7, బిందు సదన్, 401, సాయి చంద్ర రెసిడెన్సీ, గ్రీన్ స్పేస్ తులసి ఎదురుగా, పుప్పాలగూడ, మణికొండ, హైదరాబాద్, రంగారెడ్డి-5000089, తెలంగాణ, ఇండియా వద్ద కలదు. దరఖాస్తుదారు కంపెనీ 4/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ/ బెలిండా ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వాటాదారులు మరియు రుణదాతల సమావేశపు నోటీసు యొక్క కంపెనీ ప్రకటన

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా తేది.08 జూన్,2023నాటి, గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ("ట్రిబ్యునల్" లేదా "ఎన్‌సిఎల్‌టి") వారు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుండి 232లోని నియమాలు మరియు అందులో పేర్కొన్న వర్తించు రూల్స్ మరియు ఇతర వర్తించు నియమాల క్రింద నేషనల్ ఎనర్జీ ట్రేడింగ్ మరియు సర్వీసెస్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలతో బెలిండా ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు 4 ఇతరులు ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీస్") యొక్క స్కీమ్ అమల్గమేషన్ ("స్కీమ్")కు సంబంధించి ఆలోచన సరిపోతే మరియు పరిగణించుట నిమిత్తం కంపెనీ యొక్క వాటాదారులు మరియు రుణదాతల వేరువేరుగా సమావేశం నిర్వహించుటకు ఆదేశిస్తున్నారు.

పై పేర్కొన్న ఉత్తర్వును అనుసరించి మరియు అందులో ఆదేశిస్తున్నట్లుగా సమయానుసారంగా సవరించిన కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని వర్తించు నియమాలు మరియు అందులో జారీచేసిన సర్క్యులర్స్‌ను అనుసరించి, తదుపరిగా నోటీసు ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారుల సమావేశం సమ్మిట్ డోర్ నెం.1-98/6/జె/25/1/ఎస్ఆర్, ప్లాట్ నెం.25, జూబ్లీ ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, మదాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, షేక్‌పేట్-500081, తెలంగాణ, ఇండియా వద్ద నిర్వహించబడును, దిగువ షెడ్యూల్ ప్రకారం కంపెనీ యొక్క సదరు వాటాదారులు మరియు రుణదాతలు సదరు రోజు& సమయానికి హాజరవ్వగలరని అభ్యర్థిస్తున్నాం.

క్ర.సం.	సమావేశం తరగతి	సమయం (ఐఎస్టీ)	సమావేశపు తేది
1	ఈక్విటీ వాటాదారులు	03:30 PM	21st July, 2023
2	రుణదాతలు	03:45 PM	21st July, 2023

పై పేర్కొన్న సమావేశపు వాటికి జతచేస్తున్న పత్రాలతోసహా నోటీసు దిగువ పేర్కొన్నట్లు పంపబడినది.
ఎ) సభ్యులు మరియు క్రెడిటర్స్ రిజిస్టర్‌లో పేర్లు కనిపిస్తున్న వాటాదారులు మరియు రుణదాతలకు 19 జూన్, 2023న పంపబడినవి.

కంపెనీస్ (కాంప్రమైజెస్, అరెంజ్‌మెంట్స్ మరియు అమల్గామేషన్స్) రూల్స్, 2016లోని రూల్ 6 మరియు చట్టంలోని సెక్షన్ 102 మరియు ఇతర వర్తించు నియమాలతో చదవగల సెక్షన్ 230& 232 క్రింద ఎక్స్‌ప్లెనెటరీ స్టేట్‌మెంట్‌తోపాటుగా స్కీమ్ కాపీ, సమావేశపు నోటీసులను కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ నుండి సమావేశాల తేది వరకు ఉ.10.00గం.ల నుండి సా.4.00గం.ల మధ్య లేదా సదరు దరఖాస్తుదారు కంపెనీ 4కు dikoninfra@gmail.com వద్ద ఇమెయిల్ చేయుట ద్వారా ఉచితంగా పొందవచ్చును. సదరు సమావేశాలకు సభ్యులు పాల్గొనుటను గుర్తించుట నిమిత్తం సోమవారం, 19 జూన్, 2023గా కటాఫ్ తేది ఉంది.

పై కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క ఖాతా పుస్తకాల్లో మరియు సభ్యుల రిజిస్టర్‌లో పేరు రికార్డుకాబడిన వాటాదారులు& రుణదాతలు మాత్రమే వాటాదారులు మరియు రుణదాతలు సమావేశాల్లో హాజరు అగుటకు వసతిని పొందుకు అర్హులు. వాటాదారుల ఓటింగ్ హక్కులు అనునవి కటాఫ్ తేదినాటికి కంపెనీ యొక్క చెల్లించిన వాటా మూలధనంలోని వారి హోల్డింగ్ నిష్పత్తిలో ఉంటాయి.

నోటీసు డిస్పాచ్ తరువాత కానీ కటాఫ్ తేది సోమవారం, 19 జూన్, 2023న లేదా ముందుగా కంపెనీ యొక్క వాటాదారుగా మారినా వ్యక్తి విషయంలో, సదరు సభ్యుడు dikoninfra@gmail.com వద్ద వాటిని ఇమెయిల్ చేయాలి.

తదుపరి ఏదేని వాయిదాల(ల)తోకలిపి సమావేశానికి స్క్రూటినైజర్‌గా శ్రీ.బొకరో లోకేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ మరియు చైర్‌పర్సన్‌గా శ్రీ.శరత్ చంద్ర, అడ్వకేట్ వారిని గౌరవ ట్రిబ్యునల్ నియమించింది.

స్క్రూటినైజర్‌తో సంప్రదించి సమావేశం ముగిసిన తరువాత సమావేశాల చైర్‌పర్సన్ సమావేశాల ఫలితాలను ప్రకటిస్తారు.

శరత్ చంద్ర
అడ్వకేట్
వాటాదారులు& రుణదాతల సమావేశానికి నియమించబడిన చైర్‌పర్సన్

తేది: 19-06-2023

ఫామ్ నెం. సిఏఏ 2

(కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 230(3) అండ్ కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్స్) రూల్స్,2016లోని రూల్ 6 అండ్ 7కు అనుగుణంగా)
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఎదుట
కంపెనీ అప్లికేషన్ సిఏ(సిఏఏ) 41/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013 విషయంలో
మరియు
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 వరకు మరియు దీనితో పాటుగా వర్తింపదగిన నిబంధనలు మరియు రూపొందించబడిన ఇతర నిబంధనల విషయంలో
మరియు
కాంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ విషయంలో
వీటి మధ్య

ట్రాన్స్‌సెల్ బయోలైఫ్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500 084, పాన్: ఏఏజెసిటి3717జె
అప్లికెంట్ నెం.1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1
మరియు
ట్రాన్స్‌సెల్ ఆంకొలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500 084, పాన్: ఏఏజెసిటి37048
అప్లికెంట్ నెం.2/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2
మరియు
ట్రాన్స్‌సెల్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం, 1956లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500 084, పాన్: ఏఏడిసిటి3118ఎల్
అప్లికెంట్ నెం.3/ అమాల్గమేటెడ్ కంపెనీ
మరియు
ట్రాన్-సెల్ బయోసైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8వ అంతస్తు, వెస్టిన్ పెరల్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500 084, పాన్: ఏఏజెసిటి3784జి
అప్లికెంట్ నెం.4/ ట్రాన్స్‌ఫరీ కంపెనీ
(ఇప్పటి నుంచి అప్లికెంట్ నెం.1, అప్లికెంట్ నెం.2, అప్లికెంట్ నెం.3 మరియు అప్లికెంట్ నెం.4 వీటన్నింటిని కలుపుకొని 'అప్లికెంట్ కంపెనీలుగా' రిఫర్ చేసుకోవాలి)

ట్రాన్స్‌సెల్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ (అప్లికెంట్ నెం.3/ అమాల్గమేటెడ్ కంపెనీ) యొక్క కంపల్సరిలీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ షేర్‌హోల్డర్స్ యొక్క సమావేశానికి సంబంధించి ప్రకటన రూపంలో నోటీసు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) హైదరాబాద్ బెంచ్ వారు 6, జూన్, 2023 తేదీన జారీ చేసిన ఆదేశాల ప్రకారం కంపల్సరిలీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ ట్రాన్స్‌సెల్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ (అప్లికెంట్ నెం.3/అమాల్గమేటెడ్ కంపెనీ) యొక్క వాటాదారుల యొక్క సమావేశం దిగువ పేర్కొన్న సంస్థల యొక్క కాంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ కోసం సమావేశంలో పరిగణనలోకి తీసుకోవడం, ఒకవేళ ఫిట్‌గా ఉన్నట్లయితే ఎలాంటి మాడిఫికేషన్స్ లేకుండా ఆమోదించడం లేదా సవరణలు చేపట్టడం నిర్వహించాల్సి ఉంటుంది. ఈక్రమంలో కాంపోజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ ట్రాన్స్‌సెల్ బయోలైఫ్ ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీ1"), ట్రాన్స్‌సెల్ ఆంకొలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీ2"), ట్రాన్-సెల్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ ("అమాల్గమేటెడ్ కంపెనీ") మరియు ట్రాన్స్‌సెల్ బయోసైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ") మరియు వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్ల మధ్య నిర్వహించాలి (" ద స్కీమ్").

పైన పేర్కొన్న ఆదేశాలకు సమ్మతిగా మరియు నిర్దేశాల మేరకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా అప్లికెంట్ నెం.3/ అమాల్గమేటెడ్ కంపెనీ యొక్క కంపల్సరిలీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ వాటాదారుల యొక్క సమావేశం బుధవారం, 19,జులై,2023, సా.గం.4-00 (ఐఎస్‌టి) సమయంలో ఫ్లాట్ నెం.బి1,బి2, ప్లాట్ నెం.03&34, ప్రశాంత ఎన్‌క్లేవ్, వాసవి లేఅవుట్, ప్రగతి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500090, తెలంగాణ, ఇండియా వద్ద స్కీమ్ యొక్క ఆమోదం పొందేందుకు నిర్వహించబడును. పైన పేర్కొన్న ప్రదేశం మరియు సమయం వద్ద సంబంధిత కంపల్సరిలీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ వాటాదారులు సమావేశానికి హాజరు కావాలని కోరడమైనది.

సదరు యాక్ట్‌లోని సెక్షన్ 230(3)తోపాటుగా చదవదగిన కంపెనీస్ (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ మరియు అమాల్గమేషన్స్) రూల్స్,2016 మరియు నోటీసుతో పాటుగా డాక్యుమెంట్స్‌ను ఇ-మెయిల్ ద్వారా అప్లికెంట్ నెం.3/ అమాల్గమేటెడ్ కంపెనీ యొక్క కంపల్సరిలీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ వాటాదారులకు ఇ-మెయిల్ ద్వారా పంపించడం జరిగింది. ఈనోటీసులో సమావేశం యొక్క వివరాలు, పైన పేర్కొన్న విధంగా సమావేశం తేదీ మరియు సమయం, దీనితో పాటుగా వివరణాత్మక స్టేట్‌మెంట్ ("నోటీసు")తో పాటుగా స్కీమ్ యొక్క కాపీ, దీనిలో అన్ని రకాల మెటీరియల్ ఫ్యాక్ట్స్‌తో కూడి ఉన్నవి పంపడం జరిగింది. పైన పేర్కొన్న డాక్యుమెంట్లను అప్లికెంట్ కంపెనీ నెం.3/అమాల్గమేటెడ్ కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం నుంచి సోమవారం నుంచి శుక్రవారం వరకు సమావేశం తేదీతో పాటుగా కలుపుకొని పనివేళల్లో అనగా (ఉ.గం.9-30 నుంచి సా.గం. 6-00 వరకు) ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా పొందవచ్చును. ఎవరైనా కంపల్సరిలీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ వాటాదారులు భౌతికంగా కాపీని పొందాలని కోరినట్లయితే వారి యొక్క అభ్యర్థనను స్వీకరించిన తర్వాత నోటీసు & ఇతర డాక్యుమెంట్లను పంపించబడును.

సమావేశానికి/లకు హాజరై ఓటు సమోదు చేయాలని భావించే వ్యక్తులంతా, స్వయంగా ఓటు సమోదు చేయవచ్చును లేదా అధీకృత ప్రతినిధి ద్వారా లేదా ప్రాక్సీ ద్వారా వారి యొక్క ఓటును నిర్దేశిత ప్రాక్సీల ద్వారా సంతకం చేయబడిన అనంతరం అర్హులైన ఓటు సమోదు చేసే వారి ద్వారా సమావేశానికి హాజరై ఓటును సమోదు చేయవచ్చును. అధీకృత ప్రతినిధి ద్వారా రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద అప్లికెంట్ నెం.3/అమాల్గమేటెడ్ కంపెనీ వారు డిపాజిట్ చేయవచ్చును, ఈప్రక్రియను ఓటింగ్ సమోదు కంటే 48 గంటల ముందుగా పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్లికెంట్ నెం.3/ అమాల్గమేటెడ్ కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద నుంచి ప్రాక్సీ ఫామ్స్‌ను పొందవచ్చును.

అప్లికెంట్ నెం.3/అమాల్గమేటెడ్ కంపెనీ యొక్క సమావేశానికి సంబంధించి సమావేశం యొక్క కంపల్సరిలీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ వాటాదారుల యొక్క ఓటింగ్ ప్రక్రియ సమావేశం వద్ద బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించబడును, ఈమేరకు ఏర్పాట్లు అప్లికెంట్ నెం.3/అమాల్గమేటెడ్ కంపెనీ వద్ద నిర్వహించబడును.

అప్లికెంట్ నెం.3/అమాల్గమేటెడ్ కంపెనీ యొక్క కంపల్సరిలీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ వాటాదారుల యొక్క సమావేశం నిర్వహణ నిమిత్తం గౌరవ ఎన్‌సిఎల్‌టి ఆదేశాల మేరకు సిహెచ్ రామకృష్ణ గారిని, అడ్వొకేట్ మరియు ఊర్వీ అగర్వాల్, అడ్వొకేట్ గారిని, చైర్‌పర్సన్ మరియు స్క్రూటినైజర్ గారిని నియమించడం జరిగింది.

ఒకవేళ పైన పేర్కొన్న కాంపొజిట్ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్‌కు సంబంధించి సమావేశంలో ఆమోదం లభించినట్లయితే, దీని తదనంతరం గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి నుంచి మరియు ఇతర అనుమతులతో పాటు ఆమోదాలు, రెగ్యులేటరీ యొక్క మంజూరులు, అనుమతులు లేదా ఒకవేళ అవసరమైనట్లయితే అధికారుల నుంచి అనుమతులు కూడా లభిస్తాయని తెలియజేయనైనది.

సం/-
శ్రీ సిహెచ్ రామకృష్ణ
అడ్వొకేట్
అమాల్గమేటెడ్ కంపెనీ యొక్క కంపల్సరిలీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ వాటాదారుల యొక్క సమావేశం నిమిత్తం నియమితులైన చైర్‌పర్సన్

తేది: 19 జూన్, 2023

ఆకుపచ్చ తెలంగాణకు సీఎం కేసీఆర్ విశేష కృషి

- చైనా, బ్రెజిల్ దేశాలతో పోటీపడి తెలంగాణలో మొక్కల పెంపకం
- తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. మొక్కలు, చెట్లు ఉంటేనే మానవ ప్రగతి ముందుకు సాగుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీలో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ గుప్తాతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంచడంలో తెలంగాణ చైనా, బ్రెజిల్ దేశాలతో పోటీ పడుతున్నదని తెలిపారు. చైనా 500 కోట్ల మొక్కలు, బ్రెజిల్ 300 కోట్ల మొక్కలు నాటితే, రాష్ట్రంలో ఇప్పటి వరకు 250 కోట్ల మొక్కలు నాటినట్టు వివరించారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా రూపొందించిన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2021 ప్రకారం రాష్ట్రంలో 632 చదరపు కిలోమీటర్ల మేర పచ్చదనం పెరిగిందని తెలిపారు.

దామోదర్ గుప్తా మాట్లాడుతూ అడవులు క్షీణిస్తున్న దేశంలో మొక్కల పెంపకానికి సీఎం కేసీఆర్ నడుం కట్టారని సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ఇప్పటికే అటవీ విస్తీర్ణం 28 శాతానికి చేరిందనీ, మరో 5 శాతం పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ రాష్ట్రాల్లో చెట్లు తరిగిపోతున్నాయని విమర్శించారు. అనంతరం వారిద్దరూ కలిసి ఫ్యాక్టరీని పరిశీలించారు. బాలామృతం, ఇతర పౌష్టికాహారం తయారయ్యే విధానం, వాటి వల్ల కలిగే లాభాలను దామోదర్ గుప్తాకు రాజీవ్ సాగర్ వివరించారు.

కనీసం మూడు మొక్కలు నాటాలి | సింగరేణి డైరెక్టర్ ఎన్ బలరామ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్ వ్యాప్తంగా 11 ఏరియాల్లో హరితోత్సవ కార్యక్రమం నిర్వహించినట్టు ఆ సంస్థ డైరెక్టర్ ఎన్ బలరామ్ తెలిపారు. జీవుల మనుగడ, పుడమి భవిత కోసం ప్రతి వ్యక్తి కనీసం మూడు మొక్కలు నాటి, పెంచాలని చెప్పారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో హరితోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా గత 8 ఏండ్లలో సింగరేణి వ్యాప్తంగా 5.71 కోట్ల మొక్కలను నాటామన్నారు. ఫలితంగా ఉష్ణోగ్రతల నియంత్రణ సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఎమ్ సురేష్, మైనింగ్ సలహాదారు డీఎన్ ప్రసాద్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎన్‌వి రాజశేఖర్‌రావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఎస్పీడీసీఎల్‌లో హరితోత్సవం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో :తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్‌లోని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) ప్రధాన కార్యాలయంలో హరితోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవరం రఘుమారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయం వల్ల హరితహారం కార్యక్రమంపై సాధారణ ప్రజల్లో సైతం పచ్చదనం గురించి చైతన్యం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని చెప్పారు. సంస్థ పరిధిలోని అన్ని జోనల్, సర్కిల్, డివిజన్ కార్యాలయాల్లో మొక్కలు నాటామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు టి శ్రీనివాస్, కే రాములు, సీహెచ్ మదన్‌మోహన్ రావు, పి నరసింహారావు, ఎస్ స్వామిరెడ్డి, జీ గోపాల్ తదితరులు పాల్గొని, మొక్కలు నాటారు.

మంత్రి తలసాని అధికార దుర్వినియోగం

- బల్కంపేట ఈవో నిర్లక్ష్యం
- దేవాదాయశాఖ కమిషనర్‌కు మర్రి శశిధర్ రెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ బల్కంపేట రేణుకా ఎల్లమ్మ దేవస్థానం కల్యాణోత్సవం మంగళవారం జరగనుందనీ, ఈ విషయంలో ఆ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ అధికార దుర్వి నియోగం చేస్తున్నా .... పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని విమర్శిం చారు. ఈ మేరకు సోమవారం శశిధర్ రెడ్డి దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్‌కు ఈమెయిల్ ద్వారా లేఖ పంపారు. ఆలయం చుట్టూ రోడ్లపై అనుమతి లేని షెడ్లు, మూడు వైపులా భారీ బోర్డులు, దానిపై "శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం", బల్కంపేట్, హైదరాబాద్, "దాత - శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్, మంత్రి" అని రాసి ఉందని తెలిపారు. రాత్రి సమయంలో కనబడేందుకు వీలుగా లైట్లు ఉన్నాయని చెప్పారు. ఇటీవల 3.6 కిలోల బరువుతో తయారు చేసిన బంగారు కవచానికి తలసాని దాతనా? లేక గుడి చుట్టూ ఉన్న రోడ్లకు అడ్డంగా ఉన్న షెడ్లకా? లేక మొత్తం ఆలయానికా? అని తాను అక్కడి ఈవోను ప్రశ్నించినట్టు తెలిపారు. రోడ్లపై షెడ్ల మొత్తం ఖర్చు రూ.80 లక్షలు కాగా మంత్రి తలసాని రూ.5 లక్షలు ఇచ్చినట్టు చెప్పారని పేర్కొన్నారు. దాతల్లో ఒకరైన మంత్రి ఒక్కరికే బోర్డు పెట్టుకునేందుకు ఎలా అనుమతించారని ప్రశ్నించారు. 2022 ఫిబ్రవరి 4న షెడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో రూ.50 వేల నుంచి రూ.5.10 లక్షల వరకు విరాళాలిచ్చిన దాతల జాబితాలో మంత్రి పేరు లేదని గుర్తుచేశారు. అకస్మాత్తుగా మంత్రి కూడా విరాళం ఇచ్చారని పేర్కొనడం పట్ల శశిధర్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తలసాని కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నా...ఈవో మౌనంగా ఉంటున్నారని ఫిర్యాదు చేశారు. వెంటనే బోర్డులకు విద్యుత్ కనెక్షన్ కట్ చేసి వాటిని తొలగించేలా ఈవోనూ ఆదేశించాలనీ, అవసరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే పెన్షన్ విడుదల చేయాలి

ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేయాలి
సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే పెన్షన్ విడుదల చేయాలనీ, ఉద్యోగులకు పీఆర్సీని ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు లేఖ రాశారు. జిల్లాల్లో రెండు నెలలుగా పెన్షన్ ఇవ్వకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ రోజే రిటైర్డ్ బెనిఫిట్స్ ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 460 మంది ఉద్యోగుల పెన్షన్ ఫైళ్లు ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయనీ, మిగతా జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని వివరించారు.

సంపాదకీయం

మద్దతు మోసం

'ఇచ్చింది కొసరంత..ప్రచారం బారెడంత' అన్న రీతిలో ఉంది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరు. ఎన్నికల సమయం కావడంతో రైతుల పట్ల ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తూ తమ నటనా కౌశల్యంతో రైతులకు దగ్గరయ్యేందుకు కుటిలయత్నాలను ప్రదర్శిస్తోంది. మూడు సాగుచట్టాల

> కాంగ్రెస్ కంటే గొప్పగా రైతులకు న్యాయం చేస్తామని, రెట్టింపు ఆదాయం కల్పిస్తామని, స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని, మంచి రోజులు కల్పిస్తామని నమ్మబలికిన మోడీ ప్రభుత్వం ఇన్నేండ్ల తర్వాత వారికోసం చేసిందేమిటంటే వెనుక్కుచూసుకోవాల్సిన పరిస్థితి. అయితే నిర్ణయించిన ధరల ప్రకారం కూడా కొనుగోళ్లు జరగడం లేదు. సేకరణపై కేంద్రం చేతులెత్తేసింది. ప్రభుత్వరంగ సంస్థలతో కొనుగోలు చేయించినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను ఇవ్వడం లేదు. కేరళ ప్రభుత్వం మాత్రమే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమ వంతు సహాయం చేస్తోంది.

రద్దుపై ఏడాదిపాటు రైతులు ఆందోళన చేస్తే ప్రధాని మోడీ వాటిని వెనక్కు తీసుకోవడం మినహా ఇప్పటివరకు వారికి చేసిందేమీ లేదు. మద్దతు ధరకు చట్టబద్ధత ప్రస్తావన లేదు. తాజాగా 14రకాల పంటలకు కనీస మద్దతు ధరలను ప్రకటిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు. ప్రధాని మోడీ అయితే ఉబ్బితబ్బిపోతున్నారు. పెంచిన ఈ కొద్దిపాటి మద్దతుతోనే తమ పంట ఉత్పత్తులకు రైతులు సరైన ధరలు పొంది మరింత బలోపేతమవుతారని మోడీ ట్వీట్ చేయడం మహావిడ్డూరంగా ఉంది. పైగా తొమ్మిదేండ్ల పాలనలో ఇదొక రికార్డు అని కామెంట్ చేయడం కొసమెరుపు. ఇవి ద్రవ్యోల్బణం తగ్గించేందుకు తోడ్పడుతాయని కూడా కొంతమంది ఆర్థికవేత్తలు పొగిడేస్తున్నారు. నిజంగా రైతు మోములో సంతోషం వెల్లివిరిసేటట్టు ఈ ధరలతో వారికి కేంద్రం భరోసా కల్పిస్తుందా?



అంటే .. ఎన్నికల సీజన్ కావడంతో ఇదంతా కేవలం రైతులను దగ్గర చేసుకునే ప్రయత్నమే తప్ప మరొకటి కాదని తెలుస్తోంది. ఒకరకంగా ఇది రైతును మోసం చేయడమే. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా ఉత్పత్తి వ్యయాన్ని (పెట్టుబడులు, శారీరక శ్రమ) మొత్తంగా పరిగణనలోకి తీసుకుని దానికి అదనంగా 50శాతం కలిపి కనీస మద్దతు ధరను ఇస్తామని అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేని ప్రధాని, అన్నదాత కోసం ఏదో చేస్తారని ఆశించడం అత్యాశే అవుతుంది.

మోడీ ప్రభుత్వం 2023-24 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను వెల్లడించింది. ఈ సారి ఎన్నికల కాలం కావడంతో, కూలీలు, యంత్రాలు, పశువులపై పెట్టిన ఖర్చు, విత్తనాలు, ఎరువులు, సాగునీటికై చేసిన ఖర్చు, పెట్టుబడి మీద వడ్డీ, కౌలు, రైతు, కుటుంబం చేసే శ్రమ విలువను పరిగణలోకి తీసుకుని ధరలను నిర్ణయిస్తారని చర్చ జరిగింది. కానీ అవేమీ గాకుండా జాతీయస్థాయిలో పంట సాగయ్యే సగటు ఖర్చులనే పరిగణలోకి తీసుకుని చేతులు దులుపుకుంది. ఈమాత్రానికే కేంద్రం పెద్దలు జబ్బలు చరుచుకోవడం విడ్డూరం. నిజానికి వీరు నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతులకు తీవ్ర నిరాశ మిగిల్చింది. వరి సాధారణం రకం కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,183. ఏ గ్రేడ్ రకం రూ.2,203... గతం కంటే ఈ సారి మద్దతు ధర రూ.143లు అదనంగా పెరిగింది. పత్తి రూ.6,020 నుంచి రూ.7,020 (పెరుగుదల 540 నుంచి 640), సోయాబీన్ రూ.4,600 (పెరుగుదల 340), వేరుశనగ రూ.6377 (పెరుగుదల 527), కంది రూ.7000 (పెరుగుదల 400), మినుములు రూ.6950 (పెరుగుదల 350) ఇలా ఒక్కొక్క పంటకు ధరను ఖరారు చేశారు. 2014-15లో ఏ గ్రేడ్ వరి మద్దతు ధర రూ.1,400 ఉంటే, ఈ సారి ఖరీఫ్(2023-24)లో రూ.2,203కు అంటే రూ.803 పెంచినట్టు మోడీ సర్కార్ చెప్పుకుంటున్నది. సగటున వార్షిక పెంపుదల 5.7శాతం. కాంగ్రెస్ పాలనతో బేరీజు వేసుకుంటే ఈ పెరుగుదల ఏమంత గొప్పగా లేదు. ఒకశాతం మాత్రమే అదనం. పత్తి ధర విషయంలోనూ భారీగా ధర పెరిగినట్టు చూపుతున్నా పెరుగుదల చాలా తక్కువ. జాతీయస్థాయిలో సగటు లెక్కల ఆధారంగా మద్దతు ధరలను ఖరారు చేశామని కేంద్రం చెబుతోంది. రాష్ట్రాల వారీగా సాగు ఖర్చులను పరిగణలోకి తీసుకోకుండా ఎన్ని చెప్పినా ఉపయోగం లేదన్నది వాస్తవం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్నాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, తదితర రాష్ట్రాల్లో పెట్టుబడులు అధికంగా ఉంటాయి. ఎక్కువ ఖర్చు ఉన్న చోట రైతుల నష్టాన్ని ఎవరు భరించాలన్నది రైతుసంఘాల ప్రశ్న. పెట్టుబడి ఖర్చుల్లో కనీసం మూడోవంతైనా లేకుండా మద్దతు ధరలు నిర్ణయించడం సరికాదు. కాంగ్రెస్ కంటే గొప్పగా రైతులకు న్యాయం చేస్తామని, రెట్టింపు ఆదాయం కల్పిస్తామని, స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని, మంచి రోజులు కల్పిస్తామని నమ్మబలికిన మోడీ ప్రభుత్వం ఇన్నేండ్ల తర్వాత వారికోసం చేసిందేమిటంటే వెనుక్కుచూసుకోవాల్సిన పరిస్థితి. అయితే నిర్ణయించిన ధరల ప్రకారం కూడా కొనుగోళ్లు జరగడం లేదు. సేకరణపై కేంద్రం చేతులెత్తేసింది. ప్రభుత్వరంగ సంస్థలతో కొనుగోలు చేయించినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను ఇవ్వడం లేదు. కేరళ ప్రభుత్వం మాత్రమే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమ వంతు సహాయం చేస్తోంది. మద్దతు ధరల ప్రకారం కొనుగోళ్లు జరిగేలా కేంద్రప్రభుత్వం చట్టబద్ధత కల్పించినప్పుడే రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపినట్టు అవుతుంది. మోసం చేయాలని చూస్తే రైతుల తిరుగుబాటు ఖాయం.

ఆర్థికవృద్ధి కోసం ఎగుమతులపై ఆధారపడితే...


ప్రభాత్ పట్నాయక్

ముందు శ్రీలంక, తర్వాత పాకిస్థాన్, తాజాగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న మరో పొరుగుదేశం బంగ్లాదేశ్. తాజాగా ఐఎంఎఫ్ నుండి బంగ్లాదేశ్ 450కోట్ల డాలర్ల రుణాన్ని అర్థించింది. ఇది గాక, ఇప్పటికే ప్రపంచ బ్యాంక్ నుండి 100కోట్ల డాలర్లను, రుణదాతలుగా ఉండే దేశాలనుండి, ఏజెన్సీల నుండి 250-300 కోట్ల డాలర్లను రుణంగా కోరుతోంది. ప్రస్తుతం బంగ్లాదేశ్ వాణిజ్యలోటు రోజురోజుకూ పెరిగిపోతోంది. విదేశీ మారక నిల్వలు తరిగిపోతున్నాయి. కరెన్సీ విలువ పడిపోతోంది. ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో ఉంది. ఇంధన రంగంలో ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభం ఫలితంగా భారీస్థాయిలో విద్యుత్ కోతలు అమలు జరుగుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం బింకంగా, పెద్ద ఇబ్బందులేమీ లేనట్టు పైకి వ్యవహరిస్తోంది.

కొద్ది నెలల క్రితం వరకూ అందరూ బంగ్లాదేశ్ ఆర్థిక విజయగాథల గురించి గొప్పగా చెబుతూవచ్చారు. ఆ ప్రచారాన్ని ప్రస్తుత పరిణామాలు పరిహసిస్తున్నాయి. స్త్రీలలో అక్షరాస్యత 73శాతానికి చేరిందని, 1971లో పాకిస్థాన్ నుండి విడిపోయినప్పుడు ఎంత శాతం శిశు మరణాలు ఉండేవో, వాటిలో సగానికి ఇప్పుడు తగ్గిపోయాయని, మానవాభివృద్ధి సూచికలో ఇండియా కన్నా పాకిస్థాన్, మరికొన్ని దేశాల కన్నా బంగ్లాదేశ్ ముందుందని నివేదికలు వెల్లడించాయి. ఈ అభివృద్ధి వాస్తవంగా చెప్పుకోదగ్గదే. చాలా మంది దీనిని ఒక ఆర్థిక అద్భుతంగా అభివర్ణించారు. బంగ్లాదేశ్ స్వతంత్రం సాధించిననాటికి అది చాలా బలహీనమైన ఆర్థిక వ్యవస్థగా ఉఉండేది. అటువంటిది తన పొరుగుదేశాల కన్నా వేగంగా అభివృద్ధి సాధించగలగడం నిజంగానే గొప్ప విషయం. అటువంటిది ఇప్పుడు ఆ దేశం ఉన్నట్టుండి ఇలా ఆర్థిక చిక్కుల్లో కూరుకుపోవడం చాలామందిని ఆశ్చర్యపరుస్తోంది.

> ఎగుమతులను బాగా పెంచడం ద్వారా వృద్ధి సాధించాలనే దేశాలలో రెండు తరహాలవి ఉన్నాయి. వాటి మధ్య తేడాను మనం చూడగలగాలి. మొదటి తరహా దేశాలు ఒక క్రమ పద్ధతిలో తమ ఎగుమతులను పెంచుకుంటూ ఆ క్రమంలో వాణిజ్య చెల్లింపు ఖాతాలో మిగులు సాధించి తమ విదేశీ మారకపు నిల్వలను భారీగా పెంచుకుంటాయి. ఈ తరహా దేశాలకు ప్రధాన ఉదాహరణ చైనా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎటువంటి ప్రతికూల పరిణామాలు వచ్చినా, ఆ ప్రభావం వలన ఆ దేశపు విదేశీ వాణిజ్య ఖాతాలో ఉన్న మిగులు కొంతమేరకు తగ్గుతుందే తప్ప అంతకు మించి ఆ దేశపు ఆర్థిక వ్యవస్థ ఎటువంటి ఆర్థిక సంక్షోభంలోనూ చిక్కుపడిపోదు.

శ్రీలంక విషయంలో చెప్పినట్టుగానే, ఇక్కడ కూడా ఈ పరిస్థితికి అవినీతి పెరిగిపోవడమే కారణం అని వ్యాఖ్యానించడం జరుగుతోంది. అవినీతి ఎక్కడైనా ఖండించవలసినదే, బంగ్లాదేశ్ ప్రస్తుత పరిస్థితికి అవినీతే కారణం అని చెప్పడం తేలికే. కాని అది అసలు కారణం కాదు. మరికొందరు చెపుతున్నది ఇలా ఉంది... ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో చాలా సరుకుల అంతర్జాతీయ ధరలు పెరిగిపోయాయని, అందువలన బంగ్లాదేశ్ దిగుమతి చేసుకునే సరుకులకు చెల్లించవలసిన మొత్తం పెరిగిపోయి, అందుకవసరమైన విదేశీ మారకపు నిల్వలు కాస్తా కరిగిపోయాయని వారంటున్నారు. మరోవైపు బంగ్లాదేశ్ ఎక్కువగా తన దేశ అవసరాలకోసం దిగుమతులపై ఆధారపడుతుందని, ఇప్పుడు ఆ దిగుమతులు చేసుకునే శక్తి సన్నగిల్లడంతో దేశంలో సరుకుల ధరలు పెరిగిపోయి ద్రవ్యోల్బణానికి దారి తీసిందని, విదేశీ కరెన్సీ నిల్వలు తరిగిపోయినందువలన బంగ్లాదేశ్ కరెన్సీ మారకపు విలువ తగ్గిపోయిందని, ఆ విధంగా పడిపోకుండా ఉండడానికి చేసిన ప్రయత్నాలు ఫలితాన్నివ్వలేదని వారు వివరిస్తున్నారు. ఈ వివరణలో ఒక లోపం ఉంది. ఇది కేవలం దిగుమతులపైనే తన ఫోకస్ అంతటినీ పెట్టింది. బంగ్లాదేశ్ నుండి జరిగే ఎగుమతుల్లో 83శాతం రెడీమేడ్ దుస్తులదే. ఇప్పుడు దాని ద్వారా వచ్చే ఆదాయం తగ్గిపోయింది. ఈ విషయాన్ని పై వివరణ పరిగణనలోకి తీసుకోలేదు.

కొందరు బంగ్లాదేశీ ఆర్థికవేత్తలు తమ ప్రభుత్వం అనుసరించిన ద్రవ్య విధానమే ఈ దుస్థితికి కారణం అని నిందిస్తున్నారు. వారి వాదన ఇలా ఉంది... బంగ్లాదేశ్ ప్రభుత్వం తన వడ్డీ రేట్లను ఎప్పటికప్పుడు పెంచకుండా స్థిరంగా చాలాకాలం కొనసాగించింది. ఒకవేళ వడ్డీరేట్లను వెంటవెంటనే పెంచివుంటే విదేశాలనుండి ప్రయివేటు ద్రవ్య పెట్టుబడులు ఎక్కువగా దేశంలోకి వచ్చివుండేవి. వాటి తోడ్పాటుతో విదేశీ చెల్లింపులలోటు ఏర్పడకుండా చూసుకోవడం సాధ్యం అయివుండేది. అప్పుడు బంగ్లాదేశ్ కరెన్సీ మారకపు రేటు కూడా పడిపోకుండా నిలదొక్కుకోగలిగేది. కరెన్సీ మారకపు రేటు పడిపోయినందువలన ఇప్పుడు విదేశీ పెట్టుబడులు రాకుండా నిలిచిపోయిన పరిస్థితి అప్పుడు ఏర్పడేది కాదు.


అయితే ఈ వాదన కూడా పైపై పరిశీలనతో చేసినదే. బంగ్లాదేశ్ వృద్ధి సాధించడం కోసం అనుసరించిన వ్యూహంలోనే అసలు లోపం ఉంది. నయా ఉదారవాద కాలంలో చాలా ఇతర దేశాల మాదిరిగానే బంగ్లాదేశ్ కూడా ఎగుమతులను బాగా పెంచడం ద్వారా వృద్ధి సాధించాలనే వ్యూహాన్ని చేపట్టింది.

దాదాపు ఒక అర్ధ శతాబ్దం కాలంగా ఆర్థిక వేత్తల మధ్య చర్చల్లో ఎగుమతులపై ఆధారపడి అభివృద్ధి సాధించాలనే వ్యూహం వెనుక విజ్ఞత ఏమిటన్న చర్చ ఒక భాగంగా ఉంది. తూర్పు ఆసియా దేశాలు సాధించిన "అద్భుతం"తో పోల్చితే భారతదేశంలో వృద్ధి చాలా మందకొడిగా ఉందంటూ పోలిక తెచ్చి ఆ విధంగా వృద్ధిరేటులో భారత్ వెనకబడిపోడానికి కారణం అది "లోలోపలికి ముడుచుకుపోయే దృష్టి"తో వ్యవహరించడమే అని ప్రపంచబ్యాంక్ విమర్శిస్తూ వచ్చింది. అయితే వాస్తవ జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషించే ఒకానొక అంశాన్ని ఈ చర్చ పూర్తిగా విస్మరించింది.

ఒక దేశపు ఆర్థిక వ్యవస్థలో ఉండే మొత్తం డిమాండ్‌లో రకరకాల ఖర్చులు అంతర్భాగంగా ఉంటాయి. వీటిలో కొన్ని స్వయంప్రతిపత్తితో అంటే ఇతర అంశాలమీద ఆధారపడకుండా, మరికొన్ని ఆ మొత్తం డిమాండ్ ఏ వేగంతో పెరుగుతోంది అన్న అంశంమీద ఆధారపడి ఉంటాయి. ఎగుమతులు, ప్రభుత్వ వ్యయం - ఈ రెండూ స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రధాన ఖర్చులు. ప్రజల వినిమయ ఖర్చు వారివారి ఆదాయాల స్థాయిని బట్టి ఉంటుంది. (ఒక్కోసారి అందుకు భిన్నంగా ప్రజల వినిమయం కూడా స్వయం ప్రతిపత్తితో వ్యవహరించే సందర్భాలు ఉంటాయి. ఉదాహరణకు: చాలాకాలంగా మార్కెట్‌లో లభించని సరుకు ఉన్నట్టుండి దొరకడం మొదలైతే ప్రజలు ఆ సరుకును తమ తమ ఆదాయాలతో నిమిత్తం లేకుండా కూడా కొంటారు.)

ఒక ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెరిగినప్పుడే ఆ మేరకు ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అప్పుడే ఆ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సాధిస్తుంది. అందుచేత డిమాండ్‌ను పెంచాలంటే స్వయం ప్రతిపత్తి కలిగిన అంశాలమీద దృష్టి పెంచాలి. (అంటే ఎగుమతులను పెంచడం, ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం). ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థలో దేశాల హద్దుల్ని స్వేచ్ఛగా దాటి ద్రవ్య పెట్టుబడులు ప్రవహించే పరిస్థితి ఉంది. ఆ పెట్టుబడుల ప్రవాహం ఆగిపోకుండా ఉండాలంటే ఏ దేశమైనా ఒకానొక స్థాయిని మించి తన బడ్జెట్‌లో ద్రవ్యలోటును పెరగనివ్వకూడదు. అదే సమయంలో ఆ విధానాల ఒత్తిడి కారణంగా తన దేశంలో సంపన్నులపై పన్నులను పెంచేందుకు ఏ ప్రభుత్వమూ సిద్ధం కాదు. అందువలన ప్రభుత్వ వ్యయాన్ని పెంచే అవకాశాలు పరిమితం అయిపోయాయి. ఇక వృద్ధి సాధించాలంటే ఎగుమతులను పెంచడం ఒక్కటే మార్గం. నయా ఉదారవాద వ్యవస్థలో ఆర్థిక వృద్ధి ప్రధానంగా ఎగుమతులపైన ఆధారపడి జరుగుతుంది. ఇలా ఎగుమతులపై ఎక్కువగా దృష్టి పెట్టి ఏదైనా దేశం వృద్ధిసాధించవచ్చు. కాని ఏదేశానికైనా వృద్ధిని కొనసాగించే విషయంలో ప్రభుత్వం పోషించే పాత్ర ఇరుసులాగా పని చేస్తుంది. తూర్పు ఆసియా దేశాల ప్రభుత్వాలు అటువంటి పాత్రనే పోషించాయని కొందరు వాదిస్తుంటారు కూడా.

ఎగుమతులను బాగా పెంచడం ద్వారా వృద్ధి సాధించాలనే దేశాలలో రెండు తరహాలవి ఉన్నాయి. వాటి మధ్య తేడాను మనం చూడగలగాలి. మొదటి తరహా దేశాలు ఒక క్రమ పద్ధతిలో తమ ఎగుమతులను పెంచుకుంటూ ఆ క్రమంలో వాణిజ్య చెల్లింపు ఖాతాలో మిగులు సాధించి తమ విదేశీ మారకపు నిల్వలను భారీగా పెంచుకుంటాయి. ఈ తరహా దేశాలకు ప్రధాన ఉదాహరణ చైనా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎటువంటి ప్రతికూల పరిణామాలు వచ్చినా, ఆ ప్రభావం వలన ఆ దేశపు విదేశీ వాణిజ్య ఖాతాలో ఉన్న మిగులు కొంతమేరకు తగ్గుతుందే తప్ప అంతకు మించి ఆ దేశపు ఆర్థిక వ్యవస్థ ఎటువంటి ఆర్థిక సంక్షోభంలోనూ చిక్కుపడిపోదు.



అయితే, చాలా దేశాలు రెండో తరహాకు చెందుతాయి. ఈ దేశాల విదేశీ వాణిజ్య చెల్లింపుల ఖాతాలో ఎప్పుడూ లోటు కొనసాగుతూనే ఉంటుంది తప్ప మిగులు ఉండదు. ఆ లోటును ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి ప్రవాహాల సహాయంతో పూడ్చుకుంటూ ఉంటాయి. వాటివద్ద విదేశీ మారకపు నిల్వలు ఉంటాయి. అయితే అవి ప్రధానంగా రుణాల ద్వారా సమకూర్చుకున్నవే. భారతదేశం ఈ కోవకే చెందుతుంది. దక్షిణాసియా దేశాలలో చాలా భాగం, మూడో ప్రపంచదేశాలలో చాలా భాగం ఈ కోవకే చెందుతాయి.

ఈ తరహా దేశాలలో విదేశీ వాణిజ్య చెల్లింపుల ఖాతాలో లోటు ఒక్కోసారి వేరే వేరే కారణాల వలన పెరిగిపోవచ్చు. అది కరోనా కాలంలో టూరిస్టులు తగ్గిపోయినందువలన విదేశీ మారకపు ఆదాయం పడిపోవడం వంటిది కావచ్చు. (శ్రీలంకలో జరిగినట్టు) లేదా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా దిగుమతుల ధరలు పెరిగిపోయి లోటు పెరిగిపోవచ్చు. లేదా, ప్రపంచవ్యాప్త ఆర్థిక మాంద్యం కారణంగా ఎగుమతులు తగ్గిపోయి దాని ఫలితంగా లోటు పెరిగిపోవచ్చు. (బంగ్లాదేశ్‌లో ఈ రెండు కారణాలూ ప్రభావాన్ని చూపాయి) ఇటువంటి సమయాల్లో ఆ లోటును పూడ్చడానికి ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి ప్రవాహాలు బాగా అవసరం అవుతాయి. కాని సరిగ్గా అటువంటి సమయాల్లోనే ఆ ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి లోటును పూడ్చేబదులు దేశాన్ని వదిలిపెట్టి బయటకు పోతుంది. దానివలన ఆ లోటు మరింత పెరుగుతుంది. దేశం సంక్షోభంలో పడుతుంది.

ప్రయివేటు ద్రవ్య పెట్టుబడికి తన స్వంత లాభాలే ముఖ్యం. ఏ దేశం ఏమవుతుందోనన్న ఆందోళన దానికేమీ ఉండదు. ఒక దేశంలో స్థానిక కరెన్సీ విలువ పడిపోతే అక్కడ తమకు వచ్చే లాభాల విలువ కూడా తగ్గుతుంది గనుక ఆ ప్రయివేటు పెట్టుబడి అక్కడినుండి బయటకు పోడానికే సిద్ధపడుతుంది. అప్పుడు విదేశీమారకపు లోటు మరింత తీవ్ర సమస్యగా ఆ దేశానికి మారుతుంది. అటువంటి పరిస్థితుల్లో కూడా నయా

> నిజానికి విదేశీ చెల్లింపులలో లోటు పెరగడం అనేది మొదట చాలా స్వల్ప మోతాదులోనే ఉంటుంది. అది ఉన్నట్టుండి ఒక్కసారి అమాంతం భారీ లోటుగా పెరిగిపోవడం అనేది ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి పుణ్యమే. ఉన్నట్టుండి ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి ఆ దేశం నుండి ఉడాయించగానే విదేశీ చెల్లింపుల లోటు అమాంతం విపరీతంగా పెరిగిపోయి దానినుండి బయటపడడానికి ఆ దేశ ప్రభుత్వం ఐఎంఎఫ్ ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకుపోతుంది. ఆర్థిక వృద్ధిలో అద్భుతాలు సాధించిన దేశాలు ఉన్నట్టుండి బిచ్చమెత్తుకునే స్థితికి దిగజారిపోవడం ఇందువలనే జరుగుతుంది.

ఉదారవాదులు, స్వేచ్ఛామార్కెట్ వాదులు చెప్పినట్టు పరిస్థితులను మార్కెట్ శక్తులకే విడిచిపెడితే ఇక ఆ దేశంలో పరిస్థితి ఎన్నటికీ మామూలు స్థితికి రాదు. అప్పుడే ఆ దేశాల ప్రభుత్వాలు ఐఎంఎఫ్ వంటి సంస్థలను ఆశ్రయిస్తాయి. అక్కడినుండి లభించే రుణంతో విదేశీ చెల్లింపుల లోటు సమస్యను అధిగమించవచ్చునన్న అంచనాలు ఏర్పడగానే ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి అక్కడినుండి బయటకు పోవాలన్న ప్రయత్నాన్ని విరమించుకుంటుంది. ఎందుకంటే ఆ రుణం తోడ్పాటుతో ఆ దేశపు కరెన్సీ మారకపు రేటు పడిపోకుండా నిలబడుతుంది అన్న అంచనాకి వస్తుంది. అయితే అ రుణానికి బదులుగా ఐఎంఎఫ్ చాలా భారీ మూల్యాన్నే కోరుతుంది. సంక్షేమ కార్యక్రమాలకి చేసే ఖర్చు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలని, ప్రభుత్వ రంగ ఆస్తులను విదేశీయులకు అప్పగించాలని - ఇలా ఉంటాయి ఐఎం ఎఫ్ షరతులు.

నిజానికి విదేశీ చెల్లింపులలో లోటు పెరగడం అనేది మొదట చాలా స్వల్ప మోతాదులోనే ఉంటుంది. అది ఉన్నట్టుండి ఒక్కసారి అమాంతం భారీ లోటుగా పెరిగిపోవడం అనేది ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి పుణ్యమే. ఉన్నట్టుండి ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి ఆ దేశం నుండి ఉడాయించగానే విదేశీ చెల్లింపుల లోటు అమాంతం విపరీతంగా పెరిగిపోయి దానినుండి బయటపడడానికి ఆ దేశ ప్రభుత్వం ఐఎంఎఫ్ ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకుపోతుంది. ఆర్థిక వృద్ధిలో అద్భుతాలు సాధించిన దేశాలు ఉన్నట్టుండి బిచ్చమెత్తుకునే స్థితికి దిగజారిపోవడం ఇందువలనే జరుగుతుంది. ఎగుమతులమీద ఆధారపడి సాధించే ఆర్థిక వృద్ధి పైకి ఒక విజయంలా కనిపించినా, ఒక్క దెబ్బకి అదంతా మటుమాయం అయిపోయే ప్రమాదం ఉంది. ఎందుకంటే, ఆ వృద్ధి అంతా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి దయ మీద ఆధారపడి ఉంటుంది. ఆ ద్రవ్య పెట్టుబడి దురాశకే ఆ వృద్ధి కాస్తా బలైపోతుంది కూడా.

రెండు ప్రపంచ యుద్ధాల నడుమ కాలంలో వచ్చిన అనుభవాలతో ఎగుమతులపై ఆధారపడి ఆర్థికవృద్ధి సాధించాలన్న వ్యూహాన్ని చాలా దేశాలు విడిచిపెట్టాయి. నయా ఉదారవాద విధానాలు ముందుకొచ్చాక ఆ నాడు విడిచిపెట్టిన వ్యూహమే మళ్ళీ ముందుకొచ్చింది. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరొకసారి సంక్షోభంలో చిక్కుకుంది. అందుచేత ఈ వ్యూహానికి కాలం చెల్లే సమయం దగ్గరపడింది.

(స్వేచ్ఛానుసరణ)

రిపోర్టర్స్ డైరీ

ఇనుప గుగ్గిళ్లు...

తెలుగు రాష్ట్రాలు కళలకు పుట్టినిండ్లు. ఇక్కడ కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు కొదవ లేదు. ఆనాటి ఆదికవి నన్నయ భట్టారకుడి నుండి మొన్నటి నన్నె చోడుడు, నిన్నటి సినారే, నేటి సుద్దాల అశోక్ తేజ, చంద్రబోస్ వరకూ వేలాది మంది కవులు, రచయితలు తమ కావ్యాలు, రచనలు, పాటలతో తెలుగు భాషను సుసంపన్నం చేశారు. తద్వారా భాషాభిమానులను వారు సాహిత్యామృతంలో ఓలలాడించారు. ప్రస్తుత యువకవుల్లో కూడా పలువురు నిశిత పరిశీలన, లోతైన అధ్యయనం చేసి రాస్తున్న కవితలు, సంకలనాలు కూడా అబ్బురపరుస్తున్నాయి. ఇదే సమయంలో 'నేను కవిని కానన్న వాణ్ని కత్తితో పొడుస్తాను... రచయితను కానన్న వాణ్ని రాయెత్తి కొడతాను...' అనే తరహాలో అనేక మంది కవిగా అనిపించుకోవటమే.. పత్రికల్లో తమ ఫొటోలు, వార్తలు రావటమే లక్ష్యంగా టన్నుల కొద్ది 'ఇనుప గుగ్గిళ్లను వండి వడ్డించి శ్రోతల మీదికి, వీక్షకుల మీదికి వదులుతున్నారు. దీంతో వాటిని విన్న వాళ్లకు, ఆ 'మహత్తర కవితా గానాన్ని' కళ్లారా చూసిన వాళ్లకు ఒక చెవిలోంచి రక్తం, మరో చెవిలోంచి చీము కారి... సొమ్మసిల్లి పడిపోతున్నారనేది పెద్దపెద్ద కవులే చెబుతున్న మాట. మండలాలు, జిల్లాల్లోనే కాదు, హైదరాబాద్‌లో పేరెన్నికగన్న పెద్ద పెద్ద ఆడిటోరియాల్లోనూ ఇదే పరిస్థితి కనబడుతోందని వారు వాపోతున్నారు. ఇంకోవైపు 'నేను లేస్తే మనిషిని కాదు...' అన్నట్టు సదరు కవి పుంగవులు... మైకు పట్టుకుంటే వదలకుండా అదే పనిగా, వరద ప్రవాహంలా కవితలు దంచి కొడుతుంటే... ఏం చేయాలో అర్థంగాక బిక్కచిక్కిపోతున్నారు అమయాక శ్రోతలు. ఈ క్రమంలో ఇటీవల ఒక కవి సమ్మేళనానికి హాజరైన ముఖ్య అతిథి... అక్కడికి హాజరైన కవుల సంఖ్యను చూసి, బేజారై... 'నాకు ఇప్పుడే ఒక ఫోన్ కాల్ వచ్చింది.. అర్జెంటు పని ఉంది.. మళ్లీ వస్తా....' అంటూ అక్కడి నుంచి చల్లగా జారుకున్నారట. అలా జారుకోవటం ద్వారా తాను బతికిపోయానంటూ చెప్పటంతో అక్కడున్న వారందరూ ఘొల్లుమన్నారు.

-బి.వి.యన్.పద్మరాజు

ఇదేం... సం'దేశం'?

సినిమా అనేది ఒక పెద్ద మాధ్యమం. అది మంచైనా, చెడైనా ప్రజలను అత్యంత ఎక్కువగా ప్రభావితం చేసే శక్తి దానికుంటుంది. ఈ నేపథ్యంలో ఒక సినిమా బాగుందా..? లేదా..? అనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవటం సహజం. సదరు కథా నాయకుడు లేదా నాయిక, దర్శకుడి అభిమానులు సినిమా గురించి ఒక రకంగా చెబితే... ఆ అభిమానగణంలో లేని వారు మరో రకంగా కామెంట్లు చేస్తుంటారు. తటస్థంగా ఉండే ప్రేక్షకులు సైతం తమదైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయటం పరిపాటి. కానీ ఈ మధ్య కాలంలో సినిమాలోని కథాంశం, అందులోని మంచీ, చెడులతో సంబంధం లేకుండా ఒక మతానికి చెందిన దర్శకుడు లేదా హీరో చిత్రమైతే అది బాగున్నా... చెత్తగా ఉందని చెప్పటం, ఒకవేళ బాగోలేకపోయినా తమ మతానికో లేదా వర్గానికో చెందిన వారు తీశారు కాబట్టి... 'ఆహా, ఓహో' అంటూ డబ్బా కొట్టటం చాలా మందికి ఫ్యాషనై పోయింది. మొన్నటి వరకూ ఉత్తర భారతానికే పరిమితమైన ఈ పిచ్చి... ఇప్పుడు దక్షిణాదికి, అందునా తెలంగాణకు పాకటం ఆందోళనాకరం. తాజాగా ఓ పురాణ గాథతో రూపొందిన ఒక అగ్రనటుడి సినిమా బాగోలేదన్నందుకు హైదరాబాద్‌లో ఓ వ్యక్తిని చితకబాదిన ఘటన విస్తుబోయేలా చేసింది. ఇలాంటి చర్యలతో మనం దేశానికి ఎలాంటి సందేశమిస్తున్నామో అర్థం కావటం లేదు.

-కేఎన్ హరి

నీ రాక కోసం...

పై శీర్షిక చూసి, ఇదేదో పాత సినిమాలోని పాటనుకునేరు. ఇది పాట కానే కాదు. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రాలోని జనాలందరూ, ముఖ్యంగా రైతులు ఆకాశం వైపు చూసి... ఇదే రీతిన గుబులైపోతున్నరు. ఈనెల మొదటి వారంలో తొంగి చూడాల్సిన రుతు పవనాలు... ఇప్పటిదాకా రాకుండా ముఖం చాటేశాయి. ఫలితంగా మే నెలకు మించిన ఎండలు జూన్‌లోనూ కొనసాగుతున్నాయి. ఆ కారణంగా విత్తనాలు విత్తాల్సిన అన్నదాతలు... తొలకరి పలకరింపు కోసం కండ్లు కాయలు కాచేలాగా ఎదురు చూస్తున్నారు. ఇకనైనా రుతుపవనాలు తమ దోబూచులాటను ఆపి... కరుణించాలని కోరుకుందాం.


-ఎస్.వెంకన్న

విద్యపై రాష్ట్రాల హక్కులను లాక్కుంటున్న కేంద్రం


ఆర్.ఎల్.మూర్తి
8247672658

దేశ భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధం విద్య. అలాంటి ప్రాధాన్యత కలిగిన విద్యారంగంలో మార్పులు అవసరమైతే గనుక అనేక చర్చలు జరగాలి. సమావేశాలు నిర్వహించాలి. విద్యావేత్తల సలహాలు తీసుకోవాలి. కానీ అవేమి లేకుండానే 'కరోనా' కాలంలో గుట్టుచప్పుడు కాకుండా ఏకపక్షంగా తీసుకొచ్చింది ఏదైనా ఉందంటే అది 'నూతన జాతీయ విద్యావిధానం'. 2020 జూలై 29న మంత్రిమండలి ఆమోదంతో ఇది అమల్లోకి వచ్చింది. గడచిన 34 సంవత్సరాల కాలంలో ఇది మూడవది. అంతకు ముందు 1968, 1986లో రెండు జాతీయ విద్యావిధానాలు అమలయ్యాయి. ఈ విధానం తీసుకురావడం పట్ల ఎవరికి పెద్దగా భిన్న అభిప్రాయాలు లేకపోవచ్చు కానీ ఈ విద్యావిధానంలోని అంశాల పట్లనే తీవ్ర వ్యతిరేకత కనబడుతున్నది. ఏ రాష్ట్రాన్ని కూడా సంప్రదించకుండా ఏకపక్షంగా ఈ విధానాన్ని తీసుకురావడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేశ సమగ్రతకు, సుస్థిరతకు, భావితరాల భవిష్యత్తుకు ఫెడరల్ వ్యవస్థ బలమైన పునాది వేస్తుందనేది వాస్తవం. కానీ బీజేపీ ప్రభుత్వ విధానాల వలన ఫెడరల్ వ్యవస్థ బలహీనపడుతోంది. ఇది ఆందోళన కలిగించే అంశం. ఇప్పటికే గవర్నర్ల జోక్యం, స్వతంత్ర సంస్థలతో రాజకీయ కక్ష సాధింపు చర్యలు సమైక్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నాయి. ఉమ్మడి జాబితాలో ఉన్న అం శాలపై కేంద్రమే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుంది. దానికి ఉదాహరణ కూడా మన కండ్ల ముందు కనిపిస్తున్నది. అదే 'నూతన జాతీయ విద్యా విధానం'.

నూతన జాతీయ విద్యతో దేశ భవిష్యత్ మారనున్నదని, నవభారత్ నిర్మాణం అవుతుందని గొప్పలు చెపుతున్నా పాలకులకు పార్లమెంట్‌లో ఎందుకు చర్చపెట్టలేదనేది ప్రశ్న? ఏ కొత్త విద్య విధానం తీసుకొచ్చినా అప్పుడున్న ప్రభుత్వాలు తన అనుకూల అంశాలు దానిలో ఎంతోకొంత ఉంటాయనేది వాస్తవమే. దీనికి భిన్నంగా ఈ నూతన జాతీయ విద్యావిధానం మాత్రం పూర్తిగా రాజ్యాంగం మౌలిక స్వభావానికి విరుద్ధంగా ఉందనేది తేటతెల్లమవుతుంది. రాజ్యాంగం ఉపోద్ఘాతంలో ఉన్న లౌకిక, సామ్యవాద అంశాలనే పరిగణలోకి తీసుకోలేదు. వీటిపై ఇప్పటికే అనేక బీజేపీ పాలిత రాష్ట్రాలలో, విద్యారంగంలో లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తూ క్లాస్‌రూమ్‌లో మతాల పేరు మీద విద్యార్థుల్లో విభజన తీసుకొచ్చారు. కర్నాటక రాష్ట్రంలో హిజాబ్ ధరించిన అమ్మాయిలు పాఠశాలకు, కళాశాలకు రావొద్దనే ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంపై దేశవ్యాప్తంగా ఆందోళనలో జరిగాయి. వీటితోపాటు మైనార్టీ మతస్తులను ద్వేషించాలి అనే విధంగా ప్రశ్నలు కూడా ముందుకొస్తున్నాయి. ఉదాహరణకు గతంలో సీబీఎస్సీ ప్రశ్నపత్రంలో ఒక మసీదును కూల్చడానికి ఎనిమిది మంది కరసేవకులు అవసరమైతే పది మసీదులను కూల్చాలంటే ఎంతమంది కరసేవకులు అవసరమనే ప్రశ్నలు అడిగారు. ఇవి మత విద్వేషాలు రెచ్చగొట్టే అంశాలు కావా? ఇలాంటివి విద్యార్థుల మెదళ్లోకి ఎక్కించం ఎంతవరకు సమంజసం? పూర్తిగా సైంటిఫిక్ టెంపర్‌లేని అంశాలకు ప్రాధాన్యతనిస్తూ డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం, ప్రజాస్వామ్యం, మొఘల్ పరిపాలనతో పాటు భగత్‌సింగ్, గాంధీజీ, అంబేద్కర్, పూలే, బసవన్న లాంటి మహనీయుల చరిత్రలను కూడా పూర్తిగా తొలగిస్తున్నారు. ఉన్నవాటిలో నూ వక్రీకరణ చేస్తున్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వాళ్లకు లొంగిపోయిన సావర్కర్ అసలైన స్వాతంత్ర్య యోధుడిగా పాఠ్యాంశాల్లో అతని చరిత్రను పెడుతున్నారు. యోగా, జ్యోతిష్యం, కర్మశాస్త్రం, భూత వైద్య శాస్త్రాలను విశ్వవిద్యాయాల్లో కోర్సులుగా ప్రవేశపెడుతున్నారు.



విద్య అనేది మొదట్లో రాష్ట్రాల పరిధిలో ఉండేది అయితే 1976 సంవత్సరం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలోకి చేర్చారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగం పట్ల కనీసం రాష్ట్రాలను సంప్ర దించలేదు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అధికార బలంతో సమైక్యస్ఫూర్తిని దెబ్బతీస్తూ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు గట్టిగానే వ్యతి రేకిస్తున్నాయి. ఈ నూతన జాతీయ విద్యావిధానంపై కొన్ని రాష్ట్రాలు ఇప్పటికీ ఏ నిర్ణయాన్ని ప్రకటించలేదు.రేపు ఎన్ ఈపి అమలు చేయని, వ్యతిరేకిస్తున్న రాష్ట్రాలకు నిధుల కోత కూడా విధిస్తారు. స్వయం ప్రతిపత్తితో కూడిన యూజీసీ లాంటి సంస్థలు రేపు ఉండవు గనుక బీజేపీ పాలిత ప్రాంతాల పట్ల చూపే ప్రేమ ఇతర రాష్ట్రాలపై ఉండదనేది స్పష్టం. ఇప్పటికే వివిధ జాతీయ స్థాయి పరీక్షలలో కేవలం హిందీ, ఇంగ్లీషులోనే కాకుండా ప్రాంతీయ స్థాయి భాషలో కూడా పరీక్షలు నిర్వహించాలనే డిమాండ్ ఉంది. కానీ ఎన్ఈపీలో కేవలం హిందీ, సంస్కృతానికి ప్రాధాన్యత ఇచ్చి ఇతర భాషల ప్రాధాన్యతను తగ్గిస్తుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది.అసలు జాతీయ స్థాయిలో కామన్‌విద్య లేనప్పుడు కామన్ పరీక్షలు ఎలా పెడతారనేది ప్రశ్న. జాతీయస్థాయి పరీక్షలు నిర్వ హిస్తున్న సంస్థ ఎన్‌టీఏ. ఈ సంస్థకు ఎలాంటి శాస్త్రీయత ఉంది అనేది ఆలోచించాలి. రేపు జరగబోయే ప్రతి జాతీయ స్థాయి పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహించనున్నది. రేపు రాష్ట్రాలను సంప్రదించకుండానే దేశంలో ఎక్కడైనా పాఠశాలలు కళాశాలలో ఏర్పాటు చేయవచ్చునే నిర్ణయం అమలు చేయనున్నారు. డిగ్రీ కోర్స్ చదవాలంటే కూడా జాతీయ స్థాయిలో ఎన్‌టీఏ నిర్వహించే పరీక్షలో అర్హత సాధించే నిర్ణయాలు అమలు కాబోతున్నాయి. కోర్స్ కూడా నాలుగు సంవత్సరాలు చేసే ప్రయత్నం జరుగుతున్నది.

> ఇప్పటికే మన చదవులు అంతంతమాత్రమే. ఇలాంటి విధానాలు తీసుకొస్తే గ్రామీణ,పేద వర్గాలు ఉన్నత విద్యకు మరింత దూరమయ్యే అవకాశం ఎక్కువ. దీంతో పాటు యూజీసీ స్థానంలో వస్తున్న హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, బోర్డ్ ఆఫ్ గవర్నర్ వ్యవస్థలు భవిష్యత్‌లో రాష్ట్రాల మొరను పట్టించుకోవుగాక పట్టించుకోవు. నేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్ కమిటీలో రాష్ట్రాల భాగస్వామ్యానికి తగిన ప్రాధాన్యతనూ ఇవ్వదు. విద్యా రంగాన్ని పూర్తిగా తమ కంట్రోల్‌లో పెట్టుకుంటూ దేశ ప్రగతిని నిరోధిస్తుంది. రాష్ట్రాల ప్రాధాన్యతను హరిస్తూ, సమైఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టులాంటి ఈ విద్యావిధానానికి వ్యతిరేకంగా రాష్ట్రాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఇప్పటికే మన చదవులు అంతంతమాత్రమే. ఇలాంటి విధానాలు తీసుకొస్తే గ్రామీణ,పేద వర్గాలు ఉన్నత విద్యకు దూరమయ్యే అవకాశం మరింత ఎక్కువ. దీంతో పాటు యూజీసీ స్థానంలో వస్తున్న హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, బోర్డ్ ఆఫ్ గవర్నర్ వ్యవస్థలు భవిష్యత్‌లో రాష్ట్రాల మొరను పట్టించుకోవుగాక పట్టించుకోవు. నేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్ కమిటీలో రాష్ట్రాల భాగస్వామ్యానికి తగిన ప్రాధాన్యతనూ ఇవ్వదు. విద్యారంగాన్ని పూర్తిగా తమ కంట్రోల్‌లో పెట్టుకుంటూ దేశ ప్రగతిని నిరోధిస్తుంది. రాష్ట్రాల ప్రాధాన్యతను హరిస్తూ, సమైఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టులాంటి ఈ విద్యావిధానానికి వ్యతిరేకంగా రాష్ట్రాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.



చీకట్లోనూ వెలిగిపోతోంది

జూలై 2016లో హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్ బుర్హాన్‌వనీ హత్య తర్వాత కాశ్మీర్‌లో నిరసనలు వెల్లువెత్తాయి. ఆ సమయంలో ఇన్షా ముస్తాక్ 9వ తరగతి చదువుతుంది. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్‌లోని సెడో గ్రామంలోని తన ఇంటి కిటికీలోంచి చూసింది. భద్రతా బలగాలు ప్రయోగించిన లోహపు గుళికల వడగళ్లు ఆమె కంటి నుంచి దూసుకొని తల నుండి బయటకు వచ్చాయి. ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. మెలకువ వచ్చే సరికి చుట్టూ చిమ్మచీకటి. శాశ్వితంగా చూపు కోల్పోయింది. ఇలా ఆమె ఒక్కతే కాదు. కాశ్మీర్‌లో నిత్యం జరిగే ఇలాంటి సంఘటనలకు ఎంతో మంది అమాయకులు బలవుతున్నారు. అయితే ఈమె మాత్రం కంటి చూపు లేకున్నా లక్ష్యాన్ని విడిచిపెట్టలేదు. పట్టుదలతో చదువుకుంది. ఇటీవల 12వ తరగతి ఫలితాల్లో ఓ మెరుపులా ప్రపంచం ముందుకు వచ్చిన ఆమె పరిచయం నేటి మానవిలో...

అప్పటి వరకు హాయిగా సాగిన ఇన్షా జీవితంలో ఒక్కసారిగా చీకటి మబ్బులు ప్రవేశించాయి. ఎన్నో సవాళ్ళు ఎదుర్కొంది. కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి తనని తాను సిద్ధం చేసుకుంది. ప్రపంచాన్ని చూడలేక పోయినా పట్టుదలతో చదువు కొనసాగించింది. 12వ తరగతి బోర్డు పరీక్షల్లో 73శాతంతో ఉత్తీర్ణత సాధించి తిరిగి వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం 22 ఏండ్ల ఇన్షా సివిల్ సర్వీసెస్ పరీక్షపై తన దృష్టిని కేంద్రీకరించాలని నిర్ణయించుకుంది "మన జీవితంలో చాలా సవాళ్ల ఉండవచ్చు. కానీ మన లక్ష్యాన్ని మనం ఎప్పటికీ వదులుకోకూడదు" అని ఇన్షా తన ఫలితాల తర్వాత చెప్పింది.

ఆసుపత్రుల చుట్టూ తిరిగింది

సంఘటన తర్వాత ఇన్షా నెలల తరబడి ఆసుపత్రుల్లో గడిపింది. అలాగే ట్రామా సెంటర్లలో కూడా తల దాచుకుంది. "ప్రారంభంలో నేను శ్రీ మహారాజా హరి సింగ్ హాస్పిటల్‌లో చికిత్స పొందాను. ఆ తర్వాత నాలుగు నెలల పాటు ఢిల్లీలోని ట్రామా సెంటర్‌కి వెళ్లాను. ముంబైలో కూడా ఒక నెల గడిపాను" అని ఆమె చెప్పింది. ఇప్పుడు ఇన్షా సాధించిన ఫలితాలతో ఆమెకు సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తున్నది. తనలాంటి బాధితులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందంటూ ఎందరో ఆమెను కొనియాడుతున్నారు.

ఏడుస్తూ ఇంటికి వచ్చేదాన్ని

మందు గుండు కంటిని చీల్చుకు పోయినా ఆమె మాత్రం అన్నింటిలో స్థిరంగా ఉంది. తన విద్యను కొనసాగించాలనే ఆసక్తితో DPSలో బ్రెయిలీ, కంప్యూటర్, ఇంగ్లీష్ నేర్చుకోవడం ప్రారంభించింది. "అప్పుడు బ్రెయిలీ నాకు పూర్తిగా కొత్తది. నేర్చుకోవడం చాలా కష్టంగా ఉండేది. దాంతో ఏడుస్తూ ఇంటికి వచ్చేదాన్ని. కానీ ఉపాధ్యాయులు నన్ను ప్రోత్సహించారు. నేర్చుకోవడంలో సహాయం చేసారు" అంటూ ఆమె అప్పటి విషయాలను గుర్తు చేసుకుంది.

వారిని మించిపోయానన్నారు

చూపు కోల్పోయిన తర్వాత కొత్త జీవితాన్ని అలవాటు చేసుకోవడానికి ఇన్షా పోరాటం కొనసాగింది. 2017లో 10వ తరగతి బోర్డు పరీక్షలకు వేరొకరి సహాయంతో హాజరయ్యింది. పదో తరగతి తర్వాత DPSలో చేరింది. 12వ తరగతిలో సోషియాలజీ, ఎడ్యుకేషన్, హిస్టరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇంగ్లీషు సబ్జెక్టులు ఎంపిక చేసుకుని 500కి 367 మార్కులు సాధించింది. "ఫలితాలు ప్రకటించినప్పుడు ఇంకా ఎక్కువ మార్కులు వస్తాయని భావించాను. తక్కువ మార్కులు వచ్చాయని మొదట్లో ఏడ్చాను. కాని కంటి చూపు ఉన్న చాలా మంది విద్యార్థులను నేను మించిపోయానని నా తల్లిదండ్రులు నన్ను ఓదార్చు" అని ఆమె చెప్పింది.



ఆత్మ విశ్వాసం నింపింది

సంఘటన తర్వాత తన ఆశలు సన్నగిల్లిన క్షణాలను గుర్తు చేసుకుంటూ "ప్రారంభంలో నేను నిస్సహాయంగా, ఎలాంటి అధారం లేనిదానిలా ఉన్నాను. అలాంటి సమయంలోనే కంటి చూపు కోల్పోయిన ఓ ఐఏఎస్ అధికారిని కలవడం నాలో ఆత్మ విశ్వాసాన్ని నింపింది. ప్రస్తుతం నేను బ్యాచిలర్స్ చేస్తున్నాను. తర్వాత ఐఏఎస్ కోచింగ్ కోసం వెళ్తాను" చెప్పింది.

నాలో ధైర్యం నింపారు

కుటుంబం ఇన్షాకు పూర్తి మద్దతునిచ్చింది. అన్ని విధాలుగా సహకరించింది. "ఎప్పుడూ ఆశ కోల్పోవద్దని, నేను ఏదైనా చేయగలనని నా వాళ్ళు నాలో ధైర్యం నింపారు. నేనూ అలాగే చేసాను. నా ప్రయాణంలో చాలా సవాళ్లను, సమస్యలను ఎదుర్కొన్నాను. వాటిని జయించాను' అంటూ ఆమె చెప్పింది. 12వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నప్పుడు బ్రెయిలీని మాత్రమే కాకుండా, రికార్డ్ చేసిన ఉపన్యాసాలు కూడా ఉపయోగించింది. "నేను ఉపన్యాసాలను రికార్డ్ చేస్తాను. ల్యాప్‌టాప్‌లో వింటూ వాటిని తయారు చేసుకుంటాను" అన్నది.

చదువులో సాయం చేస్తున్నారు

ఇన్షా 'జమ్మూ కాశ్మీర్ సెంటర్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' నుండి ప్రశంసలు అందుకుంది. ఈ సంస్థ 2018 నుండి విద్యను కొనసాగించడంలో ఆమెకు సహాయం చేస్తున్న ప్రభుత్వేతర సంస్థ. "వారు నాకు పునరావాసం కల్పించారు. నాకు మద్దతు ఇచ్చారు. ముఖ్యంగా నాదిర్ అలీ. వారు నాకు చదువులో ఎల్లప్పుడూ సహాయం చేస్తారు" అంటూ ఆమె ఆ సంస్థ గురించి చెప్పింది. ఒకప్పుడు సహాయకులు లేకుండా కనీసం బయటకు వెళ్లడమే ఇన్షాకు పెద్ద సవాలు. అలాంటి ఆమె తన లక్ష్యాన్ని సాధించడంలో ఎదురయ్యే సవాళ్లన్నింటినీ ఎదుర్కొంటూ అనుకున్న గమ్యాన్ని చేరతానని ఆత్మ విశ్వాసంతో చెబుతుంది.

అనువాదం : సలీమ





గర్భం సమయంలో

ఉద్యోగం చేయాల్సి వస్తే...

తల్లిగా మారడం ప్రతి స్త్రీ జీవితంలో అత్యంత అందమైన క్షణాలే కాదు, సవాలుతో కూడున్నవి కూడా. గర్భం దాల్చిన తర్వాత స్త్రీ మానసికంగా, శారీరకంగా చాలా మార్పులకు లోనవుతుంది. అందువల్ల పని చేయడం అంత సులభం కాదు. అయినప్పటికీ భయపడాల్సిన అవసరం లేదు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి సమస్యలు లేకుండా ఉండొచ్చు. అవేంటంటే...

పౌష్టికాహారం : తల్లి తన బిడ్డకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందివ్వడం చాలా ముఖ్యం. అందుకే గర్భిణులు తీసుకునే ఆహారంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. సమతుల్యమైన, పోషక విలువలున్నదిగా చూసుకోవడం చాలా ముఖ్యం. అందుకు ఆకు కూరలు, తృణధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా తీసుకోవడం కూడా ముఖ్యమే. ఇది శిశువు పెరుగుదలకు తోడ్పడుతుంది. అవకాడో, కాలీఫ్లవర్, నారింజ వంటి ఫోలిక్ యాసిడ్ ఆహారాలను తీసుకోవాలి. జంక్ ఫుడ్, స్ట్రీట్ ఫుడ్, ఉప్పు, పంచదార వంటివి తక్కువ తీసుకోవాలి. మజ్జిగ, తాజా జ్యూస్‌లు మేలు చేస్తాయి.

స్నాక్స్ : ఎక్కువ శాతం మొదటి మూడు నెలలు ఉదయం పూట తలనొప్పి, వికారం సాధారణంగా ఉంటుంది. వికారం తగ్గించడానికి రోజంతా కొద్దికొద్దిగా స్నాక్స్ తీసుకుంటూ ఉండాలి. లంచ్ బాక్స్‌లో సలాడ్, పండ్లు, బిస్కెట్లు ఉండేలా చూసుకోవాలి.

నడక తప్పనిసరి : పనిలో ఉన్నప్పుడు ఎక్కువసేపు అలాగే కూర్చుని ఉండిపోతుంటారు. ఇది మంచిది కాదు. వెన్ను, కాళ్ళ నొప్పికి కారణమవుతుంది. పిండానికి రక్తప్రసరణ తగ్గి శిశువు ఎదుగుదల మందగిస్తుంది.

ప్రయాణాలకు దూరంగా.. : అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు. ఉద్యోగం నిమిత్తం ఎక్కువదూరం ప్రయాణం చేయాల్సి వస్తే వాయిదా వేసుకోవడమో, మరొకరికి బాధ్యత అప్పగించడమో ఉత్తమం. ఒకవేళ ప్రయాణించవలసి వస్తే, కాళ్ళను చాచడానికి వీలుగా ఉండేలా చూసుకోవాలి.

బరువులు ఎత్తవద్దు : గర్భస్థ సమయంలో శారీరక శ్రమని ఎంత తగ్గిస్తే అంత ఉపయోగం. లాగడం, నెట్టడం, ఎత్తడం వంటివి అసలు చేయవద్దు. ఇది ప్రమాదకరం.

విరామం తప్పనిసరి : పనిలో ఉన్నప్పుడు చిన్న విరామం తీసుకోవడం చాలా ముఖ్యం. ప్రతి గంటకు లేచి కొన్ని నిమిషాలు నడవండి. ఇది మీ శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీని వల్ల కాళ్ళ వాపు కూడా తగ్గుతుంది.

ఉద్యోగం చేసే వారు ఈ విధంగా చిన్న చిన్న చిట్కాలు పాటిస్తూ ఉంటే గర్భస్థ శిశువు కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

ఇట్లు చేద్దాం

ఇడ్లీ, దోశలకు వాడే బియ్యాన్ని ముందుగా కొంచెం వేయించి నానబెడితే ఇడ్లీ మెత్తగా, దోశ కరకరలాడుతూ వస్తాయి.



కేంద్రం ఒక్కరికీ ఇల్లివ్వలే...



(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం అక్కడక్కడ డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిందని, కానీ పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొన్న పేదలపై పెట్టిన కేసులు ఎత్తేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు, ఇండ్లు ఇచ్చిన తరువాతే ఇక్కడి అధికార పార్టీ నాయకులు రానున్న ఎన్నికల్లో పోటీలో ఉండాలని సూచించారు. రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న ప్రాంతాల్లో పేదలపై గూండాలు, పోలీసులతో దాడులు చేస్తున్న ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలో సరైన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కొత్తగూడెం జిల్లాలో ఒక్క ఇల్లు అయినా కట్టారేమో చూపించాలన్నారు. పేదలకు ఇల్లు ఇవ్వకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం ఖాయం అన్నారు. పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు పి.ఆశయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, సోషల్ మీడియా నాయకులు జగదీష్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, జీఎంపీఎస్ రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజె రమేష్, కె.బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేశ్, కాలంగి హరికృష్ణ, ఎస్.లక్ష్మి వాణి, బుర్ర వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

గోరంత ఇస్తూ...కొండంత దోచేస్తూ..

(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయ ఉత్పత్తులను కూడా కలుపుకుంటే అన్నదాతలకు ఆర్థికంగా కలిగిన నష్టం మరింత అధికంగానే ఉంటుంది. పీఎం కిసాన్ పథకం కింద ఇచ్చిన మొత్తంతో పోలిస్తే ఈ నష్టం చాలా చాలా ఎక్కువ.

ఎంత నష్టపోతున్నారు?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతు కమిషన్ చేసిన సిఫార్సులు అమలు చేస్తామని 2014లో మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉత్పత్తి వ్యయం కంటే ఎంఎస్‌పీ యాభై శాతం అధికంగా ఉండాలని కమిషన్ సిఫార్సు చేసింది. ఉత్పత్తి వ్యయానికి సంబంధించి మోడీ ప్రభుత్వం వేస్తున్న లెక్కలలో మూలధనపు పెట్టుబడి, అద్దెలు వంటి అనేక ముఖ్యమైన అంశాలను చేర్చలేదు. 2022-23లో బియ్యం, గోధుమల సేకరణకు సంబంధించి ప్రభుత్వం ఎంఎస్‌పీలను ప్రకటించింది. బియ్యం ధర క్వింటాలుకు (110 కిలోలు) రూ.2,040గా నిర్ణయించారు. ఈ ధరకు ప్రభుత్వం 534 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించింది. అంటే రైతులకు అందింది రూ.1.09 లక్షల కోట్లు. స్వామినాథన్ కమిషన్ నివేదిక ప్రకారమైతే క్వింటాలుకు ఎంఎస్‌పీగా రూ.2,708లను నిర్ణయించాలి. ఇదే ధరకు ప్రభుత్వం 534 లక్షల టన్నుల బియ్యాన్ని కొని ఉంటే రైతులకు 1.5 లక్షల కోట్ల రూపాయలు అందేవి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయకపోవడంతో ధాన్యం రైతులు నష్టపోయింది రూ.41 కోట్లు. ఇది కేవలం 2022-23 సంవత్సరానికి సంబంధించిన సమాచారం మాత్రమే. 2015-16 నుండి 2022-23 వరకూ ప్రతి ఏటా ఇలాగే జరిగిందని అనుకుంటే ధాన్యం రైతులు నష్టపోయిన మొత్తం అక్షరాలా రూ.2.37 లక్షల కోట్లు. గోధుమ రైతులు కూడా ఎంఎస్‌పీ తక్కువ ఇవ్వడం వల్ల 2015-16 నుండి 2023-24 మధ్యకాలంలో రూ.58,460 కోట్లు నష్టపోయారు.

బహిరంగ మార్కెట్‌లో మరింత నష్టం

కనీస మద్దతు ధరలు తక్కువగా ఉండడంతో ప్రభుత్వానికి అమ్మడం ఇష్టంలేని రైతులు బహిరంగ మార్కెట్‌లో తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇలాంటి రైతులు ఎంత నష్టపోతున్నారో అంచనా వేయడం కష్టంగా ఉంటోంది. వాస్తవానికి ప్రభుత్వం సేకరించే వ్యవసాయ ఉత్పత్తుల పరిమాణం చాలా తక్కువ. 2022-23లో 1,355.4 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉత్పత్తి

వ్యాపారుల దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

మార్కెట్‌లో ధరలు ఒకేలా ఉండవు. ప్రాంతాలను బట్టి వేర్వేరుగా ఉంటాయి. ఎంఎస్‌పీ తక్కువగా ఉంటే మాత్రం ధరలు ఎక్కడైనా తక్కువగానే ఉంటాయన్నది వాస్తవం.

అయితే అందులో ప్రభుత్వం కొనుగోలు చేసింది కేవలం 534 లక్షల మెట్రిక్ టన్నులే. మొత్తం ఉత్పత్తిలో ఇది 40% మాత్రమే. మిగిలిన నిల్వలలో రైతులు కొంతమేర సొంత అవసరాల కోసం తమ వద్దే ఉంచుకొని మిగిలినది బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. కానీ బహిరంగ మార్కెట్‌లో ఎంఎస్‌పీ కంటే తక్కువకే రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవాల్సి వస్తోంది.

ప్రభుత్వానికే లాభం

ఎంఎస్‌పీని తక్కువగా నిర్ణయించడం వల్ల ప్రభుత్వం లాభపడుతోంది. తన ఆర్థిక వనరులను ఆదా చేసుకుంటోంది. పరోక్షంగా మాత్రం బడా వ్యాపారులకు ప్రయోజనం కలిగిస్తోంది. అదే సమయంలో రైతుల కోసమంటూ పథకాలు ప్రవేశపెట్టి ఎన్నికల ప్రయోజనాలు పొందుతోంది. రైతులకు ప్రభుత్వం నుండి, అలాగే బడా వ్యాపారుల నుండి మెరుగైన ధర లభించేలా చూడాల్సిన బాధ్యత నుండి తప్పుకుంటూ వారిని ఆర్థిక నష్టాల సుడిగుండంలోకి నెడుతోంది.

ఎమ్మెల్యేకాదు... కామపిశాచి...

- బెల్లంపల్లి ఎమ్మెల్యే లైంగికంగా వేధించారు.. అతనిపై కేసు నమోదు చేయాలి
- ఢిల్లీ తెలంగాణ భవన్ లో బాధితురాలి దీక్ష



న్యూఢిల్లీ: తనను లైంగికంగా వేధించిన కామ పిశాచి బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మీద తక్షణమే కేసు నమోదు చేయాలని బాధితురాలు షేజల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడిక్కడ తెలంగాణ భవన్ లో షేజల్ నిరవధిక దీక్షకు దిగారు. న్యాయ దీక్ష జరుగుతుందని షేజల్ అన్నారు. ఆరిజిన్ డైరీ ప్లాంటు నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని చూపించి తమ వద్ద రూ. 30 లక్షలు తీసుకుని మమ్మల్ని కుట్ర పూరితంగా మోసం చేసిన చిన్నయ్యను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 11 నుంచి 13 వరకు తమను కిడ్నాప్ చేసిన ఎమ్మెల్యే, ఆయన అనుయాయులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గరికి రాత్రి సమయంలో వెళ్లాలని తనను బలవంతం చేశారని, అందుకు నిరాకరించడంతో తన మీద, తన తమ్ముడు మీద తప్పుడు కేసులు నమోదు చేసిన సీఐ బాబురావు, ఎస్ఐ ఆంజనేయులు, ఎస్ఐ రాజశేఖర్ లను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలని, వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ 404లో జరిగిన లైంగిక దాడితో పాటు ఎంతో మంది ఆడపిల్లల జీవితాలతో కామ క్రీడలు సాగించిన ఎమ్మెల్యేపై ప్రభుత్వం తక్షణమే విచారణ జరపాలని కోరారు. సీసీటీవీ ఫుటేజ్ ను బయట పెట్టాలని, తెలంగాణ ప్రజలకు ఎమ్మెల్యే చిన్నయ్య నిజ స్వరూపం తెలియజేయాలని అన్నారు. ఎమ్మెల్యే అండతో బెల్లంపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లోనే తమ కారు టైర్లు గాలి తీసి తమను చంపేందుకు ప్రయత్నించారని, సోషల్ మీడియాలో, వాట్సాప్ కాల్స్ లో తనను యాసిడ్ పోసి చంపుతానని బెదిరించిన ఎమ్మెల్యే అనుచరులు సీపతి రమణ, చిల్లరపు సంతోష్, కుమ్మరి పోచన్నా, కోనాంకి కార్తీక్, భీమా గౌడ్, గోలి శివ, సున్నం రాజుల మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ సంస్థ మీద తప్పుడు కేసులు నమోదు చేయడం వల్ల నష్టపోయిన బాధితుల్ని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదుకోవాలని, తమ జీవితాలు రోడ్డుపైకి రావడానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ముస్లింల చరిత్రను చెరిపేయడమే

- పాఠ్య పుస్తకాలలో మార్పులపై మాజీ ప్రొఫెసర్,హిస్టేరియన్ తనికా సర్కార్

న్యూఢిల్లీ : అక్బర్, ఔరంగజేబులపై రూపొందించిన చాప్టర్లను ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాల నుండి తొలగించడం ముస్లింలను సమాజం నుండి తెరమరుగు చేసే ప్రయత్నమేనని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, హిస్టేరియన్ తనికా సర్కార్ అభిప్రాయపడ్డారు. ముస్లిం పేరు ఎక్కడ ఉన్నా దానిని తొలగిస్తున్నారని, ఆ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని హత్యాకాండకు పాల్పడుతున్నారని విమర్శించారు. భారతీయ రాజకీయ, సాంస్కృతిక జీవనం నుండి ముస్లింల భాగస్వామ్యాన్ని పాఠ్య పుస్తకాల నుండి తొలగించడం ఆశ్చర్యమేమీ కాదని టెలిగ్రాఫ్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు.

మధ్యయుగం నాటి ఇస్లామిక్ చరిత్ర పాఠ్య పుస్తకాల నుండి అదృశ్యమైపోయిందని సర్కార్ వ్యాఖ్యానించారు. అక్బర్, జహంగీర్‌లు ఇతర మతాల విశ్వాసాలను గౌరవించారని గుర్తు చేశారు. అయితే భారతీయ చరిత్రలో హిందూ విజయాలు మాత్రమే కన్పించాలని హిందూత్వవాదులు కోరుకుంటున్నారని చెప్పారు. ఆర్ఎస్ఎస్‌కు 38 అనుబంధ సంస్థలు ఉన్నాయని, అందులో బీజేపీ ఒకటని తెలిపారు. ఆ సంస్థలు చరిత్రల్ని సృష్టించి, వాటిని తమ అనుబంధ విభాగాల ద్వారా ప్రచారం చేస్తుంటాయని అన్నారు. ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలలో మార్పులు ఇప్పుడే ప్రారంభమయ్యాయని, మున్ముందు మరెన్నో చరిత్రలను తిరగరాస్తారని చెప్పారు. ఇదంతా వారి అజెండాలో భాగమేనని అన్నారు. ఎన్సీఈఆర్టీ పుస్తకాలలోని భారతీయేతర చారిత్రక సమాచారాన్ని కూడా తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కులు, న్యాయం కోసం జరిగిన విప్లవాలు, ఆందోళనల చరిత్రను కూడా తొలగిస్తున్నారని సర్కార్ చెప్పారు. సానుకూల చారిత్రక విలువలను ధ్వంసం చేయడం, ఆధునిక రాజకీయాలలో కీలక భాగాలుగా ఉన్న కొన్ని విలువలను సైతం కనుమరుగు చేయడం ఈ చర్యల ఉద్దేశమని వివరించారు. గాంధీని హత్య చేసిన వ్యక్తి కులం, సిద్ధాంతం గురించి బయటపెట్టడం వారికి ఇష్టం లేదని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. అదే ముస్లింలను అయితే వేలెత్తి చూపుతారని అన్నారు. గుజరాత్ హింసాకాండ గురించి మాట్లాడుతూ బీబీసీ డాక్యుమెంటరీలో చూపిన వాస్తవాలను, వాటిని ప్రదర్శించిన విద్యార్థులకు విధించిన శిక్షను ప్రస్తావించారు. పాఠ్యాంశాలలో మార్పులపై రచయితలను, సంపాదకులను సంప్రదించామన్న ఎన్సీఈఆర్టీ వాదనపై అడిగిన ప్రశ్నకు సర్కార్ జవాబిస్తూ సహజంగా ఇలాంటి పనులు రహస్యంగా జరుగుతాయని, ఒకవేళ సంప్రదింపులే జరిగి ఉంటే ఈ మార్పులు ఎందుకు అవసరమో చెప్పాల్సి ఉందని అన్నారు.

తమిళనాడును ముంచెత్తిన భారీ వర్షాలు

- ఆరు జిల్లాల్లో స్కూళ్లకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం
- చెన్నైలోని పలు ప్రాంతాలు జలమయం
- పలు విమానాలు దారి మళ్లింపు.. సర్వీసులకు అంతరాయం

చెన్నై : తమిళనాడును భారీ వర్షాలు ముంచెత్తాయి. చెన్నై, పొరుగు జిల్లాల్లో రాత్రిపూట భారీ వర్షాలు కురుస్తుండటంతో తమిళనాడు ప్రభుత్వం చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, వెల్లూరు, రాణిపేట.. ఇలా ఆరు జిల్లాల్లోని పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించింది. సోమవారం ఉదయమూ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం చెన్నైలో నమోదైంది. ఆదివారం రాత్రి చెన్నై అంతటా విస్తారంగా భారీ వర్షాలు కురిశాయి. మీనంబాక్కం ప్రాంతంలో ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి సోమవారం ఉదయం 5.30 గంటల వరకు 137.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలకు చెన్నైలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దోహా, దుబాయ్‌తో సహా దాదాపు 10 విమానాలను బెంగళూరుకు మళ్లించారు. దీంతో ఎయిర్‌పోర్టులో అంతర్జాతీయ విమానాల కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఇక భారీ వర్షాలతో చెన్నై మహానగరానికి నీటినందించే చెంబరంబాక్కమ్ రిజర్వాయర్ ఇన్‌ఫ్లో గణనీయంగా పెరిగింది. 921 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. మంగళవారం వరకు ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. కాంచీపురం, చెంగల్‌పట్టు, కడలూరు, తిరుచ్చి, పెరంబలూరు సహా 13 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

మణిపూర్ హింసపై ప్రధాని మౌనం వీడాలి

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్ పరిణామాలపై ప్రధాని మోడీ మౌనం వీడాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హితవు పలికారు. ఈ అంశంపై స్పందించేందుకు మోడీ సిద్ధంగా ఉండాలని సూచించారు. మణిపూర్‌కు చెందిన పది ప్రతిపక్ష పార్టీల ప్రతినిధి బృందం పాటు ప్రధాని మోడీతో పాటు వివిధ పార్టీల నేతలను కలిసేందుకు ఢిల్లీకి చేరుకుంది. అయితే పది రోజులకుపైగా ఎదురు చూస్తున్నారు. కాని ప్రధాని మోడీ ఇంకా సమయం (అపాయింట్ మెంట్) కేటాయించలేదు. అమెరికా పర్యటనకు వెళ్లే ముందు ఆయన తప్పనిసరిగా ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులను కలవాలని, దాదాపు యాభై రోజులుగా అల్లర్లు జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రి ఎన్ బిరాన్ సింగ్‌కు అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని ఆయా పార్టీల నేతలు విమర్శించారు. బిరాన్ సింగ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడిక్కడ సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం (ఏకేజీ భవన్)లో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, నిలోత్పల్ బసులతో మణిపూర్ ప్రతిపక్ష పార్టీ నేతల బృందం సమావేశం అయింది. అనంతరం సీతారాం ఏచూరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మణిపూర్‌లో పరిస్థితి అత్యంత క్లిష్టంగా కొనసాగుతోందని, అక్కడ శాంతి పునరుద్ధరణే ప్రధాన ప్రాధాన్యతని అన్నారు. సాధారణ పరిస్థితులను నెలకొల్పాలని పేర్కొన్నారు. ఇది మణిపూర్ సమస్య కాదని, దేశ సమస్య అని, అందుకే దీన్ని వెంటనే పరిష్కరించాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతలను కాపాడాలని సూచించారు. మే 3న ప్రారంభమైన ఈ హింసా ఘటనలపై ప్రధాని మోడీ స్పందించలేదని విమర్శించారు. దాదాపు 60,000 మంది శరణార్థి శిబిరాల్లో ఉన్నారన్నారు. మణిపూర్‌లో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వ్యతిరేక దిశలో పయనిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రిని తొలగిస్తేనే శాంతి చర్చలు అర్థవంతంగా ప్రారంభమవుతాయని ఏచూరి అన్నారు. పది రోజులుగా ప్రధాని మోడీ మణిపూర్ రాజకీయ నేతలకు సమయం కేటాయించలేదని, 20 రోజుల తరువాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా మణిపూర్ లో పర్యటించారని, అయితే ఫలితం శూన్యమని అన్నారు. మణిపూర్ ప్రతినిధి బృందాన్ని ప్రధాని మోడీ కలవకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.

వారి అభిప్రాయాలను వినకపోవడం, పరిస్థితి చక్కదిద్దేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. సీపీఐ(ఎం) నేతలను కలిసిన వారిలో మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఇబోబీ సింగ్, పీసీసీ అధ్యక్షుడు కైషామ్ మేఘచంద్ర, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి క్షేత్రమయుమ్ శాంత, సీపీఐ కార్యదర్శి ఎల్ తోయిరన్ సింగ్, జేడీయూ అధ్యక్షుడు కెఎస్‌హెచ్ బిరాన్ సింగ్, ఎన్సీపీ అధ్యక్షుడు సోరం ఇకోయామా సింగ్, టీఎంసీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), ఆప్, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్పీ తదితర పార్టీల నేతలు ఉన్నారు. ప్రధానమంత్రి సమావేశానికి సమయం ఇవ్వకపోతే, తన కార్యాలయానికి వినతిపత్రాన్ని పంపుతానని, ఆపై మీడియాను కలుస్తానని ఇబోబీ సింగ్ చెప్పారు.

26 నుంచి రైతుబంధు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం శుభవార్త అందించింది. వానాకాలం పంట పెట్టుబడి రైతుబంధు నిధులను ఈనెల 26 నుంచి విడుదల చేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఎప్పటిలాగే నేరుగా వారి వారి బ్యాంక్ ఖాతాల్లో నగదును జమ చేయాలనీ అందుకు చర్యలు తీసుకోవాలంటూ ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సోమవారం సీఎం ఆదేశించారు. కాగా... పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసిన అనంతరం, వాటిని పొందిన రైతులకూ రైతు బంధు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కేసీఆర్ ఆదేశించారు.

కేంద్రంలో అధికారంలో ఉండి చర్యలెందుకు తీసుకోలేదు?

- బండి సంజయ్ కు కోదండరెడ్డి సూటి ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న బీజేపీ నేతలు కేంద్రంలో అధికారంలో ఉండి చర్యలెందుకు తీసుకోలేదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.కోదండరెడ్డి ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ టికెట్లను కేసీఆర్ నిర్ణయిస్తారంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించడం దుర్మార్గమంటూ విమర్శించారు. పంట నష్టపోతే... ఆదుకునే బాధ్యత కేంద్రానికి లేదా..? . భువనగిరిలో రైతులకు బేడీలు వేసినప్పుడు....బీజేపీ ఏం చేసింది ? అక్కడ రైతుల భూములు లాక్కుంటుంటే ఏం చేశారు..? అంటూ ప్రశ్నించారు.

ట్రాక్టర్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలిచ్చేందుకు సింగరేణి అంగీకారం

- ఏఎల్సీ వద్ద ఒప్పందం కుదిరింది : ఎస్సీకేఎస్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

సింగరేణిలోని సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు చెల్లించేందుకు యాజమాన్యం ఈ మేరకు అంగీకరించిందనీ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) వద్ద ఒప్పందం జరిగిందని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు తెలిపారు. యాజమాన్యం ఈ మేరకు సర్క్యులర్‌ను విడుదల చేసిందని చెప్పారు. ఇదే విషయంపై సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ), సింగరేణి యాజమాన్యానికి మధ్య ఏఎల్సీ(సెంట్రల్) వద్ద సోమవారం జరిగిన చర్చల్లో స్కిల్డ్ వేతనాలు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని వివరించారు.

ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం

విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా ఇస్తున్న ప్రభుత్వం

- సర్కారు సంస్కరణలతో సత్ఫలితాలు
- 'మన ఊరు–మనబడి'తో మారనున్న బడుల రూపురేఖలు
- నేడు తెలంగాణ విద్యాదినోత్సవం





నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

'రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా సర్కారు చర్యలు తీసుకుంటున్నది. విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా ఇస్తున్నది. విద్యార్థులకు మంచి విద్య, మెరుగైన వసతి, మంచి భోజనం పెట్టాలని, భావితరాలు ఆరోగ్యంగా, ఉన్నతంగా ఎదగాలన్న ఆశయం... ఆలోచనతో ప్రభుత్వం ఉన్నది. విద్యార్థులపై పెట్టే ఖర్చును భావితరం బాగుకోసం పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నది. అందుకే విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నది. విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు కూడా సత్ఫలి తాలనిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ స్థానిక సంస్థలకు చెందిన బడులకు ప్రయివేటు విద్యాసంస్థల నుంచి విద్యా ర్థుల వలసలు పెరుగుతున్నాయి. 2022–23 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది. లక్షకు పైచిలుకు విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ స్కూళ్లలో చేరారు. నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో విద్యార్థుల నమోదు పెరిగింది.'అని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ విద్యా దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నది.

> **నేడు రవీంద్రభారతిలో తెలంగాణ విద్యాదినోత్సవం**
>
> తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యాదినోత్సవం విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రస్థాయి కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీ ంద్ర భారతిలో జరగనుంది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారు. 'మనఊరు– మనబడి' కింద పనులు పూర్తయిన వెయ్యి పాఠశా లల ప్రారంభోత్సవం చేపడతారు. పది వేల గ్రంథాలయాలు, 1,600 డిజిటల్ తరగతి గదులను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి, తొమ్మిదేండ్ల విద్యారంగంలో పాఠశాలల ప్రగతి, విద్యారంగంలో సాధించిన విజయాలు వివరిస్తారు. పాఠ్య, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపడతారు.

విద్యారంగంలో వినూత్న వికాసం

దేశంలోనే అత్యధిక గురుకుల విద్యాలయాలు కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రవ్యాప్తంగా 1,002 గురుకుల పాఠశాలలలో5,99,537 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమా ణాలతో విద్యా బోధన జరుగుతున్నది. అక్కడ చదివే ప్రతి విద్యార్థిపై ఏడాదికి రూ.1.25 లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తున్నది. అన్నిరకాల విద్యాలయాల్లో, హాస్టళ్లలో సన్నబియ్యంతో భోజనం పెడుతూ, ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్నది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధనను ప్రవేశపెట్టింది. రాష్ట్రంలోని 26,815 ప్రభుత్వ పాఠశాలల్లో 23,35,952 మంది పిల్లలు చదువుకుంటున్నారు. సర్వశిక్షా అభియాన్ కింద 44,588 పనులను చేపట్టి 38,182 పనులను పూర్తిచేసింది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్ తగ్గుతూ, రిటెన్షన్ (విద్యా సంవత్సరం చివరి వరకు కొనసాగడం) పెరుగుతున్నదంటూ సర్వశిక్షా అభియాన్ నివేదికలో తెలిపింది.

మూడు దశల్లో మన ఊరు–మనబడి కార్యక్రమం

మూడేండ్లలో, మూడు దశలుగా 26,065 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడులను బలోపేతం చేయడం కోసం రూ.7,289 కోట్లతో మన ఊరు–మన బడి/మన బస్తీ–మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. 12 అంశాలుగా విభజించి మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నది. మొదటి దశలో 2021–22 సంవత్సరానికి 9,123 (35 శాతం) పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, బలోపేతం కోసం రూ.3,497.62 కోట్ల అంచనా బడ్జెట్‌తో పనులు చేపట్టింది.

ఇంటర్ విద్యలో ప్రగతి

ఇంటర్మీడియట్ విద్యాశాఖ చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఏటా 10 శాతం విద్యార్థుల సామర్థ్యం పెరుగుతున్నది. 2015–16 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థుల నుంచి ఎలాంటి ట్యూషన్ ఫీజును వసూలు చేయకుండా ప్రభుత్వం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నది. విద్యార్థులు, కళాశాల సిబ్బంది హాజరును పర్యవేక్షించేందుకు సీసీ కెమరాలు, బయో మెట్రిక్ మెషీన్‌లను ప్రభుత్వం అమర్చింది. పోటీ ప్రపంచంలో పెరుగుతున్న ఒత్తిడితో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రతి జూనియర్ కాలేజీలో స్టూడెంట్ కౌన్సిలర్లను నియమించి విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తున్నది. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 48 కొత్త భవనాలు, 186 అదనపు తరగతి గదులు, 267 ప్రహరీ గోడలు, 350 ఆర్వో ప్లాంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా 18 కొత్త భవనాలు, 14 అదనపు తరగతులు, నాలుగు ప్రహరీ గోడలను చేపట్టింది.

ఉన్నత విద్యాశాఖ అభివృద్ధి

ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో విద్యార్థుల నమోదుకు సంబంధించి తెలంగాణ స్థూల నమోదు నిష్పత్తి 36.2. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల కారణంగా ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలు ఆశించిన స్థాయిలో పెరిగాయి. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఉండేలా ఉన్నత విద్యాశాఖ చర్యలు చేపట్టింది. 34 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించింది. పారదర్శకంగా డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను చేపట్టేందుకు 2016–17 విద్యా సంవత్సరంలో ఉన్నత విద్యాశాఖ డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ ఆఫ్ తెలంగాణ (దోస్త్) విధానాన్ని ప్రవేశపెట్టింది. విద్యార్థులకు సబ్జెక్టుల ఎంపికలో విస్తృత పరిధిని కల్పించేందుకు "ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్), బకెట్ పద్ధతిని ప్రవేశపెట్టింది. కోర్సుల రీడిజైన్‌తో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలు 68 శాతం పెరిగాయి. విద్యారంగంలో వెనుకబడిన జిల్లాల్లో ఏడు మోడల్ డిగ్రీ కాలేజీలను స్థాపించింది. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు 450 ఉన్న అధ్యాపకుల సంఖ్య ఈ ఏడాది మార్చి 31 నాటికి 1,940కి పెరిగింది. 2019–20 విద్యాసంవత్సరంలో 96 కాలేజీలకు ఐఎస్‌వో సర్టిఫికెట్ లభించింది.

సాంకేతిక విద్యలో ప్రగతి

తెలంగాణ ఆవిర్భావం తర్వాత సాంకేతిక విద్యాశాఖ అవసరాల కోసం రూ.127.33 కోట్ల ఖర్చుతో 17 కొత్త భవనాలను ప్రభుత్వం నిర్మించింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 12 కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను స్థాపించింది. ప్రభుత్వ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య 10,760 నుంచి 12,300కు పెరిగింది. 390 మంది కాంట్రాక్టు లెక్చరర్లు, 129 మంది కాంట్రాక్టు వర్క్‌షాప్ అటెండెంట్లను రెగ్యులరైజ్ చేసింది. ఎమర్జింగ్ టెక్నాలజీలుగా ఆదరణ పొందుతున్న ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎంఎల్ (మెషిన్ లెర్నింగ్), సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎల్ఓటి, సీఎస్ఐటి, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, నెట్‌వర్క్ కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్స్ కోర్సులను రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశపెట్టింది. సిరిసిల్లా, వనపర్తిలో జేఎన్టీయూ కాలేజీలను స్థాపించింది. 2021–22 విద్యాసంవత్సరంలో సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌ని ఏర్పాటు చేసింది.

బడుల సమాచారం ఇక ట్యాబ్‌లో నిక్షిప్తం..!

పాఠశాలల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు

- రాష్ట్రవ్యాప్తంగా 19800 ట్యాబ్‌ల పంపిణీ
- విద్యా దినోత్సవం సందర్భంగా నేడు హెచ్‌ఎంలకు అందజేత

నవతెలంగాణ–సిటీబ్యూరో

సర్కారు పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే ప్రభుత్వ బడుల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు "మన ఊరు–మన బడి" పథకాన్ని ప్రవేశపెట్టి కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తున్నది. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాల సమస్త సమాచారాన్ని ట్యాబ్‌ల్లో నిక్షిప్తం చేసేలా చర్యలు తీసుకుంటున్నది. దీంట్లో భాగంగా బడుల్లోని ప్రగతి, విద్యార్థుల అడ్మీషన్లు, టీసీల జారీ, మార్కుల వివరాల నమోదు, ఉపాధ్యాయుల సమాచారం, మన బస్తీ, మన ఊరు–మన బడి పనుల పురోగతి, ఆదాయ వ్యయాలు, మధ్యాహ్న భోజనం, పేరెంట్స్ మీటింగ్‌ల నిర్వహణ తదితర వివరాలను పక్కాగా.. పారదర్శకంగా చేపట్టాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 18,818 స్కూళ్లకుగాను 19,800 ట్యాబ్‌లను పంపిణీకి చర్యలు చేపట్టింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించనున్న విద్యా దినోత్సవం సందర్భంగా ఇప్పటికే ఆయా జిల్లాలల విద్యాశాఖ కార్యాలయాలకు చేరిన ట్యాబ్‌లను హెచ్‌ఎంలకు అందజేస్తారు. గ్రేటర్‌లోని మూడు జిల్లాలతోపాటు రాష్ట్రంలోని ఎంపిక చేసిన 18,818 పాఠశాలలకు 19,800 ట్యాబ్‌ల పంపిణీకి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ జిల్లాలో 494 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు 611 ట్యాబ్‌లు, మేడ్చల్‌లో 381 స్కూళ్లకు 477, రంగారెడ్డిలో 945 పాఠశాలలకు 1058 ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నారు. ట్యాబ్‌లు ఇప్పటికే ఆయా జిల్లాల డీఈవో ఆఫీస్‌లకు చేరుకోగా.. విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రధానోపాధ్యాయులకు అందిస్తారు. తొలుత ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో దీనిని అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకోసం 10–150 విద్యార్థులున్న బడులకు ఒక ట్యాబ్, 150 కంటే ఎక్కువ ఉంటే మరో ట్యాబ్‌ను అదనంగా ఇవ్వనున్నారు. ట్యాబ్‌ల పంపిణీదారు(మెట్రో కేర్ కంప్యూటర్ ప్రయివేట్ లిమిటెడ్) విద్యాశాఖకు సంబంధించిన అన్ని యాప్‌లను నిక్షిప్తం చేశారు. అనంతరం ట్యాబ్‌ల వినియోగంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. మధ్యాహ్న భోజన పథకం, బాలబాలికల వివరాలు, 'తొలిమెట్టు'లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, మన ఊరు–మన బడి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఐఎస్ఎంఎస్ పోర్టల్, చైల్డ్ ఇన్ఫో తదితర పూర్తి సమాచారాన్ని ట్యాబ్‌లలో పొందుపర్చనున్నారు.

ఏ రోజుకారోజు యాప్‌లో నమోదు

రాష్ట్రంలోని సీఆర్పీలు ప్రస్తుతం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, విద్యార్థుల ప్రగతి, విద్యార్థుల ప్రవేశాలు, టీసీల జారీ, మార్కుల వివరాల నమోదు, ఉపాధ్యాయుల సమాచారం, మన ఊరు–మనబడి పనుల పురోగతి, ఆదాయ వ్యయాలు, మధ్యాహ్న భోజనం, పేరెంట్స్ మీటింగ్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఎఫ్ఎల్ఎన్ అమలు తదితర వివరాలను హెచ్‌ఎంల నుంచి మాన్యువల్‌గా సేకరించి వారానికోసారి స్మార్ట్ ఫోన్ల ద్వారా సంబంధిత యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ సమయంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యేవి. ట్యాబ్‌లను పంపిణీ చేసిన తర్వాత ఆ సమస్య ఉండదు. హెచ్‌ఎంలు ప్రతిరోజూ సమాచారాన్ని, ప్రగతి వివరాలను ట్యాబ్‌లలో నమోదు చేసి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు సమాచారాన్ని చేరవేసే అవకాశం ఉంటుంది.

డిజిటల్ బోధనకు ట్యాబ్‌ల వినియోగం

పుస్తకం చదువుతూ పాఠం చెప్పేదానికంటే ట్యాబ్‌లలో బొమ్మలను చూపిస్తూ పాఠం చెబితే విద్యార్థులు త్వరగా అర్థం చేసుకుంటారు. అందుకే విద్యాశాఖ అధికారులు ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు ఉన్న పుస్తకాలను ఇంటర్నెట్‌లో ఉంచారు. ట్యాబ్‌లో ఇంటర్నెట్ ఆన్‌చేసి విద్యార్థులకు పాఠాలు బోధించడానికి అవకాశం కలుగుతుంది. అంటే డిజిటల్ బోధనకు కూడా ట్యాబ్‌లను వినియోగించుకోవచ్చు. ట్యాబ్‌ల పంపిణీతో ప్రధానోపాధ్యాయులకు పేపర్ వర్క్ తగ్గడంతో పాటు నమోదు చేసిన సమాచారం ఎప్పుడంటే అప్పుడు చూసుకునే అవకాశం కలుగుతుంది.

దశలవారీగా కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ

- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన విద్యాశాఖ

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న మరికొంత మంది అధ్యాపకులను దశలవారీగా క్రమబద్ధీకరించాలని సర్కారు భావిస్తున్నది. త్వరలోనే వారిని క్రమబద్ధీకరించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపించారు. మే, జూన్‌లో ఇంటర్, పాలిటెక్నిక్, కళాశాల విద్యలో 3,897 మంది కాంట్రాక్టు అధ్యాపకులను ప్రభుత్వం క్రమబద్ధీకరించిన విషయం తెలిసిందే. దీంతో వారంతా రెగ్యులర్ అధ్యాపకులయ్యారు. ఇంకోవైపు సరైన అర్హతలు లేని కారణంగా కొంత మంది కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించలేదు. అందులో కొంత మంది ఇతర రాష్ట్రాల్లోని దూరవిద్యలో చదివినవాళ్లున్నారు. అంతే కాకుండా బయటి రాష్ట్రాల స్టడీ సెంటర్లు రాష్ట్రంలో ఉండగా వాటిల్లో చదివినవారు కూడా ఉన్నారు.

ఏక కాలంలో రూ.లక్షలోపు రుణమాఫీ చేయాలి

సీఎం కేసీఆర్‌కు రైతు సంఘం బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం 2018డిసెంబర్ 13న రైతుల రుణం లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ రుణాన్ని నాలుగు వార్షిక విడతలలో మాఫీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. అయితే దీన్ని ఏకకాలంలోనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు రైతు సంఘం బహిరంగ లేఖ రాసింది. ఆ లేఖను ఎ

ోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాద్ రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్‌శోభన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ 2014ఏప్రిల్1 నుంచి 2018 డిసెంబర్ 11మధ్య రుణం పొందిన వారికి రూ.21,557 కోట్లు మాఫీ చేస్తున్నట్టు ప్రకటించారని తెలిపారు. మొదటి విడతగా రూ.25 వేల లోపు రుణం 5.83 లక్షల మంది రైతులకు రూ.1,198 కోట్లు ఇచ్చి ఒకే విడతగా రుణమాఫీ చేయడంతోపాటు మిగిలిన రుణం నాలుగు విడతలలో మాఫీ చేస్తామని సీఎం ప్రకటించినట్టు గుర్తుచేశారు.

రూ.50 వేల లోపు రుణానికి ప్రభుత్వం నిధులు జమ చేసిందని తెలిపారు. 2018–19 నుంచి 2023–24 వరకు బడ్జెట్లలోగానీ, సవరించిన బడ్జెట్లతో సహా రూ.16,261 కోట్లు కేటాయించడం జరిగిందని, ప్రభుత్వం చెప్పిన 5వ విడత 2023–24తో ముగిసిపోతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న రైతుల రుణమాఫీ బాకీని ఒకే విడతగా ప్రభుత్వం విడుదల చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని డిమాండ్ చేశారు.

పోరాడితేనే ఇండ్లు.. స్థలాలు

ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలి

- పేదలకు జాగా ఇవ్వరు.. కార్పొరేట్లకు వేల ఎకరాలా..?
- ఎర్రజెండా పోరాట ఫలితమే ఖమ్మం చుట్టుపక్కల నగర్‌లు
- ధర్నాలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని, నాయకులు నున్నా

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



పోరాడితేనే ఇండ్లు, స్థలాలు వస్తాయని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, నాయకులు నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఎర్రజెండాల పోరాట ఫలితంగానే ఖమ్మం చుట్టుపక్కల కొత్త నగర్‌లు ఏర్పాటయ్యాయన్నారు. 2022 నాటికి దేశంలో ఇల్లు లేని పేదలు లేకుండా చేస్తామన్న కేంద్రం ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఇల్లు కట్టించింది లేదన్నారు. సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు రాష్ట్రం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2006లో పెద్ద పోరాటం చేసిన ఫలితంగానే ఇక్కడ ఇండ్ల స్థలాలు వచ్చాయన్నారు. ఇండ్లు లేని వారికి స్థలాలు ఇవ్వాలంటూ ఎనిమిది రోజులపాటు పోరాడిన ఫలితంగానే సర్వే చేసి 6800 మందిని అర్హులుగా నిర్ధారించినట్టు తెలిపారు. ఆందోళనలు, జిల్లా దిగ్బంధం తదితర కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఫలితంగానే వీరిలో కొంతమందికి ఇండ్ల స్థలాలు లభించాయని చెప్పారు.

ఖమ్మంలోని వైయస్సార్ నగర్, కేసీఆర్ నగర్, ఉదయ్ కుమార్ నగర్, రమణ గుట్ట, వికలాంగుల కాలనీ.. ఇలా ఎన్నో నగర్‌లు ఎర్రజెండాల పోరాట ఫలితంగా ఆవిర్భవించాయని చెప్పారు. కార్పొరేట్లు పదెకరాలు అడిగితే 15 ఎకరాలు ఇస్తున్న ప్రభుత్వాలు.. నిరుపేదలకు 125 గజాల ఇండ్ల స్థలం ఇవ్వడానికి వెనకాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 ఏండ్లలో ఎనిమిది వేల మందికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామన్న కేసీఆర్ ప్రభుత్వం 2000 మందికి మాత్రమే ఇచ్చిందన్నారు. గృహ లక్ష్మీ పథకం కింద సొంత స్థలం ఉన్న వారికి రూ. ఐదు లక్షల చొప్పున ఇస్తామని రూ.3 లక్షలకు కుదించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దానిని యథావిధిగా రూ.5 లక్షలుకు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం మరో రూ.10 లక్షలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్లు, లైట్లు అభివృద్ధిలో భాగం కావచ్చు కానీ ప్రతి మనిషి కనీస అవసరాలు తీర్చితేనే నిజమైన అభివృద్ధి అన్నారు. అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.2వేల పెన్షన్‌ను రూ.3వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వారికి వెంటనే పెన్షన్ ఇవ్వాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారు శైలజకు ధర్నా వేదిక వద్ద అందజేశారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇండ్ల స్థలాలు : తహసీల్దారు

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ఖమ్మం అర్బన్ తహసీల్దారు శైలజ హామీ ఇచ్చారు. ధర్నాస్థలి వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడారు. కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ప్రస్తుతం సైట్ క్లోజ్ అయి ఉందని, మీ సేవలో అప్లై చేసుకుంటే సైట్ ఓపెన్ అయ్యాక ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల అంశం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని నివసిస్తున్న పేదలకు 58 జీవో కింద క్రమబద్ధీకరిస్తూ పట్టాలు జారీ చేశామని తెలిపారు. 2014 జూన్‌లోపు నివసిస్తున్న వారికి మొదట్లో పట్టాలిచ్చామని, 2020 వరకు ఇవ్వాలని దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పైఅధికారులకు పంపుతామన్నారు.

సీఐటీయూ రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాది నేని రమేష్, బొంతు రాంబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వై.విక్రమ్, నాయకులు యర్రా శ్రీనివాస్, నవీన్ రెడ్డి, మేకల సంగయ్య, రమ్య, భూక్యా శ్రీనివాస్, ఎంఏ జబ్బార్, బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమశీలి.. త్యాగధనుడు పుచ్చలపల్లి సుందరయ్య

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నంద్యాల నర్సింహారెడ్డి



నవతెలంగాణ-కల్చరల్

సమాజంలో ఉన్న పేద, ధనిక వర్గ భేదాలను రూపు మాపేందుకు ఉద్యమించిన ఉద్యమశీలి, గొప్ప త్యాగధనుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికపై గానసభ నిర్వహణలో శతాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా పుచ్చలపల్లి సుందరయ్య సంస్మరణ సమావేశం సోమవారం జరిగింది. నంద్యాల నర్సింహారెడ్డి పాల్గొని సుందరయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. ఢిల్లీలో పార్లమెంటు సభ్యునిగా సైకిల్‌పై వెళ్లిన సుందరయ్య నిరాడంబరత, ఇతరుల సమస్యల పరిష్కారంలో సహనంతో వ్యవహరించటం కామ్రేడ్‌కు ప్రతీక అన్నారు. కుటుంబం ఉంటే బంధాలతో స్వార్థం పెరుగుతుందన్న ఆలోచనతో సంతానం వద్దనుకున్న త్యాగశీలి సుందరయ్య అని కొనియాడారు. ఆ మహనీయున్ని స్మరించుకొని నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్న గానసభను అభినందించారు. గీత రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ.. సుందరయ్య వేసిన బాటలో సీపీఐ(ఎం), ప్రజాశక్తి పత్రిక సమాజంలో ప్రగతిశీల చైతన్యవంత ఉద్యమాల కోసం పనిచేస్తున్నాయని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదికపై విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్, తిరువాణి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్లివ్వాలి

- గుడిసెవాసులపై నిర్బంధం తగదు: సీఐటీయూ, రైతు సంఘం నేతల డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానం ప్రకారం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు అందించాలనీ, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ సాగర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారిని నిర్బంధంతో ఖాళీ చేయించాలి అనుకోవడం అవివేకమనీ, ఆ పని చేయలేరని అన్నారు. పోలీసు నిర్బంధాన్ని ప్రయోగిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గుడిసెవాసులను పరామర్శించడానికి వెళ్లిన బస్సు యాత్ర నాయకులను పోలీసులు నిర్బంధించడం, బస్సు డ్రైవర్‌ని కొట్టడం వంటి చర్యలను నిరసిస్తూ హైదరాబాద్ సుందరయ్య పార్క్ వద్ద తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారిని వదిలేసి, నిలువ నీడ కోసం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలపై పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగించడం ఆందోళనకరమన్నారు. జీవో నెంబర్ 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారందరికీ పట్టాలు ఇస్తామని ప్రచారం చేస్తున్న ప్రభుత్వం, అందుకు భిన్నంగా గుడిసె వాసులను ఖాళీ చేయించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలిచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదున్నర లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ రమ, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, బొప్పని పద్మ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరి ఆంజనేయులు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్ని ఆస్తులు ఎలా కూడబెట్టారు?

- కొండా మురళి ఓ మోసగాడు....: బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఏం పనులు చేసి అన్ని ఆస్తులు కూడబెట్టారో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండా మురళి తాను చేయని పనులకు బిల్లులు క్లెయిమ్ చేసిన మోసగాడంటూ విమర్శించారు. వరంగల్ అభివద్ధిలో కొండా పాత్ర ఏముందని ప్రశ్నించారు. కొండా సురేఖ, ఆమె కూతురు సంస్కారం లేని భాష మాట్లాడుతున్నారని తెలిపారు. తాను గుండా, హంతకుడినంటూ ఒప్పుకున్న మురళికి నిజంగా దమ్ముంటే పరకాలలో పోటీ చేసి గెలవాలని సవాల్ చేశారు. కొండా భాష మార్చుకోవాలనీ, లేకపోతే తాను నోరు తెరవాల్సి వస్తుందని హెచ్చరించారు.

అది....బీఆర్ఎస్ పార్టీ హారం

మల్లు రవి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన హరిత హారం కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ హారంలా ఉందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఖర్చులతో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ హరిత హారం కోసం ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే దారి పొడవునా ప్రజల సొమ్ముతో పార్టీ కార్యక్రమాలు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వ నిధులతో అడ్డగోలుగా అధికార దుర్వినియోగం చేస్తున్న కేసీఆర్, బీఆర్ఎస్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

పేదలపై అక్రమ కేసులు ఎత్తేయాలి

కమ్యూనిస్టులకు కేసులు, జైలు కొత్త కాదు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి డిమాండ్

నవతెలంగాణ-హయత్‌నగర్



పేదలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటంలో కమ్యూనిస్టులకు కేసులు, జైళ్లు కొత్త కాదని చెప్పారు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో పేదలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ.. సోమవారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సీఐటీయూ హయత్‌నగర్ సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి అధ్యక్షతన ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. ఇల్లు లేని వారందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇవ్వకుండా కేసులు, అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందన్నారు. పెద్దోళ్లకు ప్రభుత్వ భూములను కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం గూడు అవసరమని, తలదాచుకోవడానికి ఇంటి వసతి ఇవ్వాలని అడిగిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు. మహిళలని కూడా చూడకుండా సాహెబ్‌నగర్ కలాన్ గ్రామంలో సీఐ జలంధర్‌రెడ్డి విచక్షణారహితంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, స్థానిక నాయకులు గణేష్ గౌడ్‌తోపాటు 9 మంది మహిళలను అర్ధరాత్రి జడ్జి ముందు ప్రవేశపెట్టి నిర్బంధించడం అన్యాయమైన చర్య అన్నారు. ఈ చర్యను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. సాహెబ్‌నగర్ కలాన్ 71 సర్వే నెంబర్‌లో హయత్‌నగర్ ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది, వారి బంధువులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని భూమిని ఆక్రమించుకున్నారని, స్థానిక ఆర్ఐ భార్య పేరు మీద తప్పుడు రికార్డు సృష్టించి ఇల్లు కట్టుకున్నారని ఆరోపించారు. 71 సర్వే నెంబర్‌లో 60 గజాల భూమిని పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లు కట్టిస్తామని చెప్పి ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి, కార్మిక సంఘం, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ, సీపీఐ(ఎం) నాయకులు తుమ్మల సత్తిరెడ్డి, ఈ.నరసింహ, కిషన్, మహేష్, సీహెచ్.వెంకన్న, ఆలేటి ఎల్లయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.వీరయ్య, కిషన్, సీహెచ్.కృష్ణయ్య, కట్టా శ్రీనివాస్, కొత్త బిక్షపతి గౌడ్, భీమనపల్లి కనకయ్య, సీహెచ్.మల్లేశం, జంగయ్య సుగుణ, పద్మ, ఉప్పలమ్మ యశోద పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి సమరశీల పోరాటం..

- అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి
- నిజామాబాద్‌కు చేరుకున్న జీపు జాతా

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్

ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే సమరశీల పోరాటమే మార్గమని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త జీపు జాతా సోమవారం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా ధర్నాచౌక్‌లో జరిగిన సభలో పి.జయలక్ష్మి మాట్లాడుతూ.. ఐసీడీఎస్ రక్షణ, అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేల సాధన, 45వ ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ సిఫార్సుల ప్రకారం పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు జరపాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్త జీపు జాతా చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ఉద్యమానికి సన్నద్ధం చేయనున్నట్టు చెప్పారు.అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై పనిభారం పెంచుతూ నిత్యం నరకయాతన పెడుతున్నారని, వేతనాలు మాత్రం సరిపడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచారని, మరోవైపు కేంద్ర ప్రభుత్వం 2018లో పెంచిన వేతనాలు అమలు జరపకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అన్నారు. 2022లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీ ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాలని తెలియజేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టుల భర్తీ చేపట్టలేదని, 2017 నుంచి టీఏ, డీఏలు చెల్లించడం లేదని, ఆన్‌లైన్‌లో అనేక యాప్‌లను పెట్టి పనిభారాన్ని పెంచిందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సునీత, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.రమేష్ బాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవగంగు, పి.స్వర్ణ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, నాయకులు పి.చంద్రకళ, మంగాదేవి, శివరాజమ్మ, పి.వాణి. రాజ సులోచన, సూర్య కళ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

జేఏసీ అవశ్యం

టీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాల నిర్ణయం..26న మళ్లీ భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఆర్టీసీలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ)గా ఏర్పడటం అవశ్యమని కార్మిక సంఘాలు అభిప్రాయపడ్డాయి. ఈ మేరకు సోమవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీఎమ్‌యూ నాయకులు ఈ అశ్వత్థామరెడ్డి అధ్యక్షతన కార్మిక సంఘాల నాయకుల సమావేశం జరిగింది. గోపాల్ (టీజేఎమ్‌యూ), పీ రవీందర్‌రెడ్డి (ఎస్‌డబ్ల్యూఎఫ్), పీ కమాల్‌రెడ్డి (ఎన్ఎమ్‌యూ), సాంబయ్య (కార్మిక సంఘ్), పీ హరికిషన్ (ఎస్‌టీఎమ్‌యూ), సుద్దాల సురేష్ (బీకేయూ), జీ అబ్రహం (బీడబ్ల్యూయూ), ఎర్ర స్వామికుమార్ (ఎస్‌డబ్ల్యూయూ), జీకే స్వామి (ఎంప్లాయీస్ యూనియన్) పాల్గొన్నారు. కార్మిక పరిషత్‌కూడా సమావేశం తీసుకొనే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చెప్పిందని నేతలు తెలిపారు. జేఏసీ ఏర్పాటు తప్పనిసరి అనీ, కార్మికుల పక్షాన పోరాటం అనివార్యమని సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేయాలని, అవసరమైతే అందరు యూనియన్ నాయకులు కలిసి అన్ని పార్టీల సహకారం తీసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించు కోవాలని నిర్ణయించారు. దీనిపై తదుపరి నిర్ణయం కోసం ఈనెల 26న మరోసారి అన్ని సంఘాల ప్రధాన కార్యదర్శులతో భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. అక్కడే తదుపరి కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని నిర్ణయించారు.

పక్కా ప్రణాళికతోనే సివిల్స్‌లో విజయం

- వాణిజ్య పన్నుల శాఖ రిటైర్డ్ అదనపు కమిషనర్ వై సత్యనారాయణ
- ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమిలో అవగాహన సదస్సు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కృషి, పట్టుదల, సిలబస్‌పైన పూర్తి అవగాహన ఉండి అందుకు తగిన కార్యాచరణ పక్కా ప్రణాళిక ఉంటే సివిల్ సర్వీసెస్, పోటీ పరీక్షల్లో విజయం సాధించడం అత్యంత సులభమని వాణిజ్య పన్నుల శాఖ రిటైర్డ్ అదనపు కమిషనర్ వై సత్యనారాయణ అన్నారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో ఉన్న ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో 'సివిల్ సర్వీసెస్, పోటీ పరీక్షల్లో విజయం సాధించడం ఎలా' అనే అంశంపై సోమవారం ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పోటీ పరీక్షల గురించి వివరించారు. ముఖ్యంగా సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించాలంటే అందుకు తగిన కృషి, పట్టుదల, సిలబస్‌పై పూర్తి అవగాహనతోపాటు తగిన కార్యాచరణ ప్రణాళిక అభ్యర్థుల్లో ఉండాలని సూచించారు. మంచి మెంటార్‌షిప్ కూడా అవసరమని కోరారు. అందుకు తగిన కోచింగ్ సెంటర్‌ను అభ్యర్థులు ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. మహనీయుల జీవితాలను అధ్యయనం చేయడం ద్వారా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. అది పెరిగినప్పుడు మాత్రమే సమాజంలో వస్తున్నటువంటి అనేక రుగ్మతలకు సమాధానాలు దొరుకుతాయన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమి పరిపాలన అధికారి కోట సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇది లాభార్జన కోసం ఏర్పడిన సంస్థ కాదన్నారు. ఇందులో చదువుకున్నటువంటి విద్యార్థులు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారే ఎక్కువగా ఉన్నారని, వారు ఐఏఎస్ అధికారులుగా రాణిస్తున్నారని, అందుకు సత్యనారాయణ, ఫ్యాకల్టీ బృందం చేస్తున్న కృషి అమోఘమని వివరించారు. సివిల్ సర్వీసెస్ అంటే అందరి విద్య, అందని ద్రాక్ష మాత్రం కాదని, ఇది అందరికీ అందుబాటులో ఉంటుందని ఎస్ఆర్ శంకరన్ నిరూపిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమి ప్రిన్సిపాల్ కె సురేందర్‌రెడ్డి, కోర్సు కోఆర్డినేటర్ జనార్ధన్ దండు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని కాపాడతాం

రైతులనూ ఆదుకుంటాం

- నిరంతర సాగు, తాగునీటి సరఫరాకు చర్యలు
- త్వరలో వార్ధా డీపీఆర్‌కు అనుమతి
- 26 నుంచి రైతుబంధు
- పోడు రైతులకూ వర్తింపు
- సీఎం కేసీఆర్ ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ వ్యవసాయంతోపాటు రైతాంగాన్ని కాపాడుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు పునరుద్ఘాటించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల సాగుకు అంతరాయం లేకుండా సాగునీటి సరఫరా కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని సాగునీటిపారుదల, ఆయకట్టు శాఖను సీఎం ఆదేశించారు. అందుకోసం ఎంత ఖర్చయినా పర్వాలేదని స్పష్టం చేశారు. "పైసలు పోయినా ఫర్వాలేదు పంటలు కాపాడాలని' ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. రుతుపవనాలు ఆలస్యమవుతున్న నేపథ్యం లో రాష్ట్ర రైతాంగానికి వానాకాలం పంట సాగునీటి సర ఫరాకు ముందస్తు చర్యల కోసం మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి డా. బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలమూరు-రంగారెడ్డి పనుల పురోగతిని సైతం సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

రైతుబంధు నిధుల విడుదల

వానకాలం పంట పెట్టుబడి రైతుబంధు నిధులను జూన్ 26 నుంచి విడుదల చేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. రైతు బంధు నిధులను రాష్ట్ర రైతాంగానికి ఎప్పటిలాగే నేరుగా వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలనీ, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్థిక శాఖామంత్రి టి. హరీశ్‌రావు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావును సీఎం ఆదేశించారు.

పోడు రైతులకూ 'రైతు బంధు'

ఈ నెల 24 నుంచి గిరిజనులకు పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయనున్న నేపథ్యంలో పట్టాల పంపిణీ పూర్తికాగానే, ఆ రైతులకూ రైతుబంధు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

నిరంతర తాగునీటికి ముందస్తు చర్యలు

వాతావరణ శాఖ అంచనాల మేరకు జూలై మొదటి వారం దాకా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉంటాయన్న హెచ్చరికల నేపథ్యంలో తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు సూచించారు. ఈ వర్షాభావ పరిస్థితుల రోజుల్లో సాగునీటి కోసం నీటిని విడుదలకు కొద్ది రోజుల పాటు విరామం ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను సీఎం చెప్పారు.

రిజర్వాయర్లను నింపాలి

జలాశయాల్లో ప్రస్తుత నీటి నిల్వలను, మిషన్ భగీరథ అవసరాలను సంబంధిత అధికారుల నుండి సీఎం ఆరా తీశారు. జూలై మొదటి వారంలో వర్షపాతం, రిజర్వాయర్ల లో నీటి నిల్వలు తదితర అంశాలను సమీక్షించుకొని, పరిస్థితులకు అనుగుణంగా సముచిత నిర్ణయాలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కాళేశ్వరం పరిధిలోని రిజర్వాయర్లలో నీటి నిల్వ వివరాలను అడిగి తెలుసు కున్నారు. ప్రస్తుతం రంగనాయక సాగర్ జలాశయంలో మూడు టీఎంసీలకు గాను 0.69 టిఎంసిల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని ఇంజనీర్లు చెప్పగా, రంగనాయక సాగర్‌కు రెండు టీఎంసీల నీటిని మిడ్ మానేరు జలాశయం నుంచి తక్షణమే ఎత్తిపోయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీచేశారు. తద్వారా రంగనాయకసాగర్ జలా శయం కింద ఆయకట్టుకు వానాకాలం పంటకు నీరందిం చడానికి వీలవుతుందని గుర్తు చేశారు. ప్రస్తుతం నిజాం సాగర్ జలాశయంలో ఉన్న 4.95 టీఎంసీల నీటి నిల్వలు ఆగష్టు చివరి వరకు మూడు తడులకు సరిపోతాయనీ, ఆ తర్వాత మరో మూడు తడులకు ఐదు టీఎంసీలు అవసరమని ఇంజినీర్లు, సీఎంకు సూచించారు. దీని కోసం ఆగస్టులో ఐదు టీఎంసీలను కొండపోచమ్మసాగర్ ద్వారా నిజాంసాగర్‌కు తరలించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు నెలలోనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలను సమీక్షించి, కొరత ఏర్పడిన పక్షంలో శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకం ద్వారా 30 నుంచి 35 టీఎంసీల నీళ్ళను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోయాలని నిర్ణయించారు. ఈ సంవత్సరం మల్లన్నసాగర్‌లో మరో 10 టీఎంసీలు నింపాలని నిర్ణయించారు. వానాకాలం ముగిసి జలాశయాల్లోకి ఇన్‌ఫ్లో ఆగిపోయిన తర్వాత అక్టోబర్, నవంబర్ నెలల్లో కాళేశ్వరం వద్ద గణనీయంగా గోదావరి నదుల్లో ప్రవాహాలుంటాయి. రెండో పంట అవసరాల కోసం ఆ నీటిని ఎత్తిపోసి ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్, మిడ్‌మానేరు, లోయర్‌మానేరు, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ జలాశయాల్లో తగినంత స్థాయిలో నింపి పెట్టుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. దీని కోసం ఎన్ని పంపులు, ఏ సమయంలో ఆన్ చేయాలనే విషయంపై ఒక ఆపరేషన్ మాన్యువల్ తయారు చేయాలని సాగునీటి అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సంవత్సరం ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవ డానికి సాగునీటి శాఖ సన్నద్ధంగా వుండాలని ముఖ్యమంత్రి సూచించారు.

పాలమూరు రంగారెడ్డి పురోగతి పై సమీక్ష

పాలమూరు రంగారెడ్డి పనులను సీఎం కేసీఆర్ సమీక్షించారు. సుప్రీంకోర్టు తీర్పుకి లోబడి ఆగస్టు చివరి నాటికి తాగునీటి కోసం నార్లాపూర్, ఏదుల, కరివెన, ఉద్దండాపూర్ జలాశయాలలోకి నీటిని ఎత్తిపోయాలనీ, అందుకు అవసరమైన అన్ని పనులనూ త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లను తొలగించి, ఆయా పనులను సమర్థులైన కాంట్రాక్టర్లకు అప్పగించాలని సూచించారు. అలాగే తాగునీటి అవసరాలకు నీటిని మిడ్ మానేరు నుంచి గౌరవెల్లి జలాశయంలో కూడా ఎత్తిపోయాలని సీఎం సూచించారు. గౌరవెల్లి ఆయకట్టుకు సాగునీటి సరఫరా కోసం కాల్వల నిర్మాణానికై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

వార్ధా డీపీఆర్

వార్ధా బ్యారేజీ ప్రాజెక్టు పరిపాలన అనుమతి కోసం రూ. 4252.53 కోట్లకు ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించామని ఈఎన్సీ సి.మురళీధర్ తెలిపారు. కేంద్ర జలసంఘంలో వార్ధా బ్యారేజి ప్రాజెక్టు డీపీఆర్ పరిశీలన ప్రారంభమైనందున, త్వరలో ప్రాజెక్టుకు పరిపాలన అనుమతి మంజూరు చేయాలని సీఎంను ఈఎన్సీ కోరారు. ప్రాజెక్టుకు పరిపాలన అనుమతి ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని సంబంధిత అధికారు లకు ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు టి. హరీష్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎం ముఖ్య సలహాదారు సోమేష్‌కుమార్, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామ కృష్ణారావు, సీఎం సెక్రటరీలు స్మితా సభర్వాల్, భూపాల్ రెడ్డి, సీఎం ఓఎస్డీలు శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ఎత్తిపోతల సలహా దారు పెంటారెడ్డి, ఈఎన్సీలు మురళీధర్, ఎన్.వెంకటేశ్వర్లు, శంకర్, చీఫ్ ఇంజినీర్లు హమీద్ ఖాన్, రమణారెడ్డి, శ్రీనివాస్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నాగిరెడ్డి కాలనీ ఫేస్ 1 లో రూ.26 లక్షలా 30 వేలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం జీహెచ్ఎంసీ డీఈ దామోదర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సెక్రటరీ సంజీవ, వైస్ ప్రెసిడెంట్ శాంతి కుమార్, ప్రహ్లాద్, భరత్, నాగేశ్వరరావు పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ శర్మ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, నాయకులు పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.50 కోట్లు

బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

సీఎం కేసీఆర్ మీర్ పేట్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేసినందుకు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రూ 15 లక్షలు, మీర్ పేట్ కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు, బడంగ్ పేట్‌కు రూ. 50 కోట్లు, జల్ పల్లికి రూ. 25 కోట్లు, తుక్కుగూడ మున్సిపాలిటీకి రూ 25 కోట్లు, తుక్కుగూడలో సబ్‌స్టేషన్ మంజూరు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.

తెలంగాణ పునర్నిర్మాణం అంటే బతుకు చిత్రం మార్చడం

- మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ పునర్నిర్మాణం అంటే ప్రజల బతుకు చిత్రాన్ని మార్చడమే కాదని, ధ్వంసమైన అడవులను పునరుద్ధరించడం, సకల జీవరాశులను సంరక్షించుకోవడం అని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ విషయాన్ని యావత్ దేశానికి సగర్వంగా చాటి చెప్పిన దార్శనిక ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత హారం సందర్భంగా సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 'జఠాయువు పార్క్' నందు సుమారు 5000 మొక్కలు నాటే కార్యక్రమం (మాస్ ప్లాంటేషన్) నిర్వహించారు. ఈ మాస్ ప్లాంటేషన్‌కు మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ వంశీ కృష్ణలతో కలిసి మంత్రి హాజరై మొక్కలు నాటారు. తర్వాత మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...స్వచ్ఛమైన గాలి, నివాసయోగ్యమైన ప్రకృతే ప్రధానమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందిచాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, మున్సిపల్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, సుమారు 3000 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జలమండలి కార్యాలయం ఎదుట మట్టి కుండలతో నిరసన



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ జల మండలి కార్యాలయం ఎదుట తాగు నీటి సరఫరా కోసం సోమవారం ఆ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు కోంతం నవ కిశోర్ రెడ్డిలు మట్టి కుండలతో నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 4, 5 రోజులుగా పలు కాలనీలలో తాగు నీరు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మంచినీటి ట్యాంకర్ల సహాయ చర్యలు కూడా చేపట్టడం లేదని మండిపడ్డారు. అందుకే కాలనీవాసులతో కలిసి జలమండలి కార్యాలయం ఎదుట బైఠాయించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, జిల్లా అధికార ప్రతినిధి శరత్ కుమార్, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ శర్మ, వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, విజయపురి కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు వెంకటరెడ్డి, విజయపురి కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు పీవీబీ డి. శర్మ, యాదగిరి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ నగరంలోని ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఓ జాతీయ పార్టీ నుండి ఇద్దరు నియోజకవర్గ ఇంచార్జిలుగా ప్రచారాలు జరుగుతున్నాయి. దీంతో ఎవరి వైపు వెళ్లాలని ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం, కార్యకర్తలు, అభిమానులు అయోమయంతో కొట్టుమిట్టాడుతున్నారు.

ఒకే నియోజకవర్గం..ఒకే పార్టీ కానీ..

ఇద్దరు ఇన్‌చార్జీలు

నవతెలంగాణ-నాగోల్

ఒక నియోజకవర్గంలో ఆ పార్టీ నుండి ఇద్దరికి ఇద్దరూ నేనంటే నేనే అన్న ట్లుగా ప్రచారం చేసుకుంటూ.. ఆ జాతీయ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా చేపడుతున్న కార్యక్రమా ల్లో ఎవరికి వారే ఇరు వర్గాలు పాల్గొంటున్నాయి.

నియోజకవర్గంలో ఆ జాతీయ పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ.. ఇలా గ్రూపుల వలన ఆ క్యాడర్, అబి .మానులు 'ఆ గట్టునుంటావా నాగన్న ఈ గట్టునుంటావా నాగన్న' అన్న చందంగా ఎవరి వైపు నుండి పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలనే సందిగ్ధంలో కార్యకర్తలు కొట్టు మిట్టాడుతున్నట్లు తెలుస్తుంది.

ఇటీవల ఒక నిరసన కార్యక్రమంలో ఇరు వర్గాల కార్యకర్తలు విమర్శలకు దిగినా పార్టీ రాష్ట్ర నాయకత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో కార్యకర్తలు కూడా ధైర్యం చేసి ఇరువురికి సహకరించకుండా మౌనంగా ఉంటూ ఇతర పార్టీల వైపు వెళ్లేందుకు ముగ్గు చూపుతున్నట్లు సమాచారం.

ఆ నియోజకవర్గంలో ఆ జాతీయ పార్టీకి ఎంతో పట్టు ఉంది. దీంతో ఎంతో మందిని ఎమ్మెల్యేగా ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రానికి అందించింది. కానీ నేడు ఆ నియోజకవర్గంలో ఆ పార్టీ నుండి పూర్తి స్థాయి నాయకత్వం వహిస్తూ పార్టీలో పూర్వ వైభవాన్ని తెచ్చే వారే కరువయ్యారనే వాదనలు వినిపించలేకపోలేదు.

నియోజకవర్గంలో పార్టీకి అన్ని డివిజన్లో తగిన కార్యకర్తలు, అభిమానులు ఉన్నా నాయకత్వ లోపంతోనే పార్టీ ప్రజల్లోకి వెళ్లలేకపోతుందని పలువురు అనుకుంటున్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర నాయకత్వం ఆ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిని సారించి నియోజకవర్గం ఇంచార్జిలుగా ప్రచారం చేసుకుంటున్న ఇద్దరినీ సమన్వయ పరచాలని కోరుతున్నారు. నియోజకవర్గస్థాయిలో నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి..రాబోయే ఎన్నికలను ఎదుర్కొనేందుకు కావాల్సిన ఆర్థిక, ప్రజాబలం తదితర వాటిపై చర్చించాలని అంటున్నారు. నియోజకవర్గ ప్రజల్లో మమేకమై కార్యకర్తలకు వెన్నంటి ఉంటూ పార్టీ బలోపేతానికి పాటుపడే నాయకున్ని పూర్తిస్థాయి ఇంచార్జిగా నియమించి, కార్యకర్తల్లో నెలకొన్న అయోమయానికి పులిస్టాప్ పెట్టాలని, నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలని ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని కోరుతున్నారు.

ఆకుపచ్చని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ సంతోష్ నగర్

ఆకుపచ్చని తెలంగాణగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని ఫలకనుమా ఏసీపీ షేక్ జహంగీర్ అన్నారు. హరితహారం కార్యక్రమం సందర్భంగా సోమవారం రవీంద్ర నాయక్ నగర్ జీబీపీఎస్ చంద్రికపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పీక్ లాల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫలకనుమా సీఐ రాఘవేందర్, ఎస్ఐ నాగరాజు, రవీంద్రనాయక్ నగర్ కాలనీ అధ్యక్షులు కృష్ణ నాయక్, డిప్యూటీ ఐ ఎస్ ఓ రామ్మోహన్, పీఆర్‌టీయూటీఎస్ బండ్లగూడ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేందర్ ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, రవీందర్ నాయక్, నగర్ కాలనీ కమిటీ నాయకులు శ్రీను, రాజేష్, భారత్, నరేంద్ర, హిరలాల్ తదితరులు పాల్గొన్నారు.

హోప్ ఫర్ స్పందన ఆధ్వర్యంలో సరుకులందజేత



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గూల్ గ్రామంలోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి హోప్ ఫర్ స్పందన ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సింహ సహకారంతో ప్రవాస భారతీయులు కీ.శే.రమ్య గడంశెట్టి, కీ.శే. సరోజిని రావులపాటి జ్ఞాపకార్థంగా సోమవారం 10వేల రూపాయల వ్యయంతో నిత్యావసర సరుకులను పెన్సిల్ వీణ సంస్థ భాస్కర్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అందజేసినట్లు మాతృదేవోభవ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి తెలిపారు. ఈ సందర్భంగా హోప్ ఫర్ స్పందన ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సింహ మాట్లాడుతూ మానసిక వికలాంగులకు గట్టు గిరి చేస్తున్న సేవలు ఎంతో మందికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు అరికపూడి, భాస్కర్, రోజా, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ- చైతన్యపురి

జేఈఈ అడ్వాన్స్ 2023 ఫలితాలలో దిల్‌సుఖ్‌నగర్ నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి.. జాతీయస్థాయి ఓపెన్ కేటగిరీలో 9వ ర్యాంకు సాధించినట్లు దిల్‌సుఖ్‌నగర్ కోర్ డీన్ వెంకటరెడ్డి, రాధాకృష్ణ తెలిపారు. సోమవారం ఆర్కేపురంలోని నారాయణ అకాడమీలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కోర్ డీన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ అదే విధంగా అన్ని కేటగిరీలో కలిపి 100 ర్యాంకు లోపు 15 మంది విద్యార్థులు, 1000 లోపు 82 మంది, 5000 లోపు 150 మంది, పదివేల లోపు 168 మంది విద్యార్థులు ఒక్క దిల్‌సుఖ్‌నగర్ జోన్ నుండే ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రాజు, ఏజీఎం కేశవరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి మల్లారెడ్డి వలనే అభివృద్ధిలో జాప్యం'



నవతెలంగాణ-ఘట్కేసర్

మంత్రి చామకూర మల్లారెడ్డి నిర్లక్ష్య ధోరణితోనే ఘట్కేసర్ రైల్వే వం తెన నిర్మాణ పనులలో జాప్యం జరుగు తుందని, అందుకే బీఆర్ఎస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి సోమవారం రాజీనామా చేసినట్లు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, ఆ పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు మన్నె సత్తిరెడ్డిలు తెలి పారు. ఘట్కేసర్ ప్రెస్ క్లబ్లో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగ వంతం చేయాలని మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో నాడు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలి పారు. కానీ ఏండ్లు గడుస్తున్నా నేటికి ఆ పను లు ముందుకు సాగడం లేదని వాపోయారు. మంత్రికి వేదికలపై ప్రసంగాలు తప్ప..ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎప్పుడూ అవకాశం ఇవ్వలేదని అన్నారు. త్వరలో బ్రిడ్జి నిర్మాణంపై స్థానిక ప్రజలు, భూ బాధితులు, కార్యకర్తలు, అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు.

చింతల రాకేశ్ భవానికి ఉత్తమ అధ్యాపక పురస్కారం



నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని 2023 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జిల్లా ఉత్తమ అధ్యాపక పురస్కారానికి..కవి, రచయిత, గాయకులు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేశ్ భవాని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాకేశ్ భవాని మాట్లాడుతూ అకాడమిక్స్, రీసెర్చ్, సామాజిక సేవ(ఎన్.ఎస్.ఎస్) ఇలా అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభకు గాను సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసినట్లు తెలిపారు. నేడు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్ ల చేతులు మీదుగా పురస్కారాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. అనంతరం రాకేశ్ భవానిని కళాశాల ప్రిన్సిపల్ డా.జ్యోత్స్న ప్రభ, వైస్ ప్రిన్సిపల్ డా.శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

మార్నింగ్ వాక్‌లో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ- వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి మార్నింగ్ వాక్ లో భాగంగా సోమవారం డివిజన్‌లోని కమల నగర్, హై కోర్ట్, ద్వారకమై నగర్ కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత, సీసీ రోడ్ల తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనే అధికారులతో మాట్లాడారు. సాధ్యమైనంత త్వరగా ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

'నవచైతన్య' సంఘం భవనం ప్రారంభం



నవతెలంగాణ -నాగోల్

నాగోలు డివిజన్ పరిధిలోని నాగోల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన నవ చైతన్య యువ జన సంఘం భవనాన్ని సోమవారం కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సహకారంతో 81 లక్షల రూపాయల ప్రభుత్వ నిధుల వ్యయంతో ఈ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం నవచైతన్య యువజన సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవచైతన్య యువజన సంఘం అధ్యక్షులు చెరుకు ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాత్విన్ గౌడ్ ఉపాధ్యక్షులు రావుల సాయికుమార్ గౌడ్ నవీన్ కుమార్ గౌడ్, కోశాధికారి బద్దం మధుసూదన్ గౌడ్, కృష్ణ, అనంతల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య పాల్గొన్నారు.

మొక్కలు నాటిన పోలీసులు



నవతెలంగాణ- నాగోల్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించు కొని హరితహారంలో భాగంగా సోమవారం నాగోల్ డివిజన్లో నూతనంగా ప్రారంభం కానున్న పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, ఏసీపీ శ్రీధర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. మొక్కలను పెంచడం వలన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవచైతన్య యోజన సంఘం అధ్యక్షుడు చెరుకు ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాత్విన్ గౌడ్, అనంతుల శ్రీనివాస్ రెడ్డి, రావణ సాయికుమార్ గౌడ్, సుధాకర్ గౌడ్, ఎస్ఐలు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.


ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారు బాబు, నాయకులు, కార్యకర్తలు.. పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. తర్వాత విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్స్ పంపిణీ చేశారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకరరెడ్డి, పి.సుదర్శనరెడ్డి, శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాల్గారి శ్రీధర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, ఎక్కే శ్రీనివాస్, ఓగం భిక్షపతిరెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, పెత్తుల్ల ఆనంద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వంశీ ,ఎస్ రాంరెడ్డి, వేణుగోపాల్, అశోక్, టేకుల సుధాకర్ రెడ్డి, విజ్ఞాన్ రెడ్డి, చంటి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు'



నవతెలంగాణ-హయత్‌నగర్

గతేడు మాదిరిగానే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని హయత్ నగర్ 1 డిపో మేనేజర్ రఘు అన్నారు. ఈ మేరకు సోమవారం మేనేజర్ రఘు కళాశాల విద్యార్థులతో మాట్లాడారు. విద్యా ర్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాంచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి అంకురార్పణ చేసింది కేసీఆర్

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

హరిత హారం కార్యక్రమానికి అంకురార్పణ చేసింది సీఎం కేసీఆర్ అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా హరిత హారం కార్యక్రమం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కామినేని ఫ్లై ఓవర్ కింద ఉన్న ఆక్సీజన్ పార్క్ నందు మొక్కలు నాటి మాట్లాడారు. కోటీ పది లక్షల రూపాయల వ్యయంతో హయత్ నగర్ డివిజన్ అన్మగల్ పరిధిలో చిల్డర్న్ పార్కును ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కాకుండా భవిష్యత్ తరాలకు భూ గోళాన్ని పరిరక్షించడం, పర్యావరణ పరంగా సుస్థిర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ 2015లో హరిత హారం కార్యక్రమానికి రూపకల్పన చేశారని కొనియాడారు. హరిత హారంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. పర్యావరణ పరి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

ఫ్లై ఓవర్ కింద ఆక్సీజన్ ఉత్పత్తి చేసే 26 రకాల మొక్కలు

ఆక్సీజన్ ఉత్పత్తి చేసే 26 రకాల మొక్కలను, మొత్తం దాదాపు 36,000 మొక్కలు కామినేని హాస్పిటల్ ఫ్లై ఓవర్ క్రింద నాటడం జరుగుతుందని తెలిపారు. పార్క్‌కు ఇరు వైపులా పెద్ద జాలీలు ఏర్పాటు చేసి..ఆక్సీజన్ ఇచ్చే మొక్కలను వాటి మీద పాకే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆస్తమా, దగ్గు ఉన్న వారు ఈ పార్కులో వాకింగ్ చేయడం వలన ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. డివిజన్ పరిధిలో మొత్తం 75 పార్క్ స్థలాలను గుర్తించినట్లు తెలిపారు. వాటిని రక్షించే క్రమంలో అధికార, ప్రతి పక్షాల నుండి తమకు వ్యతిరేకత వచ్చినా వెనుకడుగు వేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఎల్బీనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు మారుతీ దివాకర్, సురేందర్ రెడ్డి, కృష్ణయ్య, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-తుర్కయాంజల్

భూ పోరాటం చేస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపడాన్ని నిరసిస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక తుర్కయాంజల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద నాగార్జున సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి..రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి. కిషన్ మాట్లాడుతూ అర్హులైన వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అనేక దఫాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్నారు. అందుకే ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో హయత్ నగర్ మండలం సాహెబ్ నగర్‌లోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 71/1లో గుడిసెలు వేసుకోవాలని భూ పోరాటం చేస్తున్న సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్, గణేష్ గౌడ్‌లతో పాటు 10మంది మహిళలను వనస్థలిపురం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి అర్హులకు ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఆశీర్వాదం, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కొంచెం వెంకటకృష్ణ, మహిళా సంఘం నాయకురాలు కే. శారద, సీఐటీయూ నాయకులు సత్యనారాయణ, యాదగిరి, మధు శివప్రసాద్, యాదయ్య, బీరప్ప, శేఖర్ రెడ్డి హనుమంత్ రెడ్డి, లింగారెడ్డి, రామకృష్ణ, వసురయ్య సిద్ధూ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో జగదీశ్‌కు ఉత్తమ ర్యాంక్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్‌లోని గురుకుల జూనియర్ కళాశాల టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ బాలుర (కందుకూరు) చదువుతున్న విద్యార్థి రమావత్ జగదీశ్ జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన జగదీశ్ జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం జగదీశ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల



నవతెలంగాణ- సంతోష్ నగర్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. నియోజకవర్గ డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రయినేజీ, తాగునీటి సరఫరా, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అన్నారు. అనంతరం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ పరిశ్రమల ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మలక్ పేట్ కార్పొరేటర్ మహమ్మద్ సైఫుద్దీన్ షఫీ, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు, ఎంఐఎం ఆక్టివ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

పికెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 260 మంది విద్యార్థులకు సోమవారం తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వన్నె క్రిశాంక్ పుస్తకాలు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో కంటోన్మెంట్‌లోని మిగతా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేస్తానని తెలిపారు. కంటోన్మెంట్‌లో ఉన్న 19 ప్రభుత్వ పాఠశాలల్లో 6,500 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మోని, రఘు, సాయి కిరణ్, వినీత్, సతీష్, రాము తదితరులు పాల్గొన్నారు. "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మడ్ ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాల, అంబేడ్కర్ హట్స్, బాలంరాయి, కడక్ పురాలోని విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేసి తన సేవా దృక్పథం చాటుకున్నారు. తిరిగి మళ్లీ ఇప్పుడు చాలా మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు.

నల్ల పోచమ్మ ఆలయంలో మహాగణపతి యజ్ఞం

నవతెలంగాణ-కంటోన్మెంట్



ఆషాడ మాసం సందర్భంగా బోయిన్‌పల్లి జయనగర్ కాలనీలో శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో లోక కల్యాణం మహాగణపతి యజ్ఞం రెండు రోజులుగా నరసింహ చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యజ్ఞాన్ని చేసిన అయ్యవార్లను జంపన ప్రతాప్ సోమవారం సన్మానించారు. తదనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం చేశారు. రెండో రోజు చింతోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రతాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాశుల శశిధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాము గౌడ్ జంపన్న రవి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం వెస్ట్ మారెడ్‌పల్లిలోని నెహ్రూ నగర్ పార్కులో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పార్కులో వాకర్స్ కోసం నూతనంగా నిర్మించిన షెడ్డును మంత్రి ప్రారంభించి మాట్లాడారు. భవిష్యత్ తరాలకు మనం ఇవ్వాల్సింది ఆస్తులు, అంతస్తులు కాదనీ, మంచి వాతావరణం కల్పించాలనీ, అందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. మారేడ్‌పల్లిలోని పార్కులో కూడా నూతనంగా మొక్కలు నాటడం, పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్‌లు గజ్జెల నగేష్, ఎర్రోళ్ళ శ్రీనివాస్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, కార్పొరేటర్ దీపిక, మాజీ కార్పొరేటర్‌లు ఆకుల రూప, లాస్య నందిత, పార్క్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు హన్మంతరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రావు, మాజీ అధ్యక్షుడు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్ : సీఎం కేసీఆర్ హరితహారంపై ప్రత్యేక దృష్టి సారించి భావితరాలకు మంచి ఆహ్లాదకరమైన మంచి వాతావరణం, గాలి అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి





అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవంలో భాగంగా శామీర్‌పేటలోని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మంత్రి మల్లారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్యతో పాటు జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ప్రస్తుతం అన్ని రంగాల్లో ముందుందన్నారు. రాబోయే తరాలకు మంచి వాతావరణం, పచ్చని చెట్లను అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం ఎంతో ఆనందకరం, గర్వకారణమన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి మట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లుగా భావించి ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ హరితోత్సవం ఎంతో విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రతి గ్రామంలో ఒక నర్సరీ, పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి పచ్చదనం పెంచినట్టు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, ఆర్డీవో రవి, జిల్లా అటవీ శాఖ అధికారి జానకీరామ్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ విద్యావిధానం

- జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించనున్న తెలంగాణ విద్యా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగే ఈ వేడుకలకు రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే తెలియజేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో పాఠశాల నుంచి అన్ని గురుకుల పాఠశాలలు, వైద్య, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, ఫారెస్ట్, అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ, ఫిషరీస్ తదితర అన్ని విద్యాసంస్థల్లో పతాక వందనం చేయాలని తెలిపారు. అనంతరం సభలో విద్యారంగంలో ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత పదేండ్ల కాలంలో తెలంగాణ సాధించిన విజయాలను పేర్కొనాలని కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో మన ఊరు-మనబడి పనులు పూర్తయిన పాఠశాలలో ప్రారంభోత్సవాలు, డిజిటల్ క్లాసులు, లైబ్రరీ కార్నర్ల ప్రారంభోత్సవాలు రాగిజావా పంపిణీ కార్యక్రమం ప్రారంభం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. జిల్లా స్థాయిలో టీఎల్ఎమ్ మేళా, ట్యాబ్స్ ప్రారంభోత్సవం, ఫెసిలిటేషన్, పోస్టర్ల ఆవిష్కరణ ఉంటాయని పేర్కొన్నారు. విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ఆయా పాఠశాలల్లో చిన్నారులైన విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు, ఇతర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మామిడి తోరణాలతో, పూలతో అందంగా అలంకరించాలని అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారికి సూచించారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత విద్యారంగంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు-మన బడి కార్యక్రమంతో పాటు, 1001 గురుకులాల స్థాపన, నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటు (హార్టికల్చర్, ఫారెస్ట్, మహిళా హెల్త్ యూనివర్సిటీలు), జిల్లాకు ఒకటి చొప్పున ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు, నూతనంగా నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కాలేజీలు, జూనియర్ కాలేజీలు (రెసిడెన్షియల్ వాటితో పాటు), డిగ్రీ కాలేజీల (రెసిడెన్షియల్తో పాటు) ఏర్పాటు చేసి అక్కడ బోధిస్తున్న వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. విద్యా దినోత్సవాన్ని విజయవంతం చేయాలనీ, ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులపై ఉందన్నారు.

ఘనంగా తెలంగాణ హరితోత్సవం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో హరిత దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి, నీరు పోసిన కార్పొరేటర్ ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయిలు గౌడ్, శేఖర్‌గౌడ్, సాయికుమార్, దండెం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్ : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సనత్ నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి



సనత్‌నగర్‌లోని అపార్ట్మెంట్స్ పక్క వీధిలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డీసీ మోహన్ రెడ్డి, ఎంహెచ్‌ఓ భార్గవ్ నారాయణ, డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వేణుగోపాల్, పురుషోత్తం, సురేందర్, తదితరులు పాల్గొన్నారు

జవహర్‌నగర్ : హరిత జవహర్‌నగర్‌గా తీర్చిదిద్దుతున్నామనీ, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మొక్కలు పెంచుతున్నామని మేయర్ మేకల కావ్య, కో-ఆప్షన్ మెంబర్ నూరుద్దీన్ ఫారూక్ అన్నారు. సోమవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ మల్కారంలోని ప్రభుత్వ పాఠశాలలో దశాబ్ది వేడుకల్లో భాగంగా హరితోత్సవం, మొక్కలు నాటే కార్యక్రమం కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు రాజ కుమార్, జిట్టా శ్రీవాణి, కుతాడి శ్రీకాంత్, కో-ఆప్షన్ సభ్యురాలు, శోభారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్ : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం లో నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో చైర్మన్,



కమిషనర్, కౌన్సిలర్‌లు మొక్కలు నాటారు.

నాగారంలో..

నాగారంలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్‌లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడలో..

దమ్మాయిగూడలో మొక్కలు నాటుతున్న చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కమిషనర్ స్వామి, కౌన్సిలర్, కో-ఆప్షన్ సభ్యులు.

మల్కాజిగిరి : దశాబ్ది ఉత్సవాల సందర్భంగా



హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ సాయి నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో



మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్,



గౌతమ్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం భూదేవినగర్ పార్క్‌లో కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో ఆర్టికల్చర్ భాస్కర్, కాలనీవాసులు లక్ష్మణ్‌రావు, సునీల్, రమణారెడ్డి, బీఆర్ఎస్ నాయ కులు భాస్కర్, శ్రీనివాస్, ఆనంద్, ప్రభాకర్, అనిల్, శ్యామ్ సుందర్, కుట్టి, జనార్ధన్, శ్రీనివాస్, చంద్రశేఖర్, పాల్గొన్నారు

నేరేడ్‌మెట్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అల్వాల్ సర్కిల్ 133 మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా కౌకూరు ఎంబీ దర్గా రోడ్డు సమీపంలోని వెంకుస కాలనీ ఎస్టేట్ పార్క్‌లో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, కార్పొరేటర్లు జితేంద్ర నాథ్, సబితా అనిల్ కిశోర్



గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, నాయకులు శ్రీశైలం, వెంకటేష్, మల్లికార్జున్, శోభన్, రమేష్‌యాదవ్, పరమేష్, సంజీవ, వీవీఆర్, లక్ష్మణ్ యాదవ్, రాజేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీల ప్రాంగణాల్లో హరితోత్సవం

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహిస్తున్న హరితోత్సవం సందర్భంగా జలమండలి ఎండీ దానకిశోర్ ఫతేనగర్ మురుగు నీటి శుద్ధి కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ కొత్తగా నిర్మిస్తున్న 22 ఎస్టీపీల ప్రాంగణాల్లో సుగంధ ద్రవ్యాల జాతికి చెందిన ఆకాశ మల్లి, మిల్లింగ్, టోనియా, మైకేలియా చంపాకా (సింహాచలం సంపంగి) వంటి మొక్కల్ని నాటే ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ మొక్కలు ఎస్టీపీల నుంచి వచ్చే దుర్వాసనను అరికట్టి సువాసనను వెదజల్లుతాయని తెలిపారు. ఆక్సిజన్ అధికంగా ఉత్పత్తి చేసే అల్లనేరేడు, మహాగని, బిగ్నోనియా లాంటి మొదలగు మొక్కలు సైతం నాటుతున్నామన్నారు. ఇప్పటికే ఉన్న ఆయా ఎస్టీపీల వద్ద ఆహ్లాదకర వాతావరణం, పచ్చదనం కోసం పలు మొక్కలు నాటినట్టు గుర్తు చేశారు. హరితోత్సవం సందర్భంగా జలమండలి ఆధ్వర్యంలోని అన్ని ఎస్టీపీల ప్రాంగణాల్లో ఈడీ డాక్టర్ ఎం.సత్యనారాయణతోపాటు డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, ఎస్టీపీ సీజీఎం, జీఎం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భరత్‌నగర్ కాలనీలో ఇంటింటి సర్వే

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ప్రజాసంఘాల పోరాట వేదిక మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్‌లోని భరత్‌నగర్ కాలనీలో సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రధానంగా పేదల బస్తీలో ఈ సర్వే నిర్వహించి ,అనేక ప్రజా సమస్యలను గుర్తించారు. 2016-2020 వరకు దరఖాస్తు చేసుకున్న అనేక కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇండ్లు లేవనీ, కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదనీ, ఆసరా, వితంతు పెన్షన్ పథకాలు అమలు జరగడం లేదనీ, భరత్ నగర్ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కపాసాగర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. దీన్ని ప్రజా సంఘాల పోరాట వేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నిటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల చివరి వంకు ఇంకా అనేక కాలనీల్లో సర్వేలు నిర్వహించి, ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తామన్నారు. పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నర్సింగ్‌రావ్, కమిటీ సభ్యులు సుమిత్ర, ఐద్వా మండల కార్యదర్శి మంగ, కమిటీ సభ్యులు షాహిన్, కేవీపీఎస్ మండల కమిటీ సభ్యులు రాజ్యలక్ష్మి, రజక సంఘం నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల సమస్యను పరిష్కరించండి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



నాగారం మున్సిపాలిటీలో నాగారం నుంచి ఘట్కేసర్ వరకు రాంపల్లి నుంచి చర్లపల్లి వరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని కోరుతూ నాగారం మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డికి మాజీ వార్డు సభ్యుడు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. నాగారం నుంచి ఘట్కేసర్, రాంపల్లి నుంచి చర్లపల్లి వరకు ప్రధాన రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుందని తెలిపారు. ఈ రోడ్లు గుంతలమయంతో ఉండటంతో రోడ్డు గుండా ప్రయాణించే వారు అవస్థలు పడుతున్నారని కమిషనర్‌కు వివరించారు. స్కూల్ టైమింగ్స్‌లో అధికంగా ట్రాఫిక్ జామ్, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనీ, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులుగా ఉన్న ఈ రోడ్ల సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

మొక్కలు సంరక్షణ మన బాధ్యత

కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-అడిక్‌మెట్

మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలి అని గాంధీనగర్ డివిజన్ కార్పొ రేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. డివిజన్ లోని, కెనరా బ్యాంక్ పార్క్‌లో జీహెచ్ఎంసి అధికారులతో కలిసి హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా డివిజన్ లోని పార్కులన్ని పచ్చదనంతో, కాలుష్యం లేని మంచిగాలితో వృద్ధులు, పిల్లలు, పెద్దలు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసి సేదతీరెందుకు చక్కటి నీడ వుండేలా పార్కుల్లో చెట్లను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు వినయ్‌కుమార్, బీజేపీ నేతలు మొహమ్మద్ మహబూబ్, లక్ష్మణ్ యాదవ్, ప్రకాష్, జీహెచ్ఎంసీ వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్ర, హార్టికల్చర్ అధికారి గౌతమ్, బాల్ రాజ్ (జవాన్), రేణుక (డబ్ల్యుఎఫ్ఎ)తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు.

త్వరితగతిన సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలి :హేమ



నవతెలంగాణ-ఓయూ

సీతాఫలమండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో సీసీ రోడ్డు పనులను త్వరితగతిన ప్రారంభిం చాలని కార్పొరేటర్ సామలహేమ అధికారులను ఆదేశించారు. అనంతరం సీసీరోడ్ వేసే స్థలాన్ని పరిశీలించి, వెంటనే పనులు మొదలు పెట్టాలని స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్, జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు జాకీర్, లోకేష్, పద్మ,అర్చన, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రత పరిరక్షణ అందరి బాధ్యత







- **ఎమ్మెల్యే దానం, మేయర్, కార్పొరేటర్లు**

నవతెలంగాణ-బంజారాహిల్స్

పచ్చదనం, పరిశుభ్రత పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్లు అన్నారు. సోమవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్, సోమాజిగూడ, వెంకటేశ్వర కాలనీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ డివిజన్ల పరిధిలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని హరిత హారంలో భాగంగా నూతనంగా పార్కులను ప్రారం భించారు. వారు మాట్లాడుతూ పచ్చదనంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నామని, పర్యావర ణాన్ని పరిరక్షించడంలో ప్రజలందరూ నడుం కట్టాలన్నారు. దేశంలో గ్రీనరీ పెంపకంలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాన్ని ఎప్పటికీ దేశానికి దిక్సూచిగాని ఉంచాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షిం చడం కూడా మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ అధికారులు, సోమాజిగూడ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర కాలనీ డివిజన్ మన్నే కవిత గోవర్ధన్ రెడ్డి, జూబ్లీహిల్స్ డివిజన్ వెల్దండ వెంకటేష్, బంజారాహిల్స్ మేయర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.. భవిష్యత్తు తరాలను కాపాడుకుందాం

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా హరిత హారం దినోత్సవం సందర్భంగా బౌద్ధ నగర్ డివిజన్ లోని లలిత నగర్ పార్క్‌లో మొక్కలు నాటారు. జీహెచ్ఎంసీ ఏఎంసీ ఉమర్, జీహెచ్ఎంసీ సిబ్బంది స్థానిక ప్రజలు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయడెయిరీలో: లాలపెట్ విజయ డెయిరీ ప్రధాన కార్యాలయం



ఆవరణలో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. చైర్మన్ సోమా భారత్‌కుమార్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం పెరిగిందన్నారు. కార్యక్ర మంలో విజయడెయిరీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

హబ్సిగూడాలో : హరితహారంలో భాగంగా హబ్సిగూడ డివిజన్ వార్డు కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

సోమవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ అధికారులు మౌనిక పాల్గొన్నారు.

ఉస్మానియా వైద్య కళాశాలలో హరితహారం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉస్మానియా వైద్య కళాశాలలో హరితహారం కార్యక మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి, అధ్యాపక బృందం కళా శాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రిన్సిపాల్ శశికళ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్ష ణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మానవ మనుగడకు మొక్కలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కళాశాలలో పచ్చదనం పరిశుభ్రతకు ముఖ్య ప్రాధాన్యమిస్తూ, అధ్యాపక బృందం విద్యార్థులచే ప్రతి ఏటా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి భావితరాల మనుగడకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ జయ, డాక్టర్ కిరణ్మయి, ఆచార్యులు డాక్టర్ జానకి, డాక్టర్ సుమలత, డాక్టర్ పద్మావతి, డాక్టర్ కవిత, ఎంపీహెచ్ఓలు వేణుగోపాల్ గౌడ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ ముషీరాబాద్. :

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ముషీరాబాద్



నియోజకవర్గం బీఆర్ఎస్ విద్యార్థి విభాగం హైదరాబాద్‌కి ఆర్గినేటర్ కార్తిక్ యాదవ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ లోని ఎంసీహెచ్ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కలుషిత వాతావరణ నివారణకు ప్రతి బస్తీ, కాలనీలలో మొక్కలను నాటి వాటి పెంపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, నాయిని ఫౌండేషన్ వైస్ ప్రసిడెంట్ నాయిని దేవేందర్‌రెడ్డి, నాయకులు రేషంమల్లేష్, నేత శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, బాలరాజుగౌడ్, సిరిగిరిశ్యామ్, శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు.

ఆక్సిజన్..మానవుని మనుగడ

- **హరితహారం కార్యక్రమం రవీంద్ర నాయక్ నగర్-జీబీపీఎస్**

నవతెలంగాణ-ధూల్‌పేట్

మొక్కలతోనే ఆక్సిజన్ వస్తుందని, వాటితోనే మానవునికి మనుగడని ఫలకనుమా ఏసీపీ షేక్ జహంగీర్ అన్నారు. చంద్రిక

పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పీక్‌లాల్ ఆధ్వర్యంలో నిర్వహాయించిన హరిత హారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయనతో పాటు వారు మాట్లాడుతూ. మొక్కలు నాటాలని చెట్లని రక్షించుకోవాలని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫలకనుమా సీఐ రాఘవేందర్, ఎస్ఐ నాగరాజు, రవీంద్ర నాయక్ నగర్ కాలనీ అధ్యక్షులు కృష్ణ నాయక్, డిప్యూటీ ఐఎస్ఓ రామ్మోహన్, పీఆర్టీయు బండ్లగూడ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేందర్ ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, రవీందర్ నాయక్ నగర్ కాలనీ కమిటీ నాయకులు శ్రీను, రాజేష్, భారత్, నరేంద్ర, హిరలాల్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత :ముఠా గోపాల్

నవ తెలంగాణ ముషీరాబాద్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేర్కొన్నారు. సోమవారం దశాబ్ది



ఉత్సవాలలో భాగంగా భాగ్ లింగంపల్లిలోని దశాబ్ది ఉత్సవాల పార్క్ మదర్ డైరీ పార్క్ లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పవన్ కుమార్ ముషీరాబాద్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ద్వారా తెలంగాణలో అడవులు పెరిగి మళ్ళీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ముఠా జై సింహ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్ రెడ్డి సీనియర్ నాయకులు బబ్లు, కిషన్ రావు, సుందరయ్య పార్క్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, దీన్ దయాల్ రెడ్డి,నాగభూషణం, రత్నాకర్ రెడ్డి ముదిగొండ మురళి, తదితరులు పాల్గొన్నారు.



ఉస్మానియా ఆసుపత్రిలో దశాబ్ది వేడుకలో భాగంగా మొక్కలు నాటుతున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్, అర్ఎంఓలు, సిబ్బంది పాల్గొన్నారు. **నవతెలంగాణ-ధూల్‌పేట్**

దాడి చేసిన దుండగులను అరెస్ట్ చేయాలి

ఆ ప్రదేశాన్ని ఖాళీ చేయించి ప్రహరీ నిర్మించాలి : ఏబీవీపీ ఓయూ శాఖ



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ భూముల ఆక్రమణలను అడ్డుకున్న ఏబీవీపీ విద్యార్థి నాయకులపై రాళ్లతో, మారణాయుధాలతో రౌడీలు, గుండాలచే దాడి చేయించిన కబ్జాదారులను, గుండాలను అరెస్ట్ వెంటనే అరెస్టు చేయాలని ఏబీవీపీ శాఖ డిమాండ్ చేసింది. దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్న యూనివర్సిటీ, పోలీసు అధికారుల తీరును నిరసిస్తూ ఏబీవీపీ సోమవారం ఉస్మానియా శాఖ ఆధ్వర్యంలో ఓయూ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు సిలివేరు అశోక్, బట్టు పరుశరామ్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ భూముల రక్షణకై ఏబీవీపీ నాయకులు ప్రాణాలకు తెగించి పోరాడుతుందని, ఇటీవల ఓయూ భూముల్లో ఆక్రమణ దారులు నిర్మిస్తున్న ఆక్రమ కట్టడాలను అడ్డుకున్న ఏబీవీపీ బృందంపై దుండగుల దాడిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వికాస్ తీవ్రంగా గాయపడడంతో పాటు పలువురు నాయకులు దాడికి గురయ్యారు. అనంతరం ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షల తర్వాత యూనివర్సిటీ అధికారులు, ఓయూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా ఇంకా దుండగులను రక్షించే ఉద్దేశ్యంతో సాధారణ కేసులు నమోదు చేసి రోజులు గడుస్తున్నా ఇంకా అరెస్ట్ చేయకపోవడాన్ని ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు కబ్జా దారులను ఆ ప్రదేశాల నుండి ఖాళీ చేయించి చుట్టూ ప్రహరీ నిర్మించాలని, దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలనీ లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. దుండగులను వెంటనే అరెస్ట్ చేస్తామని ఏసీపీ శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సురేష్, పృథ్వీ, సిటీ సెక్రెటరీ శ్రీకాంత్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్స్ జీవన్, రాజు, క్రితిక, జిల్లా కన్వీనర్ హరి ప్రసాద్, స్టేట్ మహిళా కన్వీనర్ సిరివెన్నెల, యూనివర్సిటీ నాయకులు రేవం త్ , కైలాష్, కోటి, అల్లూరి ప్రశాంత్, ఎల్ల స్వామి, లింగ, సాయి, గణేష్ , సంపత్, తదితరులు పాల్గొన్నారు.

తలే సేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదానం



- **టీఎస్ సీపీఎస్ ఈయూ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**
- **రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ**

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారుల కోసం టీఎస్ సీపీఎస్ ఈయు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రావు ఆధ్వర్యంలో అబిడ్స్‌లోని భీమభవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్‌పీఎస్, సీపీఎస్ రాష్ట్ర నోడల్ అధికారి ఖజానాలెక్కల శాఖ సంచాలకులు కేఎస్‌అర్‌సీ మూర్తి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్‌రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ ఉద్యోగులు అంటేనే కేవలం హక్కులు కాదు సామాజిక బాధ్యత కూడా కలిగి ఉంటారని పేర్కొన్నారు. తలసేమియా అనేది ఒక జన్యు సంబంధిత వ్యాధి అని, మన దేశంలో దాదాపు 5కోట్ల మంది పిల్లలు ఈ వ్యాధి బారిన పడారన్నారు. వీరికి ప్రతి 20 రోజులకు ఒకసారి రక్త మార్పిడి జరగవలసిన అవసరం ఉంటుందన్నారు. వేసవికాలంలో రక్తం కొరత చాలా తీవ్రంగా ఉంటుం దని, పేద వర్గాలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటారు. తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎం ప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈ శిబిరంలో 100 యూనిట్ల రక్తం సేకరించి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రైవేటు మెడిసిన్(ఐపిఎం) నారాయణగూడ ల్యాబ్ సహకారంతో వారికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జీఎల్ఐ డైరెక్టర్ కే.శ్రీనివాస్. రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకులు ఎం వెంకటేశ్వరరావు. టీఎస్ సీపీఎస్ ఈయు రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ. ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్. కోశాధికారి నరేష్ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు, కార్యదర్శి సత్యానారాయణ, అశోక్ రెడ్డి. శ్యాం కుమార్ వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

చిత్తనూరు రైతులకు అండగా ఓయూ

- **ఓయూ సదస్సులో ర్యాలీ.. పాల్గొన్న విద్యార్థి, ప్రజా సంఘాల ప్రతినిధులు**



నవతెలంగాణ-ఓయూ

నారాయణపేట జిల్లా, మరికల్ మండలం, చిత్తనూరు రైతులు ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు అండగా ఉంటారని పలువురు తెలి పారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్లో సోమవారం చిత్తనూరు ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకిద్దాం, బాధిత గ్రామస్తుల పోరాటానికి అండగా నిలుద్దాం అనే అంశంపై ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు చిత్తనూరు గ్రామ రైతులతో పాటు, వివిధ ప్రజా సంఘాల, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ప్రొఫెసర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు కరోనా సమయంలో గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా, గ్రామ సభ నిర్వహించకుండా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, కంపెనీ పరిసరాల్లో గ్రామాలు కానీ, అటవీ జంతువులు కానీ లేవని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి తప్పుడు సమాచారం ఇచ్చి అనుమతులు పొందాలని ఆరోపించారు. జూరాల ప్రాజెక్టులో భాగంగా, కోయిల్ సాగర్ కాలువ ద్వారా మా పంటపొలాలు తడుస్తాయి అనుకుంటే, ఆ నీళ్లను ఇథనాల్ ఫ్యాక్టరీకి మళ్ళిస్తున్నారని రైతులు తమ బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఐసీటీ విశ్రాంత శాస్త్రవేత్త బాబూరావు, పర్యావరణ వేత్త దొంతి నాగేశ్వర్ రావు, రైతు స్వరాజ్య వేదిక కనెగంటి రవి, ఓయూ అధ్యాపకులు ప్రొ. కాశీం, ప్రొ. అమంచి నాగేశ్వర్, కొండ నాగేశ్వర్, ప్రొ. సమున్నత, ప్రజాసంఘాల నాయకులు పశ్య పద్మ, అనురాధ, బండారి లక్ష్మయ్య, పాలమూరు అధ్యాయన వేదిక నాయకులు రాఘవాచారీ, హైకోర్టు న్యాయవాది శ్రవణ్ కుమార్, స్వేచ్ఛ, విద్యార్థి సంఘాల నాయకులు భారీగా పాల్గొన్నారు.

కొత్త నిర్మాణాలు వేగవంతం చేయండి : పద్మారావు

నవతెలంగాణ-ఓయూ

సితాఫలమండీలో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ స్కూల్, కాలేజీల భవనాల నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సితాఫలమండీలో కొత్త భవనాల నిర్మాణం పనులను అయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూల్, కాలేజి అవసరాలను, మున్ముందు రోజుల్లో అవసరమైన సదుపాయాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓ మోడల్‌గా నిలిచేలా భవనాలను నిర్మించాలని సూచించారు. కార్పొరే టర్లు సామలహేమ,రాసురి సునీత, అధికారులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్లకు అనువైన భవనాలు

చిలకలగుడా, వారసిగుడా, లాలాగూడ పోలీస్ స్టేషన్లకు కొత్త భవనాలను నిర్మించేందుకు ప్రయత్ని స్తున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. చిలకలగూడ ఏ సీ పీ శ్రీనివాస్, ఇనిస్పెక్టర్ శంకర్ సోమవారం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తో సితాఫలమండీ క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ బౌద్ధనగర్ డివిజన్ పరిధిలో కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

'వడదెబ్బ మృతులకు రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి'

- **ఆప్‌రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్**



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రత పెరుగుదలను ప్రకృతి విపత్తుగా గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని, వడదెబ్బ మృ తులకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలం వచ్చిన రాష్ట్రంలో 45 నుంచి 47 డిగ్రీల ఉష్ణోగ్రత పెరు గుదల నమోదు అవుతున్నందున ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఉపశమన చర్యలు చేపట్టాలని కోరారు. వడదెబ్బతో ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో వంద మంది వరకు చనిపోయినట్లు తెలుస్తోందని, పాఠశాలలు అర్ధ రహి తంగా ఈ ఎండల్లో రెండు పూటలా నడుపుతున్నారని, ము ఖ్యంగా కార్పొరేషన్, మున్సిపాలిటీలు, గ్రామ పంచా యతీ లలో ఉష్ణోగ్రత ఉపశమన చర్యలు తక్షణ అవసరం అవుతాయని, మరీ ముఖ్యంగా రోడ్లపై ట్యాంకర్లతో నీళ్ళు చల్లిం చడం, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో చల్లని మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయాలని, అందుకు ప్రభుత్వం, అధికా రులు ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. ఉష్ణోగ్రత పెరు గుదలను ప్రకృతి విపత్తుగా పరిగణించి, వడదెబ్బకు ప్రజలు గురి కాకుండా ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టాలని దిడ్డి సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు.

రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు, సన్న బియ్యం ఇవ్వాలి

- **పీవైఎల్, పీఓడబ్ల్యు ధర్నా**

నవ తెలంగాణ ముషీరాబాద్

ప్రజలకు రేషన్ షాపులు ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, సన్నబియ్యం ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ పీవైఎల్, పీఓడబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ ఆఫీసుల ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం పిలుపులో భాగంగా సోమ వారం అంబర్‌పేట్ సివిల్ సప్లయి శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు డి.స్వరూప, పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నిత్యావసర ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నాయని, హైదరాబాద్ ప్రజలు జిల్లాల నుండి వలసలు వచ్చి, రెక్కల కష్టం మీద జీవనాధారం ఉన్న ప్రజలకు నిత్యావసర సరుకులు కొనడం భారంగా మారిందన్నారు. 12 రకాల నిత్యావసర సరుకులు మంచినూనె, కందిపప్పు, ఉప్పు, కారం, పసుపు, పల్లీలు, పంచదార, గోధుమలు ఇవ్వాలని కోరారు. అలాగే కేంద్రం ఇచ్చే 5 కేజీల బియ్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా 5 కేజీలు సన్న బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాల నుండి కొత్తవారికి రేషన్ కార్డులు ఇవ్వడం లేదు. ప్రతి స్కీమ్ కి రేషన్ కార్డు అవసరం అవ్వడం మూలంగా, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. అలాగే, గ్యాస్ సామాన్యుడు వాడలేని పరిస్థితికి వచ్చింది. వంట గ్యాస్‌ను సగం సబ్సిడీతో అయిదు వందలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం అంబర్‌పేట్ పౌరసర ఫరాలశాఖ సహాయకులు దీప్తికి వినతి పత్రం అందిం చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు డి.స్వరూప, పీ.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ ప్రదీప్, పి.ఓ.డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వరలక్ష్మి, పీ.వై.ఎల్.రాష్ట్ర నాయకులు రవికుమార్, భూష ణవేణి కృష్ణ,కిరణ్,బంగారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

- **కార్పొరేటర్ రవిచారి**



నవతెలంగాణ-ముషీరాబాద్

రాబోయే వర్షాకాలం బోనాల పండుగను దృష్టిలో పెట్టుకుని నిర్ణీత సమయంలోగా రోడ్డు పనులను పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తేవాలని రామ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కే.రవి చారి కాంట్రాక్టర్‌ను ఆదే శించారు. సోమవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి వైట్ హౌస్ హోటల్ నుండి అబ్బ సాయి అపార్టుమెంట్ వరకు చేపడుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గడ్డం నవీన్, నాయకులు సతీష్, వాసు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

'వెంకట నారాయణరావు పోరాట జీవితాన్ని తెలంగాణ పౌర సమాజం ఆదర్శంగా తీసుకోవాలి

- **పుల్లూరి వెంకట రాజేశ్వరరావు**

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట వీరు డు, ప్రముఖ న్యాయవాది పుల్లూరి వెంకట నారా యణరావు పోరాట జీవితాన్ని తెలంగాణ పౌర సమాజం ఆదర్శంగా తీసుకోవాలని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజే శ్వరరావు సూచించారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో స్వర్గీయ పుల్లూరి వెంకట నారాయణరావు చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల పౌర మానవ హక్కుల రక్షణ కోసం పలు పోరాటాలు నిర్వహించి జైలుకు సైతం వెళ్ళిన పోరాట యోధుడు, పేదల పాలిట న్యాయ వాదిగా ఎన్నో సేవలు అందించిన వెంకట నారాయణరావు మరణం ప్రస్తుత సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థి దశ నుంచే దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ, తెలంగాణలో జరిగిన భూమి, భుక్తి, విముక్తి కోసం శ్రామిక రైతాంగ పోరాటంలో నారాయణరావు అగ్రగణ్యుడని, ఆయన పోరాట జీవితాన్ని నేడు తెలంగాణ పౌర సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సంతాప సభలో హైకోర్టు న్యాయ వాదులు మహేందర్ రావు, మదన్ మోహన్ రావు, శ్యాంసుందర్ రావు, పి.వి.శ్రీనివా సరావు, లోక్ దళ్ పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వెంకట నారాయణరావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ప్రముఖ సంఘ సేవకురాలు కొండా సరోజిని సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవ తెలంగాణ ముషీరాబాద్

ప్రముఖ సంఘ సేవకురాలు కొండా సరోజిని సేవలు చిరస్మరణీయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం వి ఎస్‌టి ఫంక్షన్ హాలులో ఆమె సం తాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోపాల్ మాట్లాడుతూ సామాజిక సే వలు చేసే వారికి సమాజంలో ఎప్పటికీ గుర్తింపు లభిస్తుందన్నారు. ఆమె గొప్ప మానవతా వాదని కొని యాడారు.ప్రత్యేక రాష్ట్ర సాధనలో తన వంతు కృషి చేశారన్నారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో వీఎస్టీ కార్మిక సంఘం అధ్యక్షుడు వి. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు జి రాంబాబు యాదవ్, బిఆర్ఎస్ నేతలు సతీష్, కుటుంబ సభ్యులు అశోక్ రెడ్డి ,ఆనంద్ రెడ్డి, నారాయణరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాణి అంజలికి బెస్ట్ ఫార్మసిస్ట్ అవార్డు ప్రదానం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రానికి చెందిన వాణి అంజలికి బెస్ట్ ఫార్మ సిస్ట్ అవార్డు ప్రశంస పత్రం అందజే స్తు న్న కార్పొరేటర్ లాల్‌సింగ్. ఉస్మా నియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేం దర్, పానీపూర క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభించిన నగర మేయర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఖైరతాబాద్ జోన్ జూబ్లీహిల్స్ సర్కిల్-18, బంజారాహిల్స్ డివిజన్‌లో రూ. 36.00 లక్షలతో చేపట్టనున్న 'వీడీసీసీ' రోడ్డు పనులను నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. విడిసిసి రోడ్లను ఏసీబీ కార్యాలయం నుండి బంజారాహిల్స్ ఎన్‌బీటీ నగర్ జంక్షన్, బంజారాహిల్స్, లేన్ నెం.1, 14 జంక్షన్ 120 మీటర్ల పొడవు 10 మీటర్ల వెడల్పు, వార్డు నెం.93లో ఎమ్మెల్యే కాలనీ, 90 మీటర్ల పొడవు, 8 మీటర్ల వెడల్పుతో వీడీసీసీ రోడ్లను నిర్మిస్తున్నారు. అనంతరం నగర మేయర్ స్ట్రీట్ లైట్‌లో భాగంగా ఈ.ఈ.ఎస్.ఎల్, సీ,సీఎంఎస్ ద్వారా హైమాస్ట్ లైట్లను బంజారాహిల్స్, లేన్ నెం.1, 14 జంక్షన్ వద్ద, ఎమ్మెల్యే కాలనీ హెచ్.డీ.ఎఫ్.సీ ప్రారంభోత్సవం చేశారు. బంజారాహిల్స్ డివిజన్ ఎమ్మెల్యే కాలనీలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్.ఎస్.బీ ద్వారా ఒమెగా ఆస్పత్రి వద్ద నల్లా పైప్ లైన్ పనులను ప్రారంభించారు. బంజారా హిల్స్ డివిజన్ ఎమ్మెల్యే కాలనీలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొక్కలను నాటి వాటి సంరక్షణ గేట్లను



మెయింటెనెన్స్ చేయాలని యూబీడీ అధికారులను కోరారు. డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్, ఈఈ విజ యమోహన్, డిప్యూటీ ఈ.ఈ మణిపాల్, ఏఈ నగేష్ బాబు, స్ట్రీట్ లైట్స్ అధికారి సుష్మ యూబీడీ డీడీ శ్రీనివాస్. కాలనీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 11
కుత్బుల్లాపూర్
మంగళవారం 20 జూన్ 2023

జూనియర్ కాలేజ్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని బహదూర్ పల్లిలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన తండ్రి కేఎం పాండు జ్ఞాపకార్థం రూ.1 కోటి విరాళంతో నూతనంగా నిర్మించిన " కేఎం పాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కాలేజ్ భవనం పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా కలుషిత తాగు నీరు సరఫరా అవుతోందని, దానిని నివారించడానికి దాదాపు 3 కి.మీ మేర కొత్త పైపు లైన్ వేయాలని కోరుతూ ఎమ్మెల్యే మాధవరం కష్ణారావుకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. చాలా సంవత్సరాల క్రితం వేసిన పైపు లైన్లు కావడంతో తరచూ సమస్య ఉత్పన్నమౌతుందని, దానిని పరిష్కరించే క్రమంలో రోడ్లు దెబ్బతింటున్నాయని, నూతన పైపు లైన్లు వేసినట్లయితే సమస్యకు పరిష్కారం లభిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పి.బాబు రావు , ఖాజా భాయ్ తదితరులు ఉన్నారు.

ఇన్‌కమ్ ట్యాక్స్ టవర్స్‌లో బాంబు బెదిరింపు

- రూ.కోటి డిమాండ్
- ఫేక్ కాల్ చేసిన నిందితుడి అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇన్‌కమ్ ట్యాక్స్ టవర్స్‌లో బాంబు ఉందని బెదిరింపు కాల్ చేసిన నిందితుడిని సెంట్రల్ జోన్, నాంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం సెంట్రల్‌జోన్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు మిర్యాలగూడకు చెందిన జైని రాధాకృష్ణ గుంటూర్‌లో నివాసముంటున్నాడు. బియ్యం వ్యాపారం చేసిన కృష్ణ అందులో నష్టాలు రావ డంతో చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. తన భార్యపి ల్లలకు దూరంగా ఉంటూ కృష్ణ ఒంటరిగా జీవిస్తున్నాడు. సంచలనం సృష్టించాలని ఆలోచించిన కృష్ణ ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్టుమెంట్ అధికంగా పన్నులు వసూలు చేస్తుందని భావించాడు. వారిని నుంచి డబ్బులు లాగాలని పథకం వేశాడు. ఈ క్రమంలో ఈ నెల 11న హయత్‌నగర్‌లోని నిర్మానుష్య ప్రదేశానికి వెళ్లాడు. అక్కడి నుంచి



డయాల్ 100కు ఫోన్ చేసి ఇన్‌కమ్ ట్యాక్స్ టవర్స్‌లో బాంబు పెట్టామని బెదిరిం చాడు. బాంబు పేలకుండా ఉండాలంటే తనకు రూ.కోటి ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఫోన్‌కాల్‌తో అప్రమత్తమైన అధికారులు బాంబ్ స్క్వాడ్ సహాయంతో టవర్‌లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. చివరకు ఆకతాయి పనేనని గుర్తించిన అధికారులు ఫేక్ కాల్‌గా తేల్చారు. విచారణలో ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని గుర్తించి అరెస్టు చేశారు. ఈ సమావేశంలో ఏసీపీ సంజేయ్ కుమార్, నాంపల్లి ఇన్‌స్పెక్టర్ బీ.రాజునాయక్‌తోపాటు నాంపల్లి, సెంట్రల్‌జోన్ పోలీసులు పాల్గొన్నారు.

హరితోత్సవంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా " తెలంగాణ హరితోత్సవం " వేడుకల్లో సూరారం 129 డివిజన్ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లలో సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని , సూరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర రావు , ట్రాఫిక్ సీఐ వెంకట్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక లాండ్ ఆర్డర్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు , నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, డివిజన్ల అధ్యక్షులు , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్నానానికి వెళ్లి చెరువులో పడి వ్యక్తి గల్లంతు

నవతెలంగాణ-శామీర్‌పేట

సరదాగా మిత్రులతో కలిసి శామీర్ పేట పెద్ద చెరువులో (ఈతకు) స్నానానికి వెళ్లి ఓ వ్యక్తి గల్లంతైన ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశా రాష్ట్రానికి చెందిన బినయ్ కర్జి, ఆస్పెనాస్, హస్టి యల్ కర్జి, జుబినాష్, జునేష్ కర్జి లు ఐదుగురు బతుకు దెరువు కోసం తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా లోని శామీర్‌పేట మండల కేంద్రంలోని పెద్దమ్మ కాలనీలో గతకొంతకాలంగా నివాసముంటున్నారు. వారంతా కూలీ, మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా సోమవారం సుమారు 12 గంటల



సమయంలో స్నానం చేసేందుకు శామీర్‌పేట పెద్ద చెరువు వద్దకు వెళ్లారు. బినయ్ కర్జి, ఆస్పెనాస్, హస్టియల్ కర్జి, జుబినాష్ స్నానం చేస్తున్నారు. జునేశ్ కర్జి స్నానం చేయడానికి అవతలి వైపుకు వెళ్లగా ప్రమాదవశాత్తు అతని కాలు జారడంతో చెరువు లో పడిపోయాడు. అతనికి ఈత రాకపోవడముతో చెరువులో గల్లంతయ్యాడని అతని స్నేహితులు జునేష్ కర్జి కోసం చుట్టుపక్కల ప్రదేశాలలో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడముతో వెంటనే శామీర్ పేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని. గాలించినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఏఐసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి పిలుపు మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండి శ్యామ్ గౌడ్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం చింతల్ లోని పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అనాధ ఆశ్రమంలో చిన్నారులకు పండ్లు ఇతర ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బంటు నరేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు నూతన్ ,శివాజీ , సీ రాజేష్ ,రాజేష్ గౌడ్ ,విష్ణు , సాయి, వరుణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు..

అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి తెలంగాణ ఆదర్శం

- మంత్రి చామకుర మల్లారెడ్డి

నవతెలంగాణ-శామీర్‌పేట

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని కార్మిక శాఖ మంత్రి చామకుర మల్లారెడ్డి అన్నారు. తూంకుట మున్సిపాల్టీ పరిధిలోని హకింపేట్ లో సోమవారం మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మున్సిపల్ పాలకవర్గం తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హాకింపేటలోని డీ మార్క్ క్రికెట్ అకాడమీ లో మున్సిపాల్టీ స్థాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లను మంత్రి టాస్ వేసి ప్రారంభించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్లకు మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి చామకుర



మహేందర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జైతురాం నాయక్, వైస్ చైర్మెన్ వాణి వీరా రెడ్డి, కౌన్సిలర్లు , కో అప్షన్ సభ్యులు, మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

ఆటవిక చర్యలకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బాలపీరు

నవతెలంగాణ-దుండిగల్



ఆధునిక యుగంలో మూఢనమ్మకాల పేరుతో దళిత బలహీన వర్గాలపై అత్యంత కిరాతకమైన దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ల బాలపీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కోల్యూర్ గ్రామంలో చేతబడి బాణామతి చేస్తున్నారనే నెపంతో దళిత బలహీన వర్గాలకు చెందిన వారిని గ్రామపంచాయతీ వద్ద తలకిందులుగా కట్టేసి అత్యంత కిరాతకంగా దాడికి పూనుకొనడాన్ని కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మూఢనమ్మకాల పేరుతో అమాయకులైన వారిపై చాలా దుర్మార్గంగా దాడులకు పాల్పడడం దారుణమన్నారు. ప్రపం చమంతా కంప్యూటర్ యుగంలో మునిగితేలా డుతుంటే ఇంకా మూఢ నమ్మకాల పేరుతో అత్యంత దుర్మార్గమైన చర్యలకు పాల్పడు తున్నారని చెప్పారు. ఈ దాడులన్నీ దళితులు బలహీనవర్గాలపైనే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉన్నత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని బాధితులకు రక్షణ కల్పించాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విస్తతంగా ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

అటవీ శాతాన్ని పెంచేందుకే హరితహారం

- మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



వివేకానంద నగర్ సీనియర్ సిటిజన్స్ పార్క్ లో హరితోత్సవం కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, జి.హెచ్.ఎం.సి ఉన్నతాధికా రులతో కలిసి డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ, 9 ఏండ్లలో హరితహారంలో నాటిన మొక్కలు 273.33 కోట్లు అని, ఈ హరితహారంతో 7.70 శాతం పచ్చదనం పెరిగిందని, అటవీ పునరుద్ధరణ 13.44 లక్షల ఎకరాలు పెరిగిందని, ఇందులో భాగంగా గ్రీన్ సిటీ 2022 అవార్డు కూడా తెలంగాణకు దక్కిందని తెలియజేశారు. రామచంద్ర రావు, జగదీశ్వరయ్య, హిమగిరి రావు, పురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, టి కష్ణరావు,మురళి, మల్లయ్య, స్వరూప, కవిత, సరిత, ఆంజనేయులు, చంద్రమోహన్ సాగర్, ఎర్ర లక్ష్మయ్య, రమణారెడ్డి, రాము, రాం చందర్ రావు, లింగయ్య, భాస్కర్, లక్ష్మీ నరసయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

పశువుల ఆస్పత్రి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

నవతెలంగాణ - కూకట్ పల్లి



కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని కూకట్ పల్లి గ్రామంలో ఉన్న, పశువుల దవాఖాన అభివద్ధి పనులకు ఎమ్మెల్సీ నిధులు రూ. 20 లక్షలతో ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ,ఎమ్మెల్సీ నవీన్ రావు,కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పశువుల ఆస్పత్రి అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తాం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులను రెండు నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామనిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కేపీహెచ్బీ డివిజన్ పరిధిలోని 3వ ఫేజ్‌లో పార్కులను స్థానిక కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు తో కలిసి ప్రారంభించారు. అనంతరం 3 కోట్ల 50 లక్షల రూపాయలతో పలు సీసీ రోడ్ల పునరుద్ధరణ పనులు, పార్కు ల అభివృద్ధికి కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు శంకు స్థాపన చేశారు. అంతకు ముందు బాలాజీ నగర్ డివిజ న్‌లోని జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీ లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ పార్కులు ఏర్పాటు చేశామన్నారు. ఇండోర్ స్టేడియంలు.. షటిల్ కోర్ట్ సిమ్మింగ్ పూల్స్ వంటి అన్ని మౌలిక సదుపాయాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, జోనల్ కమిషనర్ మమత, డిసి రవికుమార్, ఈ ఈ సత్య నారాయణ, డి ఈ ఆనంద్, ఏ ఈ సాయి ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు కష్ణారెడ్డి, ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు అన్నారు. తెలంగాణ హరితోత్సవం సందర్భంగా సోమవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని 15వ ఫేస్ డంపింగ్ యార్డ్ వద్ద యూబీడీ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమానికి ఆయనతో పాటు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ , జోనల్ కమిషనర్ మమత , డిప్యూటీ కమిషనర్ రవికుమార్ , స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు లు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి విజయ



వంతంగా అమలు చేసిందన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని తెలిపారు. భూమిపై పచ్చద నాన్ని పెంచేందుకు చైనా, బ్రెజిల్ తర్వాత జరుగుతున్న మూడవ మానవ మహా ప్రయత్నం "తెలంగాణకు హరితహారం" అని కొనియాడారు. యు.బి.డి సమత, విశ్వనాధ్, సిఐ సురేందర్, జీవ పాల్గొన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని యస్‌బీఐ కాలనీలో అర్బన్ బయోడైవర్సిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ పాల్గొని మొక్కలు నాటారు. డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, జాహేద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, సంపత్ రెడ్డి, కమ్మరి శ్రీనివాస్, మల్లేష్, బద్రు నాయక్, రవీందర్ రెడ్డి, భాస్కర్ , సంజీవ రెడ్డి, రాము యాద వ్, యోగి రాజు, బ్రహ్మ మనె మ్మ లక్ష్మీ, నాజ్మ, లక్ష్మీ, పాల్గొన్నారు.



ప్రజా సంఘాల గొంతు నొక్కుతున్నారు

- రాజ్యాంగ నిబంధనలు దుర్వినియోగం
- అక్రమ అరెస్టులను సీఎం కేసీఆర్ ఆపాలి
- పొఫెసర్ డాక్టర్ హరగోపాల్

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఉద్యమకారులపై ఉపా చట్టాలు ప్రయోగించడం, ప్రజా సంఘాల గొంతు నొక్కడం, రాజ్యాంగ నిబంధనలు దుర్వినియోగం చేయడమే పనిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని తెలం గాణ నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ హరగోపాల్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కో కన్వీనర్ గడ్డం లక్ష్మణ్, రాఘవచారి, కే రవీందర్, పద్మశా తో కలిసి ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడారు. ఉద్యమకారులు, కవులు, రచయితలు, కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమంలో మమేకమై మీతో కలిసి పని చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రికి గుర్తు చేశారు. వారి స్వభావం వారి జీవనశైలి ఎటువంటిదో మీకు తెలియనిది కాదన్నారు. ఉపా చట్టం కింద నమోదైన కేసులు 90 శాతం ఉత్తివేనని తేలినా ఇంతవరకు ఎందుకు దాన్ని ఉపసంహరించడం లేదని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టులు చేసి వారి జీవితాలను చిన్నాభిన్నం చేయవద్దని కోరారు. ఈనెల 26 నుంచి జూలై 30 వరకు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో, మండల కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇటీవల కాలంలో ఆరుగురిని ఉపా చట్టం నుంచి ఉపసంహరించినట్లు మిగతా వారందరినీ కూడా తప్పించి వారికి న్యాయం చేయాలన్నారు. ఇటీవలే ఓ న్యాయవాది భర్త దేవేందర్‌ను అక్రమంగా అరెస్టు చేయడానికి ఖండిస్తున్నామన్నారు. ఉపాలాంటి చట్టాల ద్వారా ప్రజాసంఘాల గొంతు నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

యూనిక్ హర్రర్ సినిమా


అవికా గోర్

మహేష్ భట్ సమర్పణతోపాటు ఆయన స్వీయ రచనలో రూపొందిన హర్రర్ చిత్రం '1920: హర్రర్స్ ఆఫ్ ది హార్ట్'. అవికా గోర్ ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రానికి కృష్ణ భట్ దర్శకత్వం వహించారు. విక్రమ్ భట్ ప్రొడక్షన్ పై రాకేష్ జునేజా, శ్వేతాంబరీ భట్ డా.రాజ్‌కిషోర్ ఖత్రే నిర్మించారు. ఈనెల 23న ఈ చిత్రం తెలుగులో విడుదల కానున్న నేపథ్యంలో నాయిక అవికా గోర్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. 'మహేష్ భట్, విక్రమ్ భట్ లాంటి లెజెండరీ ఫిల్మ్ మేకర్స్‌తో పని చేయడం అనేది నా కల. ఇదొక యూనిక్ హర్రర్ సినిమా ఇది. నాకు హర్రర్ సినిమాలు చూడటం ఇష్టమే. భయ పడుతూ చూస్తాను (నవ్వుతూ). 'రాజుగారి గది 3' హర్రర్ కామెడీ. కానీ ఈ సినిమా మాత్రం సీరియస్ హర్రర్ ఫిల్మ్. ఇలాంటి హర్రర్ సినిమా చేయడం నాకు ఇదే తొలిసారి. ఈ సినిమా కథ, కాన్సెప్ట్ కొత్తగా ఉంటాయి. ఇందులో కేవలం హర్రర్ కాకుండా ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్ కూడా ఉంది. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. ప్రేక్షకులు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. హీరో నాగార్జున నా మొదటి సినిమా నుంచి ఎంతో ప్రోత్సహిస్తున్నారు. ఇటీవల ఆయన నన్ను పాన్ వరల్డ్ స్టార్ అని అన్నారు. ఇది నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ప్రస్తుతం 'ఇందు' అనే వెబ్ సిరీస్, అలాగే ఆది సాయికుమార్‌తో 'అమరన్' చేస్తున్నాను' అని అవికాగోర్ చెప్పారు.

ఆ ఘనత ఎన్టీఆర్‌దే..

రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్ సొంతమని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు బీజం వేసిన ప్రజా నాయకుడిగా ఆయన పేరు చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోతుందని నటుడు రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని, 'కలయిక ఫౌండేషన్' అంతర్జాతీయ స్థాయిలో ఎన్టీఆర్ క్యారికేచర్, కవితల పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచినవారికి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా నగదు బహుమతులు ప్రదానం జరిగింది. రెండు విభాగాల్లో ప్రథములుగా నిలిచిన వారికి లక్ష రూపాయల చొప్పున, మిగతా విజేతలకు సుమారు అయిదు లక్షల రూపాయల నగదు బహుమతులు అందించారు. మాజీ ఐ.ఎ.ఎస్. అధికారి, విశ్రాంత హోమ్ సెక్రటరీ కె.పద్మనాభయ్య, ఆదాయపన్ను కమిషనర్ జీవన్ లాల్ లవాడియ, గజల్ శ్రీనివాస్, బృహస్పతి టెక్నాలజీస్ ఎమ్.డి రాజశేఖర్, సిఎస్.బి. ఐ.ఎ.ఎస్ అకాడమి డైరెక్టర్ బాల లత అతిథులుగా పాల్గొని, 'కలయిక ఫౌండేషన్' అధినేత చేరాల నారాయణ నిర్వహిస్తున్న కార్యక్రమాల తీరును అభినందించారు.



నవచిత్రం

కోటి మంది చూశారు



ప్రభాస్ శ్రీరాముడి పాత్రలో నటించిన చిత్రం 'ఆదిపురుష్'. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలుగులో విడుదల చేశారు. గత శుక్రవారం విడుదలైన ఈ చిత్రం విశేష ప్రేక్షకాదరణతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో రామ జయం, రఘురామ జయం పేరుతో సక్సెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మాటల రచయిత భీమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ,'తెలుగు ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఎంతో ఆదరిస్తున్నారు' అని తెలిపారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, 'నైజాంలో దాదాపు 500 స్క్రీన్స్‌కి పైగా సినిమాను రిలీజ్ చేశాం. తొలి రోజు నైజాంలో 13.65 కోట్ల రూపాయలు వసూళ్ళు వచ్చాయి. ఇది ఒక స్టార్ హీరోకు రికార్డ్ స్థాయి కలెక్షన్. రెండో రోజు దాదాపు 8 కోట్ల రూపాయలు వచ్చాయి. థియేటర్ల దగ్గర ప్రేక్షకుల స్పందన బాగుంది. కలెక్షన్స్ స్థిరంగా కొనసాగుతున్నాయి' అని తెలిపారు. 'నిన్నటి వరకు ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా కోటి మంది ప్రేక్షకులు చూశారు. అందుకే ఈ సభను రామకోటి ఉత్సవంగా పిలవాలని అనుకున్నాం. ఈ చిత్రంలో భాగమైన ప్రతి ఒక్కరూ అనుకున్నది ఏంటంటే..రామనామాన్ని ప్రతి గడపకు చేర్చాలని. ఆ ప్రయత్నంలో మేము సఫలీకృతం అయ్యాం. ట్రోల్ చేసేవారు కూడా పరోక్షంగా రాముడిని తలుచుకుంటున్నారు. ఎన్ని కాంట్రవర్సీలు వస్తున్నాయో అంతకంటే ఎక్కువ కలెక్షన్స్ వస్తున్నాయి. ఈ మూడు రోజుల్లో వచ్చిన వసూళ్లన్నీ సరికొత్త రికార్డులు సృష్టించాయి.

సాత్విక్ జోడీ వరల్డ్ నం.3

కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ ముంగిట భారత జోడీ



హైదరాబాద్ : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ సాధించనున్నారు. ఆదివారం జకర్తాలో జరిగిన మెన్స్ డబుల్స్ ఫైనల్లో వరల్డ్ చాంపియన్స్‌ను చిత్తు చేసిన సాత్విక్, చిరాగ్ ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్ చాంపియన్స్‌గా అవతరించిన సంగతి తెలిసిందే. కెరీర్ తొలి సూపర్ 1000 టైటిల్ సొంతం చేసుకున్న సాత్విక్, చిరాగ్.. అదే ఊపులో కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ నం.3కి చేరుకోనున్నారు. గత వారం ర్యాంకుల్లో ఆరో స్థానంలో నిలిచిన మనోళ్లు.. తాజా విజయంతో వరల్డ్ నం.3 జోడీ కానున్నారు. డబుల్స్‌లో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన భారత జోడీగా సాత్విక్, చిరాగ్ మరో రికార్డు సాధించనున్నారు. మంగళవారం ప్రపంచ బ్యాడ్మింటన్ అధికారికంగా ర్యాంకింగ్స్ విడుదల చేయనుంది!.

ధనాధన్ ద్వయం : గత ఏడాదిన్నరగా సాత్విక్, చిరాగ్ జోడీ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తుంది. వరుసగా సూపర్ విజయాలు సాధిస్తుంది. 2022 చారిత్రక థామస్ కప్ పసిడి సాధించిన సాత్విక్, చిరాగ్.. అదే ఏడాది కామన్‌వెల్త్ క్రీడల్లో మెన్స్ డబుల్స్ చాంపియన్స్‌గా నిలిచారు. టోక్యోలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో కాంస్య పతకం అందుకున్నారు. ఫ్రెంచ్ ఓపెన్ విజయంతో సూపర్ 750 టైటిల్‌ను ఖాతాలో వేసుకున్నారు. 2023 సైతం సాత్విక్, చిరాగ్‌ల విజయాలకు నెలవైంది. మార్చిలో స్విస్ ఓపెన్ నెగ్గిన సాత్విక్, చిరాగ్.. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పసిడి సాధించిన భారత తొలి డబుల్స్ జోడీగా చరిత్ర సృష్టించారు. కానీ జూన్ తర్వాత మనోళ్లు కాస్త తడబడ్డారు. తక్కువ ర్యాంక్ షట్లర్లతో మూడు గేముల మ్యాచుల్లో పరాజయాలు చవిచూశారు. థాయ్‌లాండ్ ఓపెన్‌లో వరల్డ్ నం.13 జోడీ ముందు తలొంచారు. సింగపూర్ ఓపెన్‌లో తొలి రౌండ్లోనే అనూహ్య పరాజయం పాలయ్యారు. సాత్విక్, చిరాగ్ జోడీకి పతక దాహం తగ్గిందనే విమర్శ వినపడగానే.. ఇండోనేషియా ఓపెన్‌లో చారిత్రక విజయంతో దూసుకొచ్చారు. 'పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత దిశగా ఈ విజయం చాలా పెద్దది. టాప్ షట్లర్లు అందరూ పోటీపడిన సూపర్ సిరీస్‌లో మనోళ్లు విజేతలుగా నిలిచారు. ఇండోనేషియా ఓపెన్ టైటిల్ కొట్టడమే చూడవద్దు.. సాత్విక్, చిరాగ్ ఆ టైటిల్ సాధించిన తీరు అద్వితీయం. సాత్విక్, చిరాగ్‌లు పొరపాటుకు తావులేని ఆట ఆడారు' అని జాతీయ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు.

ఆటలు

భవాని దేవికి కాంస్యం

ఆసియా ఫెన్సింగ్ చాంపియన్‌షిప్స్

న్యూఢిల్లీ : భారత ఫెన్సింగ్‌లో సరికొత్త చరిత్ర. భారత ఫెన్సింగ్ ముఖచిత్రం సి.ఏ భవాని దేవి చరిత్ర సృష్టించింది. ఆసియా ఫెన్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో పతకం సాధించిన భారత తొలి ఫెన్సర్‌గా రికార్డు సాధించింది. వరల్డ్ నం.1, ప్రపంచ చాంపియన్ మిసాకి ఎమురా (జపాన్)పై క్వార్టర్‌ఫైనల్లో 15-10తో చారిత్రక విజయం సాధించిన చేసిన భవాని దేవి.. భారత ఫెన్సింగ్ చరిత్రలో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. కెరీర్‌లో అగ్రశ్రేణి ఫెన్సర్లపై విజయం సాధించటమే లక్ష్యంగా పెట్టుకున్న భవాని దేవి.. జపాన్ సూపర్‌స్టార్ మిసాకి ఎమురాకు షాకిస్తూ ఆసియా ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ కాంస్య పతకం సొంతం చేసుకుంది. క్వార్టర్‌ఫైనల్లో ఎమురాపై మెరిసిన భవాని దేవి.. సెమీఫైనల్లో ఉజ్బెకిస్థాన్ ఫెన్సర్ జేనాబ్ చేతిలో 14-15తో పరాజయం పాలైంది. 14-14తో సమవుజ్జీలుగా నిలిచిన తరుణంలో 'ఎర్లీ స్టార్ట్' కారణంగా భవానికి దేవికి రిఫరీ రెడ్ కార్డ్ చూపించాడు. భవాని దేవి వీడియో రిఫరల్ కోరినా.. రిఫరీ తిరస్కరించాడు. ఉత్కంఠగా సాగిన సెమీస్‌లో ఓడిన భవాని దేవి కాంస్య పతకం దక్కించుకుంది. 'ఇది నాకు గొప్ప సందర్భం. ఆసియా చాంపియన్‌షిప్స్ పతకం సాధించిన తొలి ఫెన్సర్‌గా నిలిచినందుకు గర్వంగా ఉంది. క్వార్టర్స్‌లో మిసాకి ఎమురాపై విజయం సాధించటం మరచిపోలేనిది. ఎమురాకు గత మూడు మ్యాచుల్లో తలొంచాను. గత ఆసియా చాంపియన్‌షిప్స్ ప్రీ క్వార్టర్స్‌లో వెనక్కి తగ్గాను. ఇప్పుడు ఆమె కోసం ప్రత్యేక ప్రణాళికతో సిద్ధమయ్యాను. ఆ దిశగా విజయం సాధించాను' అని సి.ఏ భవాని దేవి తెలిపింది. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో చారిత్రక పతకం సాధించిన భవాని దేవికి భారత ఫెన్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి రాజీవ్ మెహతా అభినందనలు తెలిపారు. జులై 22-30న ఇటలీలోని మిలాన్‌లో జరుగనున్న ప్రపంచ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్స్ కోసం భవాని దేవి సన్నద్ధం కానుంది.





నేడు బల్కంపేట శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం

నవతెలంగాణ-బేగంపేట

రాష్ట్రంలోని ఇంత ప్రసిద్ధి చెందిన బల్కంపేట రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి కళ్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈవో అన్నపూర్ణ తెలిపారు. సోమవారం దేవాలయంలో మాజీ కార్పొరేటర్ శేషు కుమారి, నాయకులు పాలకమండలి సభ్యులు అమ్మవారి



అద్భుతంగా అలంకరించి అమ్మవారిని పెండ్లి కూతురుగా సుందరంగా అలంకరించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ ఈసారి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, ఎప్పటికప్పుడు వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ వారి సలహో సూచనలుతో ముందుకు వెళ్తా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహాయం సహకారాలు అందించడంతో కళ్యాణం ఎంతో అద్భుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. క్యూలైన్ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని, వీఐపీ ద్వారా దర్శన భాగ్యం కల్పిస్తామని వారు తెలిపారు. ఈసారి కళ్యాణ మహోత్స వానికి దాదాపు 12 లక్షల మంది భక్తులు హాజరవుతారని, వారి ఎటువంటి ఇబ్బందులు తెలత్తకుండా అధికారులు, పోలీసులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, పాలకమండలి సభ్యులు ముందుండి చర్యలు చేపడతారన్నారు. భక్తులకు అసౌకర్యం కలవకుండా మంచి నీటిని, ప్రసాదాలను స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేశాయని తెలిపారు. అమీర్‌పేట చౌరస్తా నుంచి ప్రసాద కౌంటర్లను స్వచ్ఛంద సంస్థ వారే నిర్వహిస్తున్నారని తెలిపారు.


కొలను లక్ష్మి బాల్‌రెడ్డి
కార్పొరేటర్

సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి మాట్లాడుతూ బల్కంపేట రేణుక ఎల్లమ్మ దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఎంతో మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు రాష్ట్రాల నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని వారికి తగ్గట్టుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయిస్తున్నారన్నారు. అలాగే అధికారులు పాలక మండలి సభ్యులు అందుబాటులో ఉంటూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్నారన్నారు. మాజీ కార్పొరేటర్ శేషు కుమారి మాట్లాడుతూ రాత్రి పగలు అనే తేడా లేకుండా అందరూ కఋషి చేస్తున్నరన్నారు. భక్తుల సహాయ సహకారాలతో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామని, వివిధ ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, భక్తులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే గుడి పరిసర ప్రాంతాలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే ఎల్లవేళలా పాలకమండలి సభ్యులు అందుబాటులో ఉంటారని, వీటితోపాటు స్వచ్ఛంద సంస్థ నాయకులు కూడా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులు కళ్యాణం వీక్షించేందుకు స్క్రీన్‌లను ఏర్పాటు చేయించామని, కళ్యాణం అయిపోయిన తర్వాత ఎదుర్కోళ్లు ఉంటాయని, వాటికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని వాటిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఆమె తెలిపారు. ఎప్పటికప్పుడు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దగ్గరుండి తిలకిస్తారని ఆమె తెలిపారు.


ఎన్. శేషు కుమారి
మాజీ కార్పొరేటర్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

వినియోగదారుల కమిషన్‌ను ఎప్పుడు నియమిస్తారు? : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మెన్‌ను ఎప్పుడు నియమిస్తారో నాలుగు వారాల్లోగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని హైకోర్టు ఆదేశించింది. విచారణను వచ్చేనెల 25కు వాయిదా వేసింది. కమిషన్‌కు చైర్మెన్‌ను వెంటనే నియమించేలా ఉత్తర్వులివ్వాలంటూ న్యాయవాది బాగ్లేకర్ ఆకాశ్ కుమార్ వేసిన పిల్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీ ధర్మాసనం సోమవారం విచారించింది. జస్టిస్ ఎంఎస్‌కే జైస్వాల్ పదవీ విరమణ చేశాక కమిషన్ చైర్మెన్‌గా ఎవరినీ నియమించలేదని పిటిషనర్ వాదించారు.

వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలి

జీహెచ్ఎంసీ, మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డు కమిటీలను ఎప్పుడు ఏర్పాటు చేస్తారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణను ఆగస్టు 21కి వాయిదా వేసింది. చట్ట ప్రకారం, రాజ్యాంగ అధికరణం ప్రకారం వార్డు కమిటీలను స్థానిక ప్రజలతో ఏర్పాటు చేయాలని, ఈ విధంగా చేయకుండా ప్రభుత్వం అధికారులతో వార్డు కార్యాలయాలను తెరుస్తోందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు చేసింది. దీనిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీ ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.

ఆర్బీఐ గవర్నర్‌కు హైకోర్టు నోటీసు

ఏపీ కోఆపరేటివ్ మహేష్ బ్యాంక్ రోజు వారీ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఒక అధికారిని నియమించాలని ఏప్రిల్ 24న హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయలేదంటూ దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్‌కు హైకోర్టు నోటీసులను జారీ చేసింది. ఏపీ మహేశ్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ షేర్‌హోల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ భాస్కర్‌రెడ్డి విచారణ జరిపి ఆర్బీఐ గవర్నర్‌కు నోటీసులిచ్చారు. ఏపీ మహేశ్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులు, వాటాదారుల ప్రయోజనాలను రక్షించడంతోపాటు బ్యాంకు రోజువారీ లావాదేవీలను యధావిధిగా కొనసాగించేందుకు రిజర్వు బ్యాంక్ చర్యలు చేపట్టేలా గతంలో హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఆర్బీఐ ఒక అధికారిని నియమించాలని ఆదేశంచింది. ఈ ఉత్తర్వులను కావాలనే అమలు చేయలేదంటూ ఏపీ మహేష్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ షేర్ హోల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

'హరితహాసం' ఆవిష్కరించిన సీఎం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ మార్గదర్శకత్వంలో, ప్రముఖ కార్టూనిస్ట్ మృత్యుంజయ గీసిన 'హరితహాసం' కార్టూన్ సంకలనాన్ని సోమవారం ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆవిష్కరించారు. పుస్తకంలోని కార్టూన్లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. పచ్చదనం ప్రాధాన్యతను వివరిస్తూ, సందేశాత్మకంగా కార్టూన్లు గీశారని అభినందించారు. కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ వేణుగోపాలాచారి, ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, రాఘవ, కరుణాకర్ రెడ్డి, పుస్తక సంకలనం చేసిన కార్టూనిస్ట్ మృత్యుంజయ, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి సాహిత్య పురస్కారానికి ఎన్ గోపీ ఎంపిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారత జాగృతి సంస్థ ఇచ్చే ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహిత్య పురస్కారానికి డాక్టర్ ఎన్ గోపి ఎంపికయ్యారు. జూన్ 21వ తేదీ ఉదయం ఆబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో జరిగే కార్యక్రమంలో భారత జాగృతి అధ్యక్షులు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ అవార్డును భారత జాగృతి సంస్థ ఈ ఏడాదే ప్రవేశపెట్టింది. ఆ సంస్థ ఇచ్చే తొలి అవార్డును ఎన్ గోపీ అందుకోనున్నారు. ఆయన ఇప్పటి వరకు 56 పుస్తకాలు రచించారు. వాటిలో 26కవితా సంకలనాలు,7వ్యాస సంకలనాలు, 5 అనువాదాలు ఉన్నాయి.ఆయన రచనలు అన్ని భారతీయ భాషల లోకి అనువాదం అవడంతో పాటు జర్మన్, పర్షియన్, రష్యన్ వంటి భాషలలోకి కూడా అనువాదం అయ్యాయి. ఆయన తెలుగు యూనివర్సిటీకి వైస్ చాన్సలర్‌గా, కాకతీయ, ద్రవిడ యూనివర్సిటీలకు ఇన్చార్జి వీసీగా పనిచేశారు.

'మెర్క్యురియల్ రైజ్ ఆఫ్ తెలంగాణ'

- టేబుల్ బుక్‌ను ఆవిష్కరించిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తొమ్మిదేండ్ల కాలంలో అన్ని రంగాల్లో రాష్ట్రం సాధించిన ప్రగతిని నివేదిస్తూ ఫొటోలు, సమాచారంతో, సీఎం కేసీఆర్ సూచనలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ 'మెర్క్యురియల్ రైజ్ ఆఫ్ తెలంగాణ'ను సీఎం కేసీఆర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు టి.హరీశ్ రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు రాజీవ్‌శర్మ, సీఎం ప్రధాన సలహాదారులు సోమేశ్ కుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు ముషరఫ్, హరిచందన తదితరులు ఉన్నారు. తొలి కాపీలను సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిలకు సీఎస్ శాంతి కుమారి అందజేశారు.

రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌కు ట్రెసా అభినందనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ కమిషనర్, ఐజీ, సర్వే అండ్ సెటిల్మెంట్ కమిషనర్‌గా, భూ భారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా నవీన్‌మిట్టల్ అదనపు బాధ్యతలు చేపట్టడంపై ట్రెసా హర్షం వ్యక్తం చేసింది. రెవెన్యూ ముఖ్యకార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్‌మిట్టల్‌ను సచివాలయంలో సోమవారం ట్రెసా ఆధ్వర్యంలో సన్మానించారు. ట్రెసా అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్‌కుమార్‌లతో కూడిన ప్రతినిధి బందం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ విభాగాలన్ని ఒకే దగ్గరికి రావడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రెవెన్యూలో మిగిలిపోయిన డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతులతో పాటు కింది స్థాయిలో అన్ని కేడర్ల పదోన్నతులు ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి ముందే చేపట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వీఆర్వోలు, వీఆర్ఏల కారుణ్య నియామకాలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మిట్టల్ సానుకూలంగా స్పందించి సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్లి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన్ను కలిసిన వారిలో అసోసియేట్ అధ్యక్షులు మన్నె ప్రభాకర్, రాష్ట్ర నాయకులు పి.రమేష్, నజీమ్‌ఖాన్, సైదులు, రమన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బండి విజయలక్ష్మికి డీటీ పోస్టు

- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో మృతి చెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చల్లమల్ల శ్రీనివాస్‌రావు భార్య బండి విజయలక్ష్మికి డిప్యూటీ తహసీల్దార్ పోస్టు కేటాయిస్తూ రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ నియామక పత్రాలను రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుమ్మలూరులో జరిగిన హరితహారం వేదికపై సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అందజేశారు.

బీఆర్ఎస్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ : రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ ప్రారంభమైందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన సమక్షంలో కుత్బుల్లాపూర్, రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ హామీనీ నెరవేర్చలేదని విమర్శించారు.

పరస్పర గౌరవం,సహకారమే ప్రాతిపదిక

బాధ్యతతో వ్యవహరిస్తేనే ప్రపంచ శాంతి, అభివృద్ధికి దోహదం

- అమెరికాకు స్పష్టం చేసిన చైనా
- జిన్‌పింగ్‌తో బ్లింకెన్ భేటీ

బీజింగ్ : చైనా - అమెరికా సంబంధాలు ప్రపంచ దేశాలకు అవసరమని చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. జిన్‌పింగ్ గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్స్‌లో సోమవారం బ్లింకెన్‌తో సమావేశమయ్యారు. ఈ రెండు దేశాలు సరైన పంథాను కనుగొనగలిగి, ఆ మార్గంలో పయనించగలిగితే మానవాళి భవిష్యత్ మెరుగ్గా వుంటుందని జిన్‌పింగ్ పేర్కొన్నారు. అమెరికన్ల మాదిరిగానే చైనీయులు కూడా విశ్వసనీయమైన, గౌరవప్రదమైన, స్వావలంబన కలిగిన వ్యక్తులని, ఇరువురికీ మరింత మెరుగైన జీవితం చేపట్టే హక్కు వుందని అన్నారు. ఇరు దేశాలు ఒకరికొకరు ముప్పుగా పరిగణించేకన్నా, ఇరు దేశాల ఉమ్మడి ప్రయోజనాలను గుర్తించి, వాటికి విలువనిచ్చి, వారి రంగాల్లో విజయం సాధించడమనేది ఒక అవకాశమని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ప్రజల కోసం, ప్రపంచ దేశాల కోసం, ఇరు దేశాల మధ్య సంబంధాలు సక్రమంగా నిర్వహించడం కోసం బాధ్యతతో ఇరు దేశాలు వ్యవహరించాల్సి వుందన్నారు. ఈ రకంగా వ్యవహరించగలిగితేనే, ఈ రెండు దేశాలు ప్రపంచ శాంతికి, అభివృద్ధికి దోహదపడతాయన్నారు. తద్వారా ప్రపంచ దేశాలకు సాయపడతాయన్నారు.

ప్రధాన దేశాల మధ్య పోటీ అనేది అమెరికా సొంత సమస్యలను, ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించవచ్చని, కానీ అది ప్రస్తుత ధోరణి కాదని అన్నారు. అమెరికా ప్రయోజాలను చైనా గౌరవిస్తుందని, అమెరికాను సవాలు చేయాలని గానీ లేదా పక్కకు నెట్టాలని గానీ చైనా భావించదని స్పష్టం చేశారు. అలాగే అమెరికా కూడా చైనాను గౌరవించాలన్నారు. చైనా చట్టబద్ధమైన హక్కులను, ప్రయోజనాలను దెబ్బతీయరాదన్నారు. ఏ ఒక్క పక్షమూ కూడా ఎదుటి పక్షాన్ని తనకిష్టం వచ్చినట్లు మార్చడానికి ప్రయత్నించరాదన్నారు. అలాగే అభివృద్ధికి గల చట్టబద్ధమైన హక్కును కూడా హరించివేయరాదన్నారు. చైనా, అమెరికా సంబంధాలు సక్రమంగా, స్థిరంగా వుండాలనే చైనా ఎల్లప్పుడూ కోరుకుంటుందని స్పష్టం చేశారు. వివిధ సవాళ్లను, ఇబ్బందులను అధిగమించి, ఒక సరైన పంథాను కనుగొని ఆ మార్గంలో ముందుకు పయనించాలని అన్నారు. పరస్పర గౌరవంతో, శాంతియుత సహజీవనంతో వ్యవహరించాలన్నారు. అమెరికా సహకారాన్ని కోరుకుంటుందా, సంఘర్షణనే కోరుకుంటుందా ఏదో ఒకటి తేల్చుకోవాలని జిన్‌పింగ్ సూటిగానే చెప్పారు. హేతుబద్ధమైన, ఆచరణాత్మక వైఖరి అవలంబించి, చైనాతో కలిసి పనిచేయాల్సిందిగా ఆయన బ్లింకెన్‌ను కోరారు.

సుదీర్ఘంగా విదేశాంగ మంత్రుల చర్చలు

ప్రస్తుతం బీజింగ్‌లో పర్యటిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సోమవారం చైనా విదేశాంగ మంత్రి కిన్ గాంగ్‌తో దాదాపు ఐదు గంటల పాటు చర్చలు జరిపారు. అయితే చర్చల గురించి ఇరు పక్షాలు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. "వాస్తవికతతో కూడిన నిర్మాణాత్మక చర్చలు" గా బ్లింకెన్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ అభివర్ణించారు. ఇటీవల చైనా విదేశాంగ మంత్రిగా పనిచేసిన కిన్ గతంలో వాషింగ్టన్‌లో బీజింగ్ రాయబారిగా వున్నారు. "బ్లింకెన్ అనేక అంశాలను ప్రస్తావించారు. అలాగే సహకారానికి గల అవకాశాలను అన్వేషిస్తూ, అంతర్జాతీయ అంశాలపై పరస్పరం అభిప్రాయాలు తెలుసుకుంటూ చైనాతో ఆసక్తి, ప్రయోజనాలు కలిగిన పలు అంశాలను చర్చించారు." అని మిల్లర్ పేర్కొన్నారు. అమెరికన్ల విలువలు, ప్రయోజనాల కోసం తాము ఎప్పుడూ నిలబడతామని బ్లింకెన్, కిన్‌కు తెలియజేశారని చెప్పారు. ప్రపంచం పట్ల తమకు గల దార్శనికతను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ మిత్రులతో, భాగస్వాములతో కలిసి పనిచేస్తామని చెప్పారని తెలిపారు. ఈ చర్చల వివరాలను తెలియజేస్తూ చైనా క్లుప్తంగా ఒక ప్రకటనను విడుదల చేసింది. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధానంగా తైవాన్‌పైనే చర్చ జరిగిందని పేర్కొంది. చైనా కీలక ప్రయోజనాలకు తైవాన్ అంశం కీలకమైనదని కిన్ గాంగ్ వ్యాఖ్యానించారు. చైనా-అమెరికా సంబంధాల్లో కూడా ఇదే అత్యంత కీలకాంశం, అత్యంత ముప్పు కలిగిన అంశం కూడా ఇదేనని కిన్, బ్లింకెన్‌కు తెలియజేసినట్లు చైనా ప్రభుత్వ మీడియా తెలిపింది.

బ్లింకెన్, కిన్‌ల మధ్య జరిగిన చర్చలు రెండు దేశాల మధ్య గల తీవ్రమైన విభేదాలను తేటతెల్లం చేశాయని చైనా విదేశాంగ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు విలేకర్లతో వ్యాఖ్యానించారు. రెండు దేశాల మధ్య విమానాల సంఖ్యను విస్తరించడానికి ఉభయులూ అంగీకరించారు.

నిరుద్యోగుల ఓట్లకు గాలం!

రోజ్‌గార్ మేళాలు నేతి బీరలో నెయ్యి చందమే



న్యూఢిల్లీ : నేతి బీరకాయలో నెయ్యి ఉండడం ఎంత వాస్తవమో మోడీ ప్రభుత్వం ప్రారంభించిన రోజ్‌గార్ మేళాలలో ఉద్యోగాల కల్పన కూడా అంతే వాస్తవం. ఈ సంవత్సరం లోగా పది లక్షల పోస్టులను భర్తీ చేయడమే లక్ష్యంగా చేపట్టిన 'మిషన్ రిక్రూట్‌మెంట్' ప్రక్రియ నిరుద్యోగ యువత ఓట్లకు గాలం వేయడం కోసమేనన్నది జగమెరిగిన సత్యం. ఓ వైపు ప్రైవేటీకరణకు పెద్దపీట వేస్తూ మరోవైపు ఇలాంటి మేళాలు జరపడం ద్వారా లక్ష్యం ఏ విధంగా నెరవేరుతుందో ప్రభుత్వానికే తెలియాలి. పైగా వివిధ శాఖలలో శాశ్వత నియామకాలకు స్వస్తి చెప్పి సిబ్బందిని ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించుకుంటూ కాలక్షేపం చేస్తోంది. ఇక కాంట్రాక్ట్ ఉద్యోగాల సంగతి సరేసరి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. పేరుకు రోజ్‌గార్ మేళాలు అని చెబుతున్నప్పటికీ ఇవన్నీ స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఆర్ఆర్‌బీ వంటి నియామక సంస్థలు చేపట్టినవే. అంటే సాధారణంగా జరిగే నియామక ప్రక్రియలకే ప్రభుత్వం ఓ కొత్త పేరు పెట్టి తానేదో నిరుద్యోగులను ఉద్ధరిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటోంది. దేశ రక్షణలో ఎంతో కీలకమైన త్రివిధ దళాలలో శాశ్వత నియామకాలకు మంగళం పాడిన కేంద్రం, అగ్నివీర్ పేరిట నిర్దిష్ట కాలపరిమితికి లోబడిన నియామకాలకు తెరతీసి నిరుద్యోగులతో ఆటలాడుతున్న విషయం తెలిసిందే. నిజానికి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలంటూ హామీ ఇచ్చి 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ఆ తర్వాత నిరుద్యోగుల ఊసే మరిచిపోయారు. తొమ్మిది సంవత్సరాల పాటు పోస్టుల భర్తీకి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వని మోడీకి ఇప్పుడు హఠాత్తుగా నిరుద్యోగులు గుర్తుకొచ్చారు. 2024లో జరగబోయే లోక్‌సభ ఎన్నికలలో ఎలాగైనా విజయం సాధించి, హ్యాట్రిక్ కొట్టాలన్న ఉద్దేశంతోనే ఇప్పుడు నిరుద్యోగులకు వల విసిరారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకూ ఆరు రోజ్‌గార్ మేళాలు నిర్వహించింది. 4,30,546 మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని చెబుతోంది. అయితే 2022 మార్చి నాటికి ఖాళీగా ఉన్న పది లక్షల పోస్టులను 18 నెలలలో భర్తీ చేయాలని ప్రధాని మోడీ గత సంవత్సరం జూన్‌లో అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం అక్టోబర్ 14న తొలి రోజ్‌గార్ మేళా జరిగింది. భర్తీ చేసినట్లు ప్రభుత్వం చెప్పుకుంటున్న పోస్టులలో 1.38,986 పోస్టులు రైల్వేలకు చెందినవి. అయినప్పటికీ ఇంకా లక్షలాది పోస్టులు ఆ శాఖలో ఖాళీగానే ఉన్నాయి. సిగ్నలింగ్ వ్యవస్థలో తగినంత మంది సిబ్బంది లేకపోవడం, ఉన్న వారిపై ఒత్తిడి పెరగడం వల్లనే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తపాలా శాఖలో 68,225 పోస్టులు, హోం శాఖలో 43,592 పోస్టులు భర్తీ చేశామని ప్రభుత్వం చెప్పుకొచ్చింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఫైనాన్స్ సర్వీసులలో 33.743 పోస్టులు, రక్షణ రంగంలో 18,635, రెవెన్యూ శాఖలో 14,952, ఉన్నత విద్యలో 11,536 పోస్టులు భర్తీ అయ్యాయి. ఈ నియామకాలలో ఎక్కువగా గ్రూప్ బీ, గ్రూప్ సీ పోస్టులకు సంబంధించినవే.

ఆకుపచ్చని తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

- శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రాన్ని ఆకుపచ్చని తెలంగాణ మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హరితోత్సవం సందర్భంగా అసెంబ్లీ ఆవరణంలో ఆయనతో పాటు డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు, ప్రభుత్వ విప్ ఎమ్.ఎస్ ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ.. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనేది గతంలో ఒక నినాదంగానే ఉండేదనీ, తెలంగాణ వచ్చాక అది ఆచరణ రూపంలోకి వచ్చిందని తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా రిపోర్ట్ ప్రకారం 2015 నుండి 21 మధ్య రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 6.85 శాతం పెరిగిందనీ, గ్లోబల్ సిటీగా ఉన్న హైదరాబాద్ నేడు గ్రీన్ సిటీగా రూపొందిందని చెప్పారు.

మరోసారి సమ్మెకు టీచర్ల సన్నద్ధం

- వేతన పెంపుపై సర్కారు మీనమేషాలపై ఆగ్రహం

లండన్ : దీర్ఘకాలంగా వేతన పెంపునకు సంబంధించి రిషి సునాక్ నేతృత్వంలోని కన్సర్వేటివ్ ప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరిని నిరసిస్తూ ఇంగ్లండ్ వ్యాప్తంగా టీచర్లు మరోసారి సమ్మె చేయనున్నారు. జులై 5, 7 తేదీల్లో దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు సమ్మె ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు ప్రకటించాయి. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు పూర్తిగా లేదా పాక్షికంగా మూతపడతాయి. ప్రస్తుతమున్న ద్రవ్యోల్బణానికన్నా చాలా తక్కువ స్థాయిలో అంటే 4.3శాతం వేతన పెంపును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనిని నాలుగు ప్రధాన ఉపాధ్యాయ సంఘాల సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో తిరిగి చర్చలు చేపట్టాల్సిందిగా సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా పాఠశాలల బడ్జెట్‌ను పెంచాలని, వేతన పెంపు కోసం అదనపు నిధులు అందచేయాలని ఎన్ఈయూ, ఎన్ఏఎస్‌యూడబ్ల్యూటీ, ఎన్ఏహెచ్‌టీ, ఎఎస్‌సీఎల్ డిమాండ్ చేశాయి.. తీసుకోవాల్సిన కార్యాచరణ అంతా విద్యాశాఖ మంత్రి గిలియన్ కీగన్ పరిధిలోనే వుందని ఎన్ఇయు జాయింట్ ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మేరీ బూస్టెడ్, కెవిన్ కోర్ట్నీ చెప్పారు.

ఈ వివాదాన్ని త్వరగా పరిష్కరించేందుకు సత్వరమే చర్చలు జరపాల్సిందిగా ప్రతీసారి తాము విద్యా శాఖ మంత్రిని కోరుతున్నామని వారు చెప్పారు. స్కాట్లండ్, వేల్స్‌ల్లో వేతన వివాదాలను పరిష్కరించారు. ఇంగ్లండ్‌లో మాత్రం ఈ వివాదాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకురాకపోవడంపై ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు స్పందిస్తూ, ఎవరూ కావాలని సమ్మె కార్యాచరణకు దిగాలని అనుకోరు, కానీ ఈ వివాదాన్ని పరిష్కరించే ఉద్దేశ్యమే తమకు లేనట్లు విద్యాశాఖ మంత్రి వ్యవహరిస్తున్నప్పుడు ఉపాధ్యాయులకు మరో ప్రత్యామ్నాయం లేకపోయిందని చెప్పారు.

బాసర త్రిపుల్‌ఐటీ ప్రవేశాల దరఖాస్తు గడువు 22 వరకు పొడిగింపు

- ఆర్జీయూకేటీ బాసర వీసీ వెంకటరమణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) బాసర త్రిపుల్‌ఐటీలో 2023-24 విద్యాసంవత్సరంలో ఆరేండ్ల సమీకృత బీటెక్ కోర్సులో ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఆర్జీయూకేటీ ఉపకులపతి (వీసీ) వి వెంకటరమణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. షెడ్యూల్ ప్రకారం సోమవారంతో గడువు ముగిసిన విషయం తెలిసిందే. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పణ గడువును ఈనెల 22 వరకు పొడిగించామని పేర్కొన్నారు. వికలాంగులు, సీఏపీ, ఎన్‌సీసీ, క్రీడాకారులకు దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 27 వరకు అవకాశముందని తెలిపారు. ఆర్జీయూకేటీకి ఎంపికైన అభ్యర్థుల జాబితాను వచ్చేనెల మూడో తేదీన విడుదల చేస్తామని వివరించారు. దరఖాస్తు ఫీజు ఓసీ, బీసీలకు రూ.500, ఎస్సీ, ఎస్టీలకు రూ.450, ఇతర రాష్ట్రాలు, అంతర్జాతీయ విద్యార్థులకు రూ.1,500, ఎన్ఆర్ఐ విద్యార్థులకు వంద డాలర్లు చెల్లించాలని చెప్పారు. ఈ ఏడాది జూన్ ఒకటి నాటికి 18 ఏండ్లు నిండకుండా ఉన్న వారే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని స్పష్టం చేశారు. ఎస్సీ,ఎస్టీలకు మూడేండ్లు మినహాయింపు ఉంటుందని వివరించారు. ఇతర వివరాలకు www.rgukt.ac.in, www.admissions.rgukt.ac.in వెబ్‌సైట్లను సంప్రదించాలని సూచించారు.

మరోసారి సమ్మెకు టీచర్ల సన్నద్ధం

- వేతన పెంపుపై సర్కారు మీనమేషాలపై ఆగ్రహం

లండన్ : దీర్ఘకాలంగా వేతన పెంపునకు సంబంధించి రిషి సునాక్ నేతృత్వంలోని కన్సర్వేటివ్ ప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరిని నిరసిస్తూ ఇంగ్లండ్ వ్యాప్తంగా టీచర్లు మరోసారి సమ్మె చేయనున్నారు. జులై 5, 7 తేదీల్లో దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు సమ్మె ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు ప్రకటించాయి. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు పూర్తిగా లేదా పాక్షికంగా మూతపడతాయి. ప్రస్తుతమున్న ద్రవ్యోల్బణానికన్నా చాలా తక్కువ స్థాయిలో అంటే 4.3శాతం వేతన పెంపును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనిని నాలుగు ప్రధాన ఉపాధ్యాయ సంఘాల సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో తిరిగి చర్చలు చేపట్టాల్సిందిగా సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా పాఠశాలల బడ్జెట్‌ను పెంచాలని, వేతన పెంపు కోసం అదనపు నిధులు అందచేయాలని ఎన్ఈయూ, ఎన్ఏఎస్‌యూడబ్ల్యూటీ, ఎన్ఏహెచ్‌టీ, ఎఎస్‌సీఎల్ డిమాండ్ చేశాయి.. తీసుకోవాల్సిన కార్యాచరణ అంతా విద్యాశాఖ మంత్రి గిలియన్ కీగన్ పరిధిలోనే వుందని ఎన్ఇయు జాయింట్ ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మేరీ బూస్టెడ్, కెవిన్ కోర్ట్నీ చెప్పారు. ఈ వివాదాన్ని త్వరగా పరిష్కరించేందుకు సత్వరమే చర్చలు జరపాల్సిందిగా ప్రతీసారి తాము విద్యా శాఖ మంత్రిని కోరుతున్నామని వారు చెప్పారు. స్కాట్లండ్, వేల్స్‌ల్లో వేతన వివాదాలను పరిష్కరించారు.

బిజినెస్

నాలుగు నెలల్లో ట్రూజెట్ సేవల పునరుద్ధరణ

- ఎన్ఎస్ ఎయిర్‌లైన్స్‌కు 85 శాతం వాటా



హైదరాబాద్ : వచ్చే మూడు, నాలుగు నెలల్లో ట్రూజెట్ విమాన సేవలను పునరుద్ధరించనున్నట్టు ఎన్ఎస్ ఏవియేషన్ ఛైర్మన్ మహమ్మద్ అలీ, వైస్ చైర్మెన్ ఇషా అలీ తెలిపారు. ట్రూజెట్‌లో తాము 85 శాతం వాటాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ట్రూజెట్ విలువను రూ.450 కోట్లుగా లెక్కించారన్నారు. వచ్చే ఆరు నెలల్లోనే 10 విమానాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. వచ్చే రెండేళ్లలో 30 ఎయిర్‌క్రాఫ్ట్‌లను తీసుకోవాలని నిర్దేశించుకున్నామన్నారు. ఇందుకోసం రూ.200-300 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలంలో మొత్తంగా 100 ఎయిర్‌క్రాఫ్ట్‌లకు విస్తరించాలని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. ట్రూజెట్ సేవలు ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నాయన్నారు. తాము మానవ వనరులు, ఎయిర్‌క్రాఫ్ట్‌లను సమకూర్చుకున్న తర్వాత పునరుద్ధరణకు డీజీసీఏకు దరఖాస్తు చేసుకోనున్నామని పేర్కొన్నారు. 100 ఎయిర్‌క్రాఫ్ట్‌లను అందుబాటులోకి తీసుకురావడంతో 2,000 మందికి ఉపా ధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ట్రూజెట్ సేవలను తిరిగి ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి ఉమేష్ పేర్కొన్నారు.

వినిమయం పెరగొచ్చు..

- రూ.2వేల నోట్ల వెనక్కిపై ఎస్‌బీఐ రీసెర్చ్



న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఇటీవల రూ.2,000 నోట్ల ఉపసంహరించుకోవాలని ప్రకటించడంతో దేశంలో వినిమయం పెరగనుందని ఎస్‌బీఐ రీసెర్చ్ ఓ నివేదికలో పేర్కొంది. బ్యాంకు డిపాజిట్లు, రుణాల చెల్లింపు, వినియోగం, రిటైల్ డిజిటల్ కరెన్సీ వినియోగం సహా ఆర్థిక వృద్ధిని పెంచనుందని విశ్లేషించింది. రూ.2వేల నోటును ఉపసంహరించుకోవడం వల్ల వినియోగ డిమాండ్‌లో తక్షణ పెరుగుదల ఉండొచ్చని ఎస్‌బీఐ గ్రూప్ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ సౌమ్య కాంతి ఘోష్ పేర్కొన్నారు. "రూ.2వేల నోటును ఉపసంహరించుకునే క్రమంలోనూ చట్టబద్ధమైన టెండర్‌గా అవకాశం కల్పించడంతో వినియోగం ఊపందుకుంది. ముఖ్యంగా బంగారం, ఆభరణాలు, మొబైల్ ఫోన్‌లు, అత్యాధునిక వినియోగ వస్తువులు, రియల్ ఎస్టేట్ తదితర వాటి కొనుగోళ్లు పెరగొచ్చు" అని సౌమ్య కాంతి ఘోష్ తెలిపారు. ఇంధన కేంద్రాల్లో నగదు విలువ లావాదేవీలు, కొనుగోళ్లకు క్యాష్ ఆన్ డెలివరీ, దేవాలయాల్లో విరాళాలు, వివిధ రకాల కొనుగోళ్లు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. రూ.2000 నోట్ల ఉపసంహరణ వల్ల బ్యాంక్‌ల్లో రూ.1.5 లక్షల కోట్ల డిపాజిట్లు పెరగొచ్చని ఎస్‌బిఐ నివేదిక అంచనా వేసింది. 2023 మార్చి ముగింపు నాటికి దేశంలో రూ.3.62 లక్షల కోట్ల విలువ చేసే రూ.2,000 నోట్లు చెలామణిలో ఉన్నాయి. వచ్చే సెప్టెంబర్ ముగింపు వరకు ఈ నోట్లను మార్చుకోవడానికి ఆర్‌బిఐ అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.

క్యాన్సర్ చికిత్సలో వినూత్న పరిష్కారాలు

- ఎలెక్టా ఇండియా ఎండీ వెల్లడి

హైదరాబాద్ : క్యాన్సర్ చికిత్సలో వినూత్న పరిష్కారాలు అందించడమే లక్ష్యంగా తమ సంస్థ పని చేస్తుందని ఎలెక్టా ఇండియా ఎండీ మణికందన్ బాలా పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎలెక్టా అత్యాధునిక క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స యంత్రాలను తయారు చేస్తుందన్నారు. దేశంలోని 700 పైగా జిల్లాలుంటే.. అందులో వంద జిల్లాల్లో మాత్రమే క్యాన్సర్ చికిత్స సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం ద్వారా ఈ సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో 2020లో 13.25 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయని అన్నారు. ప్రతీ ఏడాది 12.48 శాతం పెరుగుదల చోటు చేసుకోవచ్చని నివేదికలు చెబుతున్నాయన్నారు.

మారుతీ ఇన్విక్టో బుకింగ్స్ ప్రారంభం

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి ప్రీమియం ఎస్‌యూ ఇన్విక్టోను జులై 5న ఇది మార్కెట్‌లోకి విడుదల చేయనుంది. దీనికి ముందే నెక్సా షోరూంలలో, ఆన్‌లైన్‌లో బుకింగ్స్‌ను ప్రారంభించినట్లు పేర్కొంది. రూ.25,000 చెల్లించి కారును బుక్ చేసుకోవచ్చని మారుతి సుజుకి వెల్లడించింది. 2.0-లీటర్ల పెట్రోల్ ఇంజిన్ విత్ స్ట్రాంగ్ హైబ్రిడ్ టెక్నలాజీ, ఆరు ఎయిర్ బ్యాగ్‌లు, ఎమర్జెన్సీ బ్రేకింగ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ తదితర ఫీచర్లతో ఆవిష్కరించింది. ఈ కారు ధర రూ.20 లక్షలకు దిగువన ఉండొచ్చని తెలుస్తోంది.

ఎస్‌బీఐ లైఫ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం ప్రారంభం



హైదరాబాద్ : ప్రముఖ బీమా కంపెనీ ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ హైదరాబాద్‌లో తన నూతన ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించింది. ఇది తెలంగాణ, కర్నాటక, అమరావతిలలో తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి వీలు కల్పించనుందని ఆ సంస్థ పేర్కొంది. సోమవారం నూతన కార్యాలయాన్ని ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ కిషోర్ కుమార్ పోలుదాసు, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ జింగ్రాన్, అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర ఝా లాంచనంగా ప్రారంభించారు. దీని ద్వారా ఈ ప్రాంతాల్లో బీమా అవగాహనను మరింతగా పెంచడంతో పాటు, ఆర్థిక వ్యవస్థకు మద్దతును అందించనున్నామన్నారు.

రైతులకు ధాన్యం డబ్బులు సంపూర్ణంగా బదిలీ : మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు సంపూర్ణంగా డబ్బులు బదిలీ చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఒక్కరోజే రూ.1,500 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఓపిఎమ్మెస్‌లో నమోదైన వారి ఖాతాల్లోకి రూ.11,444 కోట్లను బదిలీ చేసినట్టు వివరించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11,10,000 మంది రైతుల నుంచి 65.82 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించినట్టు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ దాదాపు ముగిసిందనీ, కేవలం 100 కేంద్రాల్లో మాత్రమే కొనుగోలు కొనసాగుతున్నదని పేర్కొన్నారు.

ఆరువేల మంది కళాకారులతో 'అమరవీరుల సంస్మరణ ర్యాలీ'

మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక శాఖకు చెందిన ఆరువేల మందికళాకారులతో వివిధ కళారూపాల్లో ఘనంగా ర్యాలీ నిర్వహించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ నెల 22న హైదరాబాద్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం నుంచి అమరజ్యోతి వేదిక వరకు నిర్వహించబోయే 'అమరవీరుల సంస్మరణ ర్యాలీ'కి ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ కార్పొరేషన్లకు చెందిన చైర్మెన్లు రసమయి బాలకిషన్, జూలూరి గౌరీశంకర్, దీపికారెడ్డి, మంత్రిశ్రీదేవి, సాంస్కృతిక, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడిహరికృష్ణ, టూరిజం కార్పొరేషన్ ఎండీ మనోహర్, పురావస్తు శాఖ అధికారులు నారాయణ, నాగరాజు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలసి నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ హైదరాబాద్‌లో నిర్వహించనున్న ర్యాలీలో తెలంగాణ కళా వైభవాన్ని, రాష్ట్రం సాధించిన అభివద్ధిని దశాబ్ది ఉత్సవాల సందర్భంగా దశ దిశలా చాటాలనీ ఆదేశించారు. తమ ప్రభుత్వం మరుగున పడిన తెలంగాణ ప్రాచీన కళలకు పూర్వ వైభవాన్ని తెచ్చిందని అన్నారు. ఈ ర్యాలీలో తెలంగాణకు చెందిన డప్పుకళాకారులు, ఒగ్గుడోలు, బోనాలు, కోలాటం, గుస్సాడి, కొమ్ముకొయ, లంబాడీ, రాజన్న డోలు, కోలాటం, చిందు యక్షగానం, బోనాలు, పోతురాజుల విన్యాసాలు, బతుకమ్మలు, షేరి బాజా, మర్ఫాలతో పాటు పేరిణి, కూచిపూడి, భరత నాట్యం, కథక్ వంటి శాస్త్రీయ నత్య కళాకారుల ప్రదర్శనలు ఉన్నాయని వివరించారు. తద్వారా అమరవీరులకు ఘనమైన నివాళి అర్పించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

వర్షాకాలం... జాగ్రత్త అధికారులకు రైల్వే జీఎం హెచ్చరిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వర్షాకాలంలో రైళ్ల రాకపోకలు, ట్రాక్‌ల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఆరుణ్‌కుమార్‌జైన్ అధికారుల్ని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడి రైల్‌నిలయంలో ఆయన జోన్ పరిధిలోని డివిజనల్ రైల్వే మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడ, గుంతకల్, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్ల అధికారులు పాల్గొన్నారు. రైల్వే ట్రాక్‌లు, వంతెనల వద్ద పెట్రోలింగ్‌ను పటిష్టంచేయాలని ఆదేశించారు. ట్రాక్‌లపైకి వర్షపునీరు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైలు కార్యకలాపాలకు సంబంధించిన రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. కచ్చితంగా అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. భద్రతపై ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.

కాశీం, విమలక్క, సంధ్య, సుధా భరద్వాజ్‌పై ఉపా కేసును ఎత్తేయండి

సీఎం కేసీఆర్‌కు కూనంనేని లేఖ

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్య సుధా భరద్వాజ్‌లపై నమోదు చేసిన ఉపా, దేశ ద్రోహం కేసులను ఎత్తేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు సోమవారం ఆయన లేఖ రాశారు. నిరంకుశమైన, కాలం చెల్లిన ఉపా చట్టం ఎత్తేసేందు కు జాతీయ స్థాయిలో కేసీఆర్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

తాడ్వాయి లో 152 మందిపై ఉపా, దేశద్రోహ కేసులు పెట్టినప్పటికీ ప్రొఫెసర్ హర గోపాల్ సహా ఆరుగురిపైనే కేసును ఉపసంహరించినట్టుగా పోలీసులు ప్రకటించారని తెలిపారు. మిగతా వారిలో ప్రొఫెసర్ కాశీం పీవోడబ్ల్యు నాయకురాలు సంధ్య, విమలక్క వంటి వారి కూడా ఉన్నారని పేర్కొన్నారు. వారంతా ప్రజాజీవితంలో ఉంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పోరా డారని గుర్తు చేశారు. హర గోపాల్ తదితరులపైఉపసంహరించిన తరహా లోనే కాశీం, సంధ్య, విమలక్క తదితరులపై తాడ్వాయిలో నమోదైన ఉపా, దేశద్రోహ కేసులను ఎత్తేసేందుకు చర్యలు తీసుకోవడం ద్వారా దేశానికి మంచి సంకేతాలు పంపాలని విజ్ఞప్తి చేశారు. నిరంకుశ ఉపా, కాలం చెల్లిన దేశద్రోహ చట్టాల రద్దును జాతీయ ఎజెండాలోకి తీసుకురావాలని కోరారు.

నేడు వాషింగ్టన్‌లో బీబీసీ డాక్యుమెంటరీ ప్రదర్శన

సిద్ధమైన హక్కుల సంఘాలు

వాషింగ్టన్ : బీబీసీ డాక్యుమెంటరీ 'ఇండియా : ది మోడీ క్వశ్చన్' ఈ నెల 20న వాషింగ్టన్‌లో ప్రదర్శించేందుకు హక్కుల సంఘాలు సిద్ధమయ్యాయి. ప్రధాని మోడీ మంగళవారం (20) నుంచి 25 వరకు అమెరికా, ఈజిప్టులలో పర్యటించనున్నట్టు కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. మోడీ మంగళవారం న్యూయార్క్ చేరుకోనున్నారు. దీంతో భారతదేశంలోని మానవ హక్కుల పరిస్థితిపై ప్రపంచ దృష్టిని ఆకర్షించేందుకు మానవ హక్కుల సంఘాలు, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఈ నెల 20న ఈ డాక్యుమెంటరీని ప్రదర్శించేందుకు ఏర్పాట్లుచేశాయి. ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్, సెనెట్ సభ్యుల మధ్య మానవ హక్కులపై అర్థవంతమైన చర్చలు జరగాలని మానవ హక్కుల సంఘాలు, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పిలుపునిచ్చింది. భారత్‌లో మైనారిటీలపై ముఖ్యంగా ముస్లింలపై వివక్షకు సంబంధించి కొనసాగుతున్న ఆందోళనలను ప్రపంచం దృష్టికి తీసుకురావడమే ఈ డాక్యుమెంటరీ ప్రదర్శన లక్ష్యమని పేర్కొన్నాయి. బీజేపీ నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం తమ మద్దతుదారులు, హిందూత్వ సంస్థలు, రాజకీయ ప్రేరేపిత ఆరోపణలతో మైనారిటీలు, హక్కుల కార్యకర్తలు, జర్నలిస్టులపై అణచివేత, హింసాత్మక దాడులు, వివక్షను హక్కుల సంఘాలు రూపొందించిన 2022 వరల్డ్ రిపోర్ట్‌లో హైలెట్ చేశాయి.

అవినాశ్ రెడ్డి, సీబీఐకి సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద్ రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. అవినాశ్‌తో పాటు సీబీఐకీ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. వివేకా హత్య కేసులో తెలంగాణ హైకోర్టు అవినాశ్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం సోమవారం విచారించింది. సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఈ క్రమంలో అవినాశ్ రెడ్డితో పాటు సీబీఐకి సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3కు వాయిదా వేసింది. జులై 3న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందు కేసును విచారించాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

500 విమానాలకు ఇండిగో ఆర్డర్

ముంబయి : భారత విమానయాన రంగంలో అతిపెద్ద ఒప్పందం చోటు చేసుకుంది. చౌక ధరల విమానయాన సంస్థ ఇండిగో ఏకంగా 500 విమానాల కొనుగోలు కోసం ఎయిర్‌బస్‌తో డీల్ కుదుర్చుకుంది. ప్రస్తుతం ఇండిగో వద్ద 300 విమానాలున్నాయి. ఇటీవల 480 విమానాల కొనుగోలుకు ఆర్డర్ చేసింది. అవి తన చేతికి రాకముందే.. తాజాగా 2030-2035 మధ్య డెలివరీ కోసం మరో 500 విమానాల కోసం ఒప్పందం చేసుకోవడం ఆ రంగం పరిశ్రమలో పెద్ద చర్చనీయాంశం అయ్యింది. వచ్చే 10 ఏళ్ల కాలంలో 1,000 విమానాలు డెలివరీ కావాల్సి ఉందని ఆ సంస్థ పేర్కొంది. తాజాగా ఆర్డర్ చేసిన విమానాల్లో ఎ320 నియో, ఎ321 నియో, ఎ321 ఎక్స్ఎల్ఆర్ విమానాలు ఉన్నాయి. వీటి విలువ 50 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.4 లక్షల కోట్లు) ఉండొచ్చని అంచనా. ఇంతకుముందు టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియా 470 విమానాల కోసం బోయింగ్, ఎయిర్‌బస్‌తో ఒప్పందం చేసుకున్న రికార్డును ఇండిగో అధిగమించినట్లయింది.

జిల్లాల వారీగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు : సీఎం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరి ధాన్యాన్ని బియ్యం, నూనె వంటి పలు రకాల ఉత్పత్తులుగా మార్చే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను జిల్లాల వారీగా ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ తెలిపారు. వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలో నెంబర్ వన్ స్థానానికి చేరుకున్న తెలంగాణ రైతాంగాన్ని తమ ఉత్పత్తులను విశ్వ విపణిలో విక్రయించి మరిన్ని లాభాలు ఆర్జించే స్థాయికి చేరుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా, వరి ధాన్యాన్ని ప్రాసెసింగ్ చేసే ప్రపంచ ప్రఖ్యాత రైస్ మిల్ కంపెనీ జపాన్‌కు చెందిన సటేక్ కార్పోరేషన్ ప్రతినిధులతో సోమవారం సచివాలయంలో సీఎం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్, రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పౌరసరఫరాలసంస్థ చైర్మెన్ రవీందర్ సింగ్, కమిషనర్ అనిల్ కుమార్, సీఎస్ శాంతి కుమారి తదితర ఉన్నతాధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు.

రైతులు పండించిన పంటకు లాభాలను ఆర్జించి పెట్టే మార్కెటింగ్ విధానాలను అమలు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం, నిర్వహించడం.. భవిష్యత్తులో వరి ధాన్యం నుంచి తయారు చేసే పలు రకాల ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను అనుసరించి మార్కెట్‌ను విస్తరించే బాధ్యత కూడా కార్పోరేషన్ చేపట్టడం, వంటి కీలక నిర్ణయాలను సీఎం తీసుకున్నారు. రైస్ మిల్లులకు అనుసంధానంగా రైస్ బ్రాన్ ఆయిల్ ఉత్పత్తి చేసే మిల్లులను కూడా ఏర్పాటు చేయనున్నారు. అదే సందర్భంగా రోజు రోజుకూ పెరుగుతున్న ధాన్యపు నిల్వల కోసం మరిన్ని గోదాములను ఈ మిల్లులకు అనుసంధానంగా నిర్మిస్తారు. ఇంకా రైతులకు మేలు జరిగే దిశగా, ఇందుకు సంబంధించి మరిన్ని నిర్దిష్ట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి, అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. రైస్ మిల్లుల స్థాపన నేపథ్యంలో సివిల్ సప్లైస్ కార్పోరేషన్‌లో మరిన్ని బాధ్యతలను చేపట్టే విధంగా అధికారులను, సిబ్బందిని పెంచుకోవాలని సీఎం ఆదేశించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ " ఏ కారణం చేతనైనా పండిన పంట వ్యర్థం కాకుండా, తరుగు లేకుండా, రైతులకు ధర తగ్గడం వంటి నష్టాలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. రైతు పంటకు ఓపెన్ మార్కెట్ రేట్ ధర పలికేలా చేయడానికి వరి ధాన్యాన్ని పలు రకాల ఉత్పత్తులుగా మార్చే దిశగా జిల్లాల వారీగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో గంటకు 60 టన్నులు, 120 టన్నులు బియ్యాన్ని ఆడించే అత్యంత ఆధునిక, సాంకేతికతో కూడిన రైస్ మిల్లులను ఏర్పాటు చేయనున్నాం" అని సీఎం కేసీఆర్ వివరించారు.

" మరికొద్ది రోజుల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పాలమూరు ఎత్తిపోతల, నల్గొండ జిల్లా బ్రాహ్మణవెల్లెంల, డిండి, సిద్దిపేటలోని గౌరవవెల్లి, ఖమ్మం జిల్లా సీతారామ, సిరిసిల్ల మల్కపేట, అచ్చంపేట ఉమామహేశ్వర వంటి ప్రాజెక్టులు పూర్తికానున్నాయి. అప్పుడు వరి ధాన్యం దిగుబడి రాష్ట్రంలో మరింతగా పెరగనున్నది. అంచనాలకు మించి పెరుగుతున్న వరి ధాన్యపు మిల్లింగ్ సామర్థ్యాన్ని తదనుగుణంగా పెంచుకోవాల్సి ఉన్నది. ప్రస్తుతం సీఎంఆర్ మిల్లింగ్ ద్వారా రాష్ట్రంలో వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చే రైస్ మిల్లుల కెపాసిటి 75 లక్షల టన్నులకు మించి లేదు. దాంతో తెలంగాణ రైతు పండించిన వరి ధాన్యం మిల్లుల్లో నిల్వలు పేరుకుపోతున్నాయి. అధిక నిల్వలతో తరువాత పంటకు నిల్వ స్థానం లేకుండా పోతున్నది. ధాన్యాన్ని మిల్లాడించే పరిస్థితి డిమాండ్‌కు తగ్గట్టు లేకపోవడం, పండిన పంటకు, రైస్ మిల్లుల సామర్థ్యానికి విపరీతమైన వ్యత్యాసం ఉండడం వల్ల రైతులు ఇబ్బంది పడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల నుంచి రైతును గట్టెక్కించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది." అని సిఎం తెలిపారు. దాదాపు రెండు వేల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు కానున్న ఈ కార్యానికి ముఖ్య మంత్రి కేసీఆర్ త్వరలో శంకుస్థాపన చేయనున్నారు.

అదంతా వాపే

• 2014, 2019 ఎన్నికల ఫలితాలపై ప్రతిపక్షాలు • మోడీ మ్యాజిక్ ఇప్పుడు పనిచేయదని వ్యాఖ్య



న్యూఢిల్లీ : 2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ సాధించిన విజయాలను లోతుగా పరిశీలిస్తే అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2019 ఎన్నికలలో బీజేపీ 105 స్థానాలలో మూడు లక్షలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలు పొంది ంది. 2014 ఎన్నికలలో సాధించిన స్థానాల కంటే 2019లో ఆ పార్టీకి 63 సీట్లు అధికంగా వచ్చాయి. అయితే ఇదంతా బీజేపీ ప్రభంజనమే అని చెప్పడానికి ఏ మాత్రం వీలు లేదు. ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేకపోవడం వల్లనే బీజేపీ ఆ విజయాలను సొంతం చేసుకోగలిగంది. 2024 ఎన్నికలలో ప్రతిపక్షాలు ఏకం కావాల్సిన ఆవశ్యకతను ఈ గణాంకాలు చాటిచెబుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ నెల 23న 18 ప్రతిపక్ష పార్టీలు పాట్నాలో సమావేశమవుతున్నాయి. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని మట్టి కరిపించేందుకు ఓ సంఘటిత వ్యూహాన్ని రూపొందించే ప్రయత్నం చేయబోతున్నాయి.

2019 లోక్‌సభ ఎన్నికలలో 236 మంది అభ్యర్థులు రెండు లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. వీరిలో 164 మంది బీజేపీకి చెందిన వారు. మూడు లక్షలకు పైగా మెజారిటీతో గెలుపొందిన 131 మందిలో నూట ఐదుగురు బీజేపీ వారే. మిగిలిన 26 మందిలో 10 మంది డీఎంకేకు, ఐదుగురు కాంగ్రెస్‌కు చెందిన వారు ఉన్నారు. బీజేపీకి ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఓట్ల శాతం 2014, 2019 ఎన్నికలలో సమానంగానే ఉంది. అయితే బీజేపీ ఓట్ల శాతం పెరిగింది. 2014 ఎన్నికలలో బీజేపీకి 31 శాతం ఓట్లు, 282 సీట్లు వస్తే 2019లో 37 శాతం ఓట్లు, 303 సీట్లు లభించాయి. ఈ రెండు ఎన్నికలలోనూ రాజస్థాన్, ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో బీజేపీ ఘన విజయాలు సాధించింది. మూడు లక్షలకు పైగా బీజేపీకి మెజారిటీ వచ్చిన స్థానాలు కూడా ఈ రాష్ట్రాలలో ఎక్కువగానే ఉన్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే బీజేపీ ఓట్ల శాతం పెరిగినా ఆ దామాషాలో సీట్లు పెరగలేదు.

అయితే బీజేపీ సాధించిన ఈ భారీ ఆధిక్యతలు చూసి ప్రతిపక్షాలు పెద్దగా కలవరపడాల్సిన అవసరం లేదని ప్రొఫెసర్, లోక్‌నీతి సంస్థ సమన్వయకర్త సంజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. 2014, 2019 ఎన్నికలలో బీజేపీ పనితీరు 2024 ఎన్నికల ఫలితాలపై ఎలాంటి సంకేతాన్ని ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. ఎందుకంటే ప్రతి ఎన్నిక భిన్నంగా ఉంటుందని, ప్రస్తావనకు వచ్చే అంశాలు కూడా వేర్వేరుగానే ఉంటాయని తెలిపారు. భాగస్వామ్య పక్షాలు మారుతుంటాయని గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నాయి. బీజేపీ అభ్యర్థులు సాధించిన భారీ ఆధిక్యతలు 2024 ఎన్నికలపై ప్రభావం చూపబోవని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. అదంతా బలుపేనని వ్యాఖ్యానించాయి. మోడీ మ్యాజిక్ ఇప్పుడు పనిచేయదని తెలిపాయి. గత ఎన్నికల ఫలితాల గణాంకాలు విశ్లేషిస్తూ కూర్చోవడం నిష్ప్రయోజనమని కాంగ్రెస్ డాటా ఎనలిటిక్స్ విభాగం ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి చెప్పారు. అది భారీ మెజారిటీ ఎలా అవుతుందని చక్రవర్తి ప్రశ్నించారు. 'నలభై శాతం కంటే ఎక్కువ ఓట్లు తెచ్చుకోవడం ముఖ్యం. 2014తో పోలిస్తే 2019లో బీజేపీకి అధిక స్థానాలు వచ్చాయన్నది వాస్తవం. అయితే గతమెంతో ఘనకీర్తి అని చెప్పుకోవడం వల్ల ప్రయోజనం లేదు. ద్రవ్య మార్కెట్లు సైతం ఇదే సూత్రాన్ని పాటిస్తాయి' అని తెలిపారు.

2014, 2019 ఎన్నికలలో ప్రజల ఆలోచన ఒకేలా ఉందని, అందుకే ఆ అజెండాకు ఓటేశారని సమాజ్‌వాదీ పార్టీ ప్రతినిధి ఘనశ్యామ్ తివారీ చెప్పారు. ఆ ఎన్నికలలో అభ్యర్థులు నిమిత్తమాత్రులని, అంతా మోడీ మాయాజాలం నడిచిందని తెలిపారు. ఆనాడు బీజేపీ అభ్యర్థులు సాధించిన భారీ మెజారిటీలు వారి సొంత బలంపై తెచ్చుకున్నవి కావని గుర్తు చేశారు. అభ్యర్థులు తమ సొంత బలంపై ఓట్లు సాధిస్తే దానిని పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. 2014, 2019 ఎన్నికల ఆధారంగా 2024 ఎన్నికలు జరగబోవని తివారీ స్పష్టం చేశారు. 2024 ఎన్నికలకు సొంత అజెండా ఉందని చెప్పారు. బీజేపీకి ప్రస్తుతం అజెండా అంటూ ఏదీ లేదని, అది ప్రజల మనసుల్లో లేని అజెండాను చొప్పించి పబ్బం గడుపుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఏ పార్టీకి ఓటేయాలో ప్రజలు మానసికంగా ఇప్పటికే నిర్ణయించుకున్నారని, సమయం కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు.

2019లో పరిస్థితులు వేరుగా ఉన్నాయని, అప్పుడు పుల్వామా దాడి జరిగిందని మాజీ ఎంపీ, తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి కీర్తి ఆజాద్ అన్నారు. ఇప్పుడు ప్రజలకు తెలిసి వచ్చిందని, బీజేపీ ప్రచారం శుష్క వాగ్దానాలు, మతోన్మాద చర్యలపై ఆధారపడి ఉందన్న విషయం వారికి అర్థమైందని ఆయన చెప్పారు.

'రా' కొత్త చీఫ్‌గా రవి సిన్హా

• సమంత్ గోయెల్ స్థానంలో నియామకం

న్యూఢిల్లీ : విదేశాల్లో భారత్‌కు ముఖ్యమైన గూఢచర్య సంస్థ అయిన రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా)కు తదుపరి చీఫ్‌గా రవి సిన్హా నియమితులయ్యారు. ఈయన 1998 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుత చీఫ్ సమంత్ గోయెల్ స్థానంలో ఈయన నియమితులయ్యారు. 'రా' అధిపతిగా రవి సిన్హా రెండేండ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. ఈయన నియామకానికి 'నియామకాలపై కేంద్ర మంత్రుల కమిటీ' ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. 2019లో సమంత్ గోయెల్ రెండేండ్ల కాలానికి గానూ 'రా' చీఫ్‌గా నియమితులయ్యారు. ఏడాది పాటు రెండు సార్లు ఆయన పదవిని పొడిగించారు. ఈ నెల 30 నాటికి 'రా' చీఫ్‌గా సమంత్ గోయెల్ పదవి కాలం ముగుస్తుంది. ఛత్తీస్‌గఢ్ క్యాడర్‌కు చెందిన రవి సిన్హా. గత ఏడేండ్లుగా 'రా' ఆపరేషనల్ విభాగంలో అధిపతిగా సేవలు అందిస్తున్నారు. ఆయన వ్యక్తిగత వివరాలు మాత్రం గోప్యంగా ఉన్నాయి. జమ్మూకాశ్మీర్, ఈశాన్య భారత్ వంటి విషయాలపై పని చేసిన ఆయనకు పొరుగు దేశాల్లో జరిగే పరిణామాలపై మంచి పట్టు ఉన్నది. భారత ఇంటెలిజెన్స్ విభాగంలో ప్రతిభావంతుడిగా ఆయనకు పేరున్నది. విదేశాల్లో ఖలిస్థాన్ అనుకూల చర్యలు పెరగటం, ఉగ్రవాద గ్రూపుల భారత వ్యతిరేక కార్యకలాపాలు, మాదక ద్రవ్యాల రవాణ కోసం సముద్ర మార్గాలను ఉపయోగించటం, హ్యాకర్ల చేతిలో భారతీయులు మోసపోవటం, ఫిన్‌టెక్ నెట్‌వర్క్‌లు వంటి బెదిరింపులపై గత నాలుగేండ్లుగా రా విస్తృతంగా పని చేసింది. ఈ నేపథ్యంలో రవి సిన్హా నియామకం ప్రాధాన్యతను సంతరించుకున్నది.

వెలవెలబోయిన 'ఉపాధి హామీ' ప్రజా వేదిక

- ఓపెన్ ఫోరంకు హాజరుకాని ప్రజలు
- పడిపోయిన సామాజిక తనిఖీ ప్రమాణాలు
- తనిఖీపై ఆసక్తి చూపని కూలీలు



నవతెలంగాణ-శాయంపేట

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో భాగంగా నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక జనం లేక వెలవెలబోయింది. చట్టం సక్రమంగా కొనసాగేందుకు, కూలీల సమస్యలు పరిష్కరించేందుకు, అవినీతి, అక్రమాలను అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సామాజిక తనిఖీ కార్యక్రమం చేపడుతోంది. సామాజిక తనిఖీ బృందాల ప్రమాణాలు రోజురోజుకు తగ్గిపోతుండటంతో కూలీలు ఆసక్తి చూపడం లేదు. సామాజిక తనిఖీ బృందం దృష్టికి తీసుకెళ్తే తమ సమస్యలు పరిష్కరించబడతాయనే విశ్వాసం ఉపాధి కూలీల్లో రోజురోజుకూ సన్నగిల్లిపోతుంది. వరంగల్ జిల్లా శాయంపేట మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో 2021 ఫిబ్రవరి 1 నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పనుల్లో రూ.6,61,13,756 నిధుల ఖర్చుపై 14వ విడత సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఈనెల 4 నుంచి 18 వరకు గ్రామాల్లో తనిఖీలు చేపట్టి సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక నిర్వహించారు.





సీఎంఆర్‌తో మిల్లర్ల వ్యాపారం

- గడువులోపు ఎఫ్‌సీఐకి బియ్యం ఇవ్వకుండా అడ్డదారుల్లో అక్రమార్జన
- ప్రతి సీజన్‌లోనూ కొత్త ధాన్యం నుంచే పాతలెక్కలకు జమ
- ప్రభుత్వ కండ్లుగప్పి నూకలుగా మార్చి అమ్మకాలు
- నోటీసులు ఇచ్చినా.. బ్లాక్‌లిస్టులో పెడతామన్నా వెరవని వైనం
- కలిసొస్తున్న మిల్లింగ్ సామర్థ్యానికి.. ధాన్యం దిగుబడులు
- 2022-23ఖరీఫ్‌లో 20శాతం కూడా దాటని సీఎంఆర్
- ఇప్పుడు మిల్లులకు చేరిన యాసంగి ధాన్యం

రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యానికి మించి వచ్చే లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం మిల్లర్ల అక్రమ వ్యాపారానికి అవకాశంగా మారింది. ప్రతి సీజన్‌లోనూ గడువులోపు ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఇవ్వకుండా ప్రభుత్వ ధాన్యంతోనే కొందరు మిల్లర్లు వ్యాపారం సాగిస్తున్నారు. ప్రభుత్వ బియ్యాన్నే బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటున్న మిల్లర్లు.. ఇప్పుడు బియ్యాన్ని నూకలుగా మార్చి అధికారులను ఏమార్చుతూ మరీ సొమ్ము చేసుకుంటున్నారు. నోటీసులు ఇచ్చినా.. బ్లాక్‌లిస్టులో పెట్టినా.. ఏటా సీజన్ల వారీగా వచ్చే భారీ ధాన్యం దిగుబడులను మిల్లింగ్ సామర్థ్యం లేక మళ్లీ అవే మిల్లులకు అప్పగించాల్సిన పరిస్థితులు ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో మిల్లర్లకు కలిసొస్తోంది. ప్రస్తుతం 2022-23వానాకాలం సీజన్ సీఎంఆర్ ఇప్పటికీ 20శాతం కూడా ఎఫ్‌సీఐకి ఇవ్వలేదు. పైగా మొన్నటి యాసంగి కొనుగోళ్లు పూర్తయి పెద్దఎత్తున మళ్లీ మిల్లులకు ధాన్యం చేరడం గమనార్హం.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పదేండ్ల నుంచి ఊహించని రీతిలో 90శాతం మేర విస్తీర్ణంలో వరి సాగవుతోంది. ప్రతి జిల్లా నుంచి సుమారు 4లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. ఆ దిగుబడులను ప్రభుత్వమే కొని మిల్లుల ద్వారా ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ చేసి ఇస్తోంది. సర్కారు ఇచ్చే ధాన్యం సహా మిల్లర్లూ నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారు. ఆ ధాన్యం నుంచి తీసిన బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వానికి సకాలంలో కస్టమ్ మిల్లింగ్ బియ్యం అప్పగించకుండా కొంత బయట మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. అందులోనూ రెండేండ్ల కిందటి సీజన్ల లెక్కల్లోనూ ప్రతి జిల్లా నుంచి కనీసంగా 5 నుంచి 10శాతం మేర సీఎంఆర్ బకాయిలు పెండింగ్‌లో ఉంటున్నాయి. 2022-23వానాకాలం సీజన్ సంబంధించిన సీఎంఆర్ మిల్లర్ల నుంచి 20శాతానికి పైగా ఎఫ్‌సీఐకి చేరింది. ఈ సీజన్ సీఎంఆర్ ఇచ్చేందుకు ఈ ఏడాది సెప్టెంబర్30 వరకు గడువు ఉన్నా.. మళ్లీ మొన్నటి యాసంగికి సంబంధించిన లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరడం గమనార్హం.

సొమ్ము ఒకరిది.. సోకొకరిది..

ప్రతి ఖరీఫ్, యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్‌తోనే మిల్లర్లు వ్యాపారం సాగిస్తున్నారని స్పష్టం అవుతోంది. సాధారంగా ఒక సీజన్‌లో అప్పగించిన ధాన్యాన్ని సీఎంఆర్ రూపంలో ఆర్నెళ్లలో అందించాలి. కానీ రెండు సీజన్లు దాటినా పూర్తిస్థాయిలో పాత సీజన్ సీఎంఆర్ ఇవ్వడం లేదు. బహింగ మార్కెట్‌లోనే మిల్లర్లు నేరుగా అమ్ముకునే బియ్యంతోపాటే ప్రభుత్వానికి ఇచ్చే సీఎంఆర్‌ను కలిపి అమ్ముకుంటున్నారు. ఏటా ఎంతో కొంత బియ్యాన్ని ఇవ్వకుండా దాటవేస్తున్న మిల్లర్లకు గడువు ముగిసేలోపు మళ్లీ కొత్త సీజన్ పంట మిల్లుకు రావడం కలిసివస్తోంది. ఇలా ప్రతియేటా సీజన్ చివరి వరకూ సాగదీస్తూనే నిర్దేశించిన గడువులోపు మిల్లర్లు బియ్యాన్ని అప్పగించకుండా సీఎంఆర్‌తో వ్యాపారం సాగించటం బహిరంగ రహస్యంగా మారింది. ప్రభుత్వ కండ్లుగప్పి సీఎంఆర్ దొడ్డుదారిన బియ్యాన్ని నూకలుగా మార్చి అమ్ముకుంటున్నట్టుగా చర్చ సాగుతోంది.

ఇప్పటివరకు మిల్లర్లు ఎఫ్‌సీఐకి అప్పగించిన 2022-23వానాకాలం సీఎంఆర్

జిల్లా	మిల్లులకు కేటాయించిన ధాన్యం (మె.ట)	తిరిగి ఇవ్వాల్సిన బియ్యం(మె.ట)	ఇప్పటివరకూ ఇచ్చిన బియ్యం (మె.ట)
కరీంనగర్	296900	198923	44979
సిరిసిల్ల	218420	146341	6583
జగిత్యాల	338000	226460	30000
పెద్దపల్లి	299757	200837	18904

అధికారికంగానే క్వింటాపై రూ.200 ఆర్జన

ప్రతి సీజన్‌లో ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకున్న మిల్లర్లు ఆరు నెలల్లోపు క్వింటాల్ ధాన్యానికి 68కిలోల బియ్యం చొప్పున వాపస్ ఇవ్వాలి. ఇందుకు ప్రభుత్వం ఒక్కో క్వింటా మిల్లింగ్ చేసినందుకు రూ.33 ఇస్తోంది. తవుడు, నూకలు, ఊక వంటిని మిల్లర్లకే అప్పగించడంతో అది అదనపు లాభంగా మారింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో తవుడుకు రూ.50, కిలో నూకలకు రూ.15, ఊకకు కిలో రూ.5 చొప్పున ధర పలుకుతోంది. క్వింటా ధాన్యం మిల్లింగ్ చేస్తే కనీసం మూడు కిలోలపైనే తవుడు వస్తుంది. ఈ లెక్కన తవుడు, ఊక, నూక రూపంలోనే క్వింటాల్ ధాన్యంపై రూ. 180వరకు అదనంగా మిగులుతోంది. ఇక ప్రభుత్వం ఇచ్చే రూ.33 కలిపి రూ.200పైనే ఆదాయం వస్తోంది.

నోటీసులు ఇచ్చినా.. బ్లాక్‌లిస్టులో పెట్టినా...

ప్రతిసారీ సీఎంఆర్ విషయంలో సివిల్ సప్లయి శాఖ నుంచి సదరు మిల్లర్లకు నోటీసులు ఇవ్వడం, బ్లాక్ లిస్టులో పెడుతామని హెచ్చరికలు జారీ చేయడం పరిపాటిగా మారింది. అసలు లెక్కకు రాని బియ్యంపై తేల్చాల్సిన సదరు శాఖ ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందనేది అంతుచిక్కని వ్యవహారంగా మారింది. మిల్లింగ్ సామర్థ్యానికి మించి ప్రతి సీజన్‌లోనూ వస్తున్న ధాన్యం దిగుబడులతో తప్పని పరిస్థితుల్లో చర్యలు తీసుకున్నా.. మిల్లులకు మినహాయింపులు ఇస్తూ మళ్లీ కేటాయింపులు చేస్తున్నారనే చర్చ సదరు వర్గాల్లోనే సాగుతోంది. ఈ క్రమంలోనే గడువులోపు ఎఫ్‌సీఐకి బియ్యం అందించకుండా ఏటా నష్టాలు చవిచూస్తున్న ప్రభుత్వం కొన్ని చర్యలు పూనుకుంటోంది. ప్రతి సీజన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని తగ్గించుకుంటోంది. కేంద్ర సమయానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా కొంత పంట ప్రయివేటు పరమయ్యేలా రంగంలోకి దిగుతోంది.